epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
26-12-2025
శుక్రవారం
సంపుటి: 31
సంచిక: 325
పేజీలు: 12
వెల: 6.50
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam






గురువారం అమరావతిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్, సిఎం చంద్రబాబు తదితరులు

## నాడు వాజ్‌పేయి, నేడు మోడీ స్ఫూర్తి ప్రదాతలు

**అటల్ సంస్కరణలే దేశాభివృద్ధికి కేంద్ర బిందువు**

**గతంలో మహోన్నతులతో రాజకీయం చేశా.. ఇప్పుడు చిల్లర వ్యక్తులతో చేస్తున్నా**

**చిరకాలం గుర్తుండేలా ఎన్టీఆర్, వాజ్‌పేయి స్మృతివనాలు**

**అమరావతికి జాతీయ గుర్తింపు తెస్తాం: వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సభలో సిఎం చంద్రబాబు** 2లో

# అది సుపరిపాలన కాలం

### వాజ్‌పేయి జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబుతో కలిసి పోస్టల్ స్టాంపు ఆవిష్కరించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి అని కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. అమరావతి రాజధాని ప్రాంతం వెంకటపాలెం సమీపంలో దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ 15 అడుగుల విగ్రహాన్ని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుపరిపాలన దినోత్సవం పేరుతో బహిరంగ సభ జరిగింది. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి అన్ని రంగాల్లో నాకుప్రేరణ అన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి సుపరిపాలన అందించారన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గ్రామ వికాసం, స్వర్ణ చతుర్భుజికి పెద్ద పీట వేశారని చెప్పారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదురీదుతానని చెప్పేవారని తెలిపారు. సమృద్ధి భారత్, >>2



సిఎం చంద్రబాబుతో కలిసి వాజ్‌పాయ్ పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్



# ఆయుర్వేద పిజి డాక్టర్లు ఇక సర్జరీలు

### కేంద్ర మార్గదర్శకాల ప్రకారం వెసులుబాటు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఆయుర్వేద పిజి డాక్టర్లు సర్జరీలు చేసేందుకు వెసులుబాటు కల్పించింది. ఆయుర్వేద డాక్టర్లు 58 రకాల సర్జరీలను చేయొచ్చు. 2020లో సిసిఐఎం (భారతీయ కేంద్ర వైద్య మండలి) ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఎపి అమలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. ఆయుర్వేద పిజి కోర్సుల్లోనే వారికి శిక్షణ ఇస్తారు. 39 సాధారణ శస్త్ర చికిత్సలు (శల్యతంత్ర), 19 ఇతర విభాగాల శస్త్ర చికిత్సలు (శలాక్యతంత్ర) నేర్పిస్తారు. శిక్షణ పూర్తయ్యాక, అర్హత సాధించిన వైద్యులు ఈ ఆపరేషన్లు చేయవచ్చు. ఎపి ప్రభుత్వం పురాతన భారతీయ వైద్య విధానాలను ఆధునిక చికిత్సలతో అనుసంధానం చేసేదిశగా ఈనిర్ణయం తీసుకుంది. ఈ కొత్త విధానం ద్వారా, ఆయుర్వేద వైద్యులకు సర్జరీలు చేయడంలో ప్రక్రియలో శిక్షణ ఇచ్చి.. తగిన గుర్తింపుతో పాటు అనుమతి ఇవ్వనున్నారు.వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఈ విషయంపై అధికారులతో చర్చించారు. ఈ మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం 2020లోనే విడుదల చేసిందని, >>2

# ఒడిశాలో భారీ ఎన్‌కౌంటర్

### మావోయిస్టు అగ్రనేత గణేశ్ సహా ఆరుగురి మృతి

**భారీగా ఆయుధాలు స్వాధీనం**

**నక్సల్ రహిత దిశగా భారత్: అమిత్‌షా**



ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన పాక హనుమంతు (గణేష్)

**చింతూరు (ఒరిస్సా) డిసెంబరు 25 ప్రభాతవార్త:** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది.ఒరిస్సాలోని కంధమాల్, గంజామ్ జిల్లా సరిహద్దుల్లోని రంబాల అటవి ప్రాంతంలో గురువారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నాయకుడు, కేంద్రకమిటి సభ్యుడు పాక హనుమంతు(69) అలియాస్ గణేష్ ఉయికె హతమయ్యాడు.ఆయనతో పాటు మరో ముగ్గురు ఇదే ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా,ఇదే ప్రాంతంలో జరిగిన మరో ఎన్‌కౌంటర్ మరో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్టు పోలీసు వర్గాలు ప్రకటించాయి.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాక హనుమంతు మావోయిస్టుల్లో కీలక నేత,చాలా సీనియర్‌నాయకుడు. ఒరిస్సాలో అన్నిడివిజన్ల పరిధిలో మావోయిస్టు కార్యకలపాలకు ఆయన కేంద్ర బిందువు. ఆయనపై >>2

# తిరుమలలో 'వైకుంఠ' టిక్కెట్ల తంటా



శ్రీవాణి టిక్కెట్ల కోసం లైన్

### అర్ధరాత్రి దాటాక జారీతో గందరగోళం

**రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపిన భక్తులు**

**తిరుమల,డిసెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై వైకుంఠద్వార దర్శనాలు ప్రారంభానికి ముందే శ్రీవాణి టిక్కెట్లు జారీలో గందరగోళం నెలకొంది. గురువారం ఉదయం జారీచేయాల్సిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లును భక్తుల రద్దీ కారణంగా క్యూలైన్లలో భారీగా చేరుకోవడంతో బుధవారం అర్ధరాత్రి దాటినతరువాత గురువారం వేకువజామున రెండుగంటలకే టిక్కెట్లు జారీచేసేశారు. తిరుమలలో అన్నమయ్యభవనం సమీపంలోని ప్రత్యేకకౌంటర్‌లలో రోజూ ఆఫ్‌లైన్‌లో 800 టిక్కెట్లు జారీచేస్తారు. ఇందుకోసం భక్తులు సాధారణ రోజుల్లోనూ తెల్లవారుజామున నుండి క్యూలైన్లకు చేరుకుని నిరీక్షిస్తారు.ప్రతిరోజూ ఉదయం 9-9.30గంటలప్రాంతంలో ఈ టిక్కెట్లు సిబ్బంది భక్తులకు వరుసక్రమంలో కేటాయిస్తారు. అయితే గురువారం క్రిస్‌మస్, శుక్ర,శని,ఆదివారాలు వరుసగా వారాంతంరోజులు సెలవులు రావడంతో బుధవారం తిరుమలలో లక్షమందికిపైగా >>2

# సిఎం నేడు తిరుపతి పర్యటన

### భారీ భద్రతా ఏర్పాట్లు

**తిరుపతి,డిసెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు శుక్రవారం(ఒకరోజు)తిరుపతి పర్యటనకు జిల్లా యంత్రాంగం పూర్తి భద్రతా ఏర్పాట్లుచేపట్టింది. ఒకరోజు తిరుపతిలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున అన్ని భద్రతా చర్యలు తీసుకున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య ఎస్వీ వ్యవసాయకళాశాల హెలిప్యాడ్‌ను గురువారం ఉదయం తనిఖీచేశారు. నేటి ఉదయం 9.30గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకునే సిఎం చంద్రబాబు ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారు. అక్కడ నుండి తిరుపతిలోని >>2





వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు బహుమతి ఇస్తున్న సిఎం చంద్రబాబు

# అది సుపరిపాలన కాలం

>> నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు ఇద్దరు కలిసి వికసిత్ భారత్‌కు మార్గదర్శకత్వం వహిస్తున్నారని తెలిపారు. హైదరాబాదును ఐటి రాజధానిగా చేసిన చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్‌ను క్వాంటం వ్యాలీకి రూపకల్పన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించటానికి ప్రధాని సహకారం అందిస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ ఆనంద ఆంధ్రప్రదేశ్‌గా రూపాంతరం చెందాలని ఆకాంక్షించారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ సుజల ధార, వంటే కాలనీలు, కిసాన్ క్రెడిట్ కార్డులు వంటి చాలా కార్యక్రమాలు తీసుకువచ్చారన్నారు. రోడ్లు, రహదారులు, విమాన సర్వీసులు అనుసంధానం చేయడంలో చొరవ చూపారని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తిని జ్వలింపజేసిన నేత అటల్ బిహారీ వాజ్‌పేయి అన్నారు. కార్యదక్షత కలిగిన వ్యక్తి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దౌత్య దృక్పథం గొప్పదన్నారు. అధికారం ఉన్నా అహంకారం లేని నాయకుడు అని పేర్కొన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వాజ్ పేయి అజాత శత్రువు అన్నారు. అనేక కార్యక్రమాలకు వాజ్ పేయి శ్రీకారం చుట్టారని, ఆ పునాదులపై ప్రస్తుతం గట్టి వ్యవస్థ ఏర్పాటు అవుతుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అద్భుత పాలన అందించిన రాజనీతిజ్ఞుడు వాజ్ పేయి అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ 15 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ జరిగిందన్నారు. సుపరిపాలన కేంద్రంను అమరావతిలో ఏర్పాటు చేయాలని కోరారు. సంస్కృతికి నిలయంగా దేశం ఉండాలని, చివరి వ్యక్తికి అవకాశాలు అందాలని ఆలోచన చేసిన వ్యక్తి అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు.

# సిఎం నేడు తిరుపతి పర్యటన

>> సంస్కృత విద్యాపీఠానికి 10.05గంటలకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1గంట వరకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభోత్సవంచేసి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 1.10గంటలకు ఎంఆర్‌పల్లి ఎఆర్ మైదానం సమీపంలో నూతనజిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం బైరాగిపట్టెడకు చేరుకుని మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మను ఆయన స్వగృహంలోకలిసి పలకరించి తిరుగు ప్రయాణమవుతారు. సిఎంపర్యటనతో జిల్లాయంత్రాంగం, పోలీసులు అత్యంతభద్రతలో నిమగ్నమయ్యారు. సిఎం పర్యటనలో అప్రమత్తంగా ఉండాలని నగరపాలక కమిషనర్ మౌర్య సిబ్బందికి సూచనలు చేశారు.

# అభివృద్ధిని అడ్డుకునే ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్న ప్రతిపక్షం : మంత్రి నారా లోకేష్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిపక్షం ప్రజాపక్షం వహించకుండా అభివృద్ధిని అడ్డుకునే ప్రతినాయకుడి పాత్ర పోషిస్తోందని మంత్రి నారా లోకేష్ విమర్శించారు. పిపిపి విధానంలో వైద్య విద్యపై వైఎస్సార్సీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ లోకేశ్ ఓ వీడియోను తన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పిపిపి విధానంలో పేద వైద్య విద్యార్థులకు మెడికల్ సీట్లు, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్య, పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని లోకేశ్ అన్నారు. గత ప్రభుత్వ విధానంతో మెడికల్ కళాశాలలను పూర్తి చేయాలంటే 20 నుంచి 25 సంవత్సరాలు పడుతుందని, అదే పిపిపి విధానంలో అయితే రెండు మూడు సంవత్సరాల్లోనే మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వస్తాయని, పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడంతో పాటు పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయని ఆయన వివరించారు. ప్రతిపక్షం అంటే ఏమిటి? ప్రతిపక్షం ఎలా ఉండాలి? ఎలా వ్యవహరించాలి? అనే దానిపై విమర్శనాత్మకంగా లోకేష్ పోస్ట్ చేసిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## ఆధునిక నగర నిర్మాణంపై మంత్రి లోకేష్ ఆలోచనాత్మక ట్వీట్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునిక నగరాల రూపకల్పనపై మంత్రి నారా లోకేష్ చేసిన ట్వీట్ ప్రస్తుతం ఎక్స్ వేదికగా చర్చనీయాంశంగా మారింది. లింక్డ్‌ఇన్‌లో వచ్చిన ఒక విశ్లేషణాత్మక పోస్టును ప్రస్తావించిన ఆయన, నగరాల అభివృద్ధి భావోద్వేగాల ప్రదర్శనగా కాకుండా స్పష్టత, క్రమశిక్షణ, కార్యాచరణాత్మక ప్రణాళికలపై ఆధారపడాలని అభిప్రాయపడ్డారు. నగర నిర్మాణంలో 'స్పోల్' అనే పేరుతో అధిక నాటకీయతకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం లేదని, బదులుగా సమర్థవంతమైన ప్రణాళిక,సమయపాలన,పని చేసే వ్యవస్థలే అసలైన బలమని ఆయన పేర్కొన్నారు. మౌలిక వసతులు నమ్మకంగా పనిచేసే విధంగా ఉండాలి.నియమాలు స్పష్టంగా ఉండాలి.అప్పుడు మాత్రమే ప్రజలు ఆటంకాలు లేకుండా జీవించేందుకు,ఆశయాలను సాధించేందుకు స్వేచ్ఛ లభిస్తుందని ఆయన ట్వీట్‌లో తెలిపారు.మంచి నారాలకు హడావుడి అవసరం లేదని,భావోద్వేగాల ఆర్భాటం అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.

# నాడు వాజ్‌పేయి, నేడు మోడీ స్ఫూర్తి ప్రదాతలు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక సంస్కరణల తర్వాత దేశ ప్రగతికి మాజీ ప్రధాని వాజ్‌పేయి తీవ్రంగా కృషి చేశారని సిఎం చంద్రబాబు అన్నారు. ఆయన చూపిన మార్గం సుపరిపాలన అని కొనియాడారు. దేశం మెచ్చే నాయకుడిగా చిరస్థాయిగా ప్రజల గుండెల్లో వాజ్‌పేయి నిలిచిపోయారన్నారు. చరిత్ర తిరగరాసే నాయకత్వం వాజ్‌పేయిది, నాకు ఎప్పుడూ స్ఫూర్తినిచ్చే నేత ఎన్టీఆర్ అన్నారు. నేషనల్ ఫ్రంట్ ద్వారా యాంటీ కాంగ్రెస్‌కు ఎన్టీఆర్ బీజం వేశారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలను ప్రారంభించిన పివి నరసింహారావు మన తెలుగుబిడ్డ అన్నారు. ఆర్థిక సంస్కరణల తర్వాత దేశ ప్రగతికి వాజ్‌పేయి తీవ్రంగా కృషి చేశారని సిఎం చంద్రబాబు వెల్లడించారు. నేడు అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబు ఘన నివాళులర్పించారు. అమరావతిలోని వెంకటపాలెంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి 13 అడుగుల కాంస్య విగ్రహాన్ని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి చంద్రబాబు ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ చంద్రబాబు, శివరాజ్‌సింగ్ చౌహాన్ మొక్కలు నాటారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను పరిశీలించారు. అనంతరం నేతలు వాజ్‌పేయి ప్రస్థానంపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్, సత్యకుమార్ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సుపరిపాలన సభలో సిఎం మాట్లాడుతూ అబ్దుల్ కలాం, వాజ్‌పేయి లాంటి నాయకులు స్ఫూర్తిగా నిలిచారు. కొంతమంది నాయకులు దేశం కోసమే ఆలోచిస్తారు. కొంతమంది నాయకులు స్వార్థం కోసం ఆలోచిస్తూ ఉంటారు. దేశం మెచ్చే నాయకుడు వాజ్‌పేయి, భారతీయుల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వాజ్‌పేయి చూపించిన మార్గం సుపరిపాలన. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ దేశం కోసం ఆలోచించారు. ఇప్పుడు నరేంద్రమోడీ దేశం కోసం ఆలోచించారు. నేను నా తెలుగుజాతి కోసం ఆలోచిస్తున్నా. దేశాన్ని ప్రథమస్థానంలో నిలబెట్టేందుకు మోడీ కృషిచేస్తున్నారు. నేను తెలుగు రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తీసుకుంటాను అన్నారు.ప్రతీ రోజూ ఓ మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రయత్నిస్తున్నారు.ప్రజా రాజధాని అమరావతిలో అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను నిర్వహించుకోవటం సంతోషంగా ఉంది అన్నారు. ప్రపంచం అంతా గుర్తించేలా అమరావతిని తీర్చిదిద్దటమే మా ధ్యేయం.అన్నారు.స్ఫూర్తిదాత వాజ్ పేయి స్మృతి వనాన్ని అమరావతిలో నిర్మించడానికి ఇక్కడి రైతుల త్యాగమే స్ఫూర్తి.చరిత్ర గుర్తించే విధంగా అటల్ బిహారీ వాజ్ పేయికి ఘనమైన నివాళి ఇవ్వాలనే స్మృతి వనం నిర్మిస్తున్నామన్నారు.అటల్ మోడీ సుపరిపాలనా యాత్ర బిజెపి ప్రారంభించింది.

అమరావతిలో వాజ్‌పేయి విగ్రహంతో పాటు ఆయన చరిత్ర, సుపరిపాలనను ప్రజలకు తెలిసేలా స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుపరిపాలన దివస్ గా అటల్ జీ జన్మదినాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.తెలుగు నేలలో అలాంటి స్ఫూర్తి ఇచ్చే నేత ఎన్టీఆర్. వీరంతా చరిత్రను తిరగరాసిన నేతలునేషనల్ ఫ్రంట్ ద్వారా కాంగ్రెసేతర పార్టీలను ఏకం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. అమరావతిలో రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం. రాజధాని నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గేరు మార్చి పనుల్ని వేగవంతం చేస్తాం. నాడు ప్రధాని హోదాలో హైటెక్ సిటీకి అటల్ శంకుస్థాపన చేశారు.ఇప్పుడు అమరావతిలో క్వాంటం వ్యాలీని నిర్మిస్తున్నాం. అప్పుడు ఐటీ స్పీడు, ఇప్పుడు క్వాంటం జోరు.హైవేలు, పరిశ్రమలు, ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోంది.

**26 జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయి విగ్రహాలు**

"ప్రజా రాజధాని అమరావతిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించాం. అమరావతి ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాలు రాజధానికి ఇచ్చారు. రైతులు భూములు ఇచ్చినందునే ఇవాళ అన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. భారతదేశం గర్వించే నాయకుడు, అరుదైన నేత వాజ్‌పేయి. ఈనెల 11 నుంచి అటల్‌మోదీ సుపరిపాలన యాత్ర ప్రారంభించారు. 26 జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయి విగ్రహాలు పెట్టాలని కోరారు. అందరూ కలిసి పనిచేసి ఒక చరిత్ర సృష్టించారు. అమరావతిలో వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం. వాజ్‌పేయి చేసిన పనులు శాశ్వతంగా ప్రజలకు గుర్తుండేలా స్మృతివనం ఏర్పాటు చేస్తాం. మోదీ ఆధ్వర్యంలో డిసెంబరు 25న గుడ్ గవర్నెన్స్ డేగా నిర్వహించుకుంటున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

# ఆయుర్వేద పిజి డాక్టర్లు ఇక సర్జరీలు

>> కానీ గత ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని మంత్రి సత్యకుమార్ అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆయుర్వేద వైద్య రంగానికి ఒక ముఖ్యమైన ముందడుగు అన్నారు. కేంద్రం 2020లో ఆయుర్వేద వైద్యులూ సర్జరీలు చేయొచ్చని.. ఆయుర్వేదంలో పిజి విద్యార్థులకు శస్త్రచికిత్సల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. దీని కోసం పిజి ఇండియన్ మెడిసిన్ సెంట్రల్ కౌన్సిల్2016 (ఆయుర్వేద విద్య) రెగ్యులేషన్స్‌కు సవరణలు చేసి కేంద్రం ఉత్తర్వులు జారీచేసింది. పిజి పూర్తి చేసిన విద్యార్థులు సర్జరీలు స్వతంత్రంగా నిర్వహించొచ్చు.

కేవలం 58 శస్త్రచికిత్సలకు మాత్రమే అనుమతిచ్చారు. ఎపి రాజధాని అమరావతిలో కేంద్రం ఆయుష్ మంత్రిత్వశాఖ రూ.750 కోట్లతో ఒక ఆసుపత్రిని నిర్మించనుంది. ఎపి ప్రభుత్వం ఆయుష్ ఆస్పత్రి కోసం శాఖమూరు గ్రామంలో 23.127 ఎకరాల భూమిని కేటాయించారు. ఈభూమిని ఏటా కేవలం ఒక రూపాయి లీజుతో 60 సంవత్సరాల పాటు కేటాయించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ చేపడుతోంది. దీని ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఆసుపత్రి నిర్మాణం కోసం భారీగా నిధులు కేటాయించారు. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే, రాజధాని ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.

## వారం - వర్జ్యం

26-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
షష్ఠి మ.1.40
శతభిష ఉ.8.58, మూల కార్తె
వర్జ్యం : మ.2.43-4.09
దు.ఉ.8.48-9.33,
2) 12.14-12.58
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగాలలో ఎక్కువ శ్రద్ధ కనబరచి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

**వృషభం:**మీ క్రింది స్థాయి ఉద్యోగులు మీపై కొండెములు చెప్పడం మీకు తలనొప్పిగా మారుతుంది.

**మిథునం:** ఉత్తర ప్రత్యుత్తరములకు, ప్రకటనల వారితో సంబంధ బాంధవ్యములు పెంచుకొంటారు. శ్రమ అధికంగా ఉంటుంది.

**కర్కాటకం:**నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**సింహం:**బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు సౌలభ్యం.

**కన్య :**పూర్వపు మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.వస్త్రాలు కొనుగోలు.

**తుల :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఉద్యోగావకాశాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేసుకుంటారు. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి.ఇంటా బయటా ప్రోత్సాహం.

**ధనుస్సు:** రావలసిన బాకీలు కొంత ఆలస్యంగా అందుతాయి. జీవితభాగస్వామి నుండి ధనం లభిస్తుంది.వస్త్రలాభం.

**మకరం:** మీరు తీసుకునే నిర్ణయాలు నలుగురిలో శ్లాఘించబడతాయి.వాహన సౌఖ్యం. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి.

**కుంభం:** నైపుణ్యతతో ప్రతిభతో మెదడుకు పదును పెట్టి వ్యాపారంలో లాభము తెస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ఇతరులకు మీరు ఇచ్చే సలహాలు వారికి ఎంతో ఉపకరిస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.సోదరుల కలయిక.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం లోక్‌భవన్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# వాజ్‌పేయికి గవర్నర్ అబ్దుల్ నజీర్ ఘన నివాళి

**విజయవాడ, డిసెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** 'సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా గురువారం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన మాజీ ప్రధాన మంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి గవర్నర్ అబ్దుల్ నజీర్ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, వాజ్‌పేయి గొప్ప వక్త, కవి మరియు సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పాటుబడిన పరిపాలనదక్షుడు అన్నారు. గ్రామాలను రహదారులకు అనుసంధానించే ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, నాలుగు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలను అనుసంధానించే స్వర్ణ చతుర్భుజ్ ప్రాజెక్ట్ లాంటి అనేక సేవలను వాజ్‌పేయి దేశానికి అందించారని గవర్నర్ అన్నారు. గవర్నర్ జాయింట్ సెక్రటరీ పిఎస్ సూర్యప్రకాష్, లోక్‌భవన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టు నిర్మాణానికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టం చోటు చేసుకుంది..హైకోర్టు నిర్మాణానికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభం అయ్యాయి. రాఫ్ట్ ఫౌండేషన్ నిర్మాణపనులు పురపాలక పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. బి ప్లస్ జి ప్లస్ 7 అంతస్తుల్లో ఐకానిక్ భవనం గా హైకోర్టు నిర్మాణం జరుగుతుంది.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి అన్నారు.మొత్తం 7 భవనాలను ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్నటు తెలిపారు.నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ ఇచ్చిన డిజైన్‌తో ఈరోజు హైకోర్టు పనులు ప్రారంభించామన్నారు..మొత్తం 21 లక్షల చ.అ విస్తీర్ణంలో 52 కోర్టు హాల్స్‌తో హైకోర్టు నిర్మాణం జరుగుతుంది..2వ 4వ 6 వ అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉంటాయి అన్నారు.8వ అంతస్తుల్లో ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఉంటుందని వివరించారు. మొత్తం 45000 టన్నుల స్టీల్‌ను భవనానికి వాడుతున్నామని తెలిపారు. 2027 చివరికి హై కోర్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం మన్నారు.గత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్ల అమరావతి పనులు ఆలస్యం అయ్యాయన్నారు.

# వైఎస్ జగన్ క్రిస్మస్ శుభాకాంక్షలు

## తల్లి విజయమ్మతో కలిసి కేక్ కట్ చేసిన జగన్



గురువారం పులివెందులలో కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్‌చేస్తున్న మాజీ సిఎం వైఎస్ జగన్

**పులివెందుల డిసెంబరు 25 ప్రభాత వార్త :** పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో 8.45 గంటల నుండి 11.00 గంటల వరకు తల్లి వైయస్ విజయలక్ష్మి, సతీమణి వైయస్ భారతి మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, తల్లి విజయమ్మతో కలిసి కేక్ కట్ చేస రాష్ట్ర ప్రజలకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్య పథము వైపు నడవాలని, కరుణామయుని ఆశీస్సులు అందరికీ అందాల అన్నారు. జగన్ మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా చుట్టూ పక్కల నుంచి అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, అంజాద్ భాష, కోరుముట్ల శ్రీనివాసులు, వైయస్ కుటుంబ సభ్యులు వైఎస్ ప్రకాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, వైఎస్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ప్రజాప్రతినిధులు, చర్చి పాస్టర్స్ పాల్గొన్నారు.

**ముగిసిన జగన్ మూడు రోజుల పర్యటన**

పులివెందులలో ఈనెల 23 నుంచి 25 వ తేదీ వరకు జరిగిన మూడు పర్యటనల నేటితో ముగిసింది.24 వ తేదీ చలి జ్వరంకు పరిమితం అవ్వడంతో ఎటువంటి సమీక్షలు జరగలేదు. జ్వరం నుంచి కోలుకున్న జగన్ గురువారం సిఎస్ఐ చర్చి నందు క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపి రోడ్డు మార్గాన భాకరాపురం హెలిపాడ్‌కు చేరుకుని అక్కడి నుంచి హెలకాప్టర్‌లో బెంగళూరుకి బయలు దేరారు. దీనితో జగన్ పులివెందుల పర్యటన ముగిసింది.

# 2023-26 కాలానికి ఇంజినీరింగ్ ఫీజులను సవరించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను సవరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయస్థానం ఆదేశాలతో 2023-26 మూడేళ్ల కాలపరిమితికి ఈ మార్పు చేసింది. దీని ప్రకారం...కనీస ఫీజు రూ.40వేలు కాగా...గరిష్టంగా రూ.1.05 లక్షలు...ఉన్నత విద్య నియంత్రణ పర్యవేక్షణ కమీషన్ 2023లో కళాశాలలకు మూడేళ్ల కాలానికి ఫీజులను నిర్ణయించింది. దీనిపై కొన్ని యాజమాన్యాలు అప్పట్లో న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల మేరకు అప్పట్లో కమీషన్ ఫీజులను 10%పెంచింది. తరువాత కమీషన్...డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ఇటీవల హైకోర్టు ఆదేశాలమేరకు 31 కళాశాలల తమ ఆదాయ,వ్యయాల నివేదికలను కమీషన్‌కు సమర్పించగా...వాటిని ఆడిట్ చేసి,ఫీజులను నిర్ణయించింది. వీటిలో ఏడుకళాశాలల ఫీజులు పెరిగాయి. 192 కళాశాలలు కమీషన్‌కు నివేదికలు సమర్పించలేదు. దీంతో ఏడుమినహా మిగతా అన్నింటికీ 2023లో నిర్ణయించిన ఫీజులనే వర్తింపచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటి గడువు ఈ ఏడాదితో పూర్తవుతుంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త ఫీజులు అమల్లోకి వస్తాయి.

## జంట హత్యల కేసులో 'పిన్నెల్లి' సోదరులకు రిమాండ్ పొడిగింపు

**మాచర్ల (పల్నాడుజిల్లా), డిసెంబరు 25 ప్రభాతవార్త:** జంట హత్యల కేసులో వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి మరో 14 రోజులపాటు రిమాండ్ పొడిగించారు. నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి సోదరులను మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి వర్చువల్‌గా విచారించారు. వీరి రిమాండ్‌ను జనవరి 7వ తేదీ వరకు పొడిగించారు. వివరాల్లోకి వెళితే... ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన అన్నదమ్ములు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణహత్యకు గురయ్యారు. అన్నదమ్ములు ప్రయాణిస్తున్న బైకును కారుతో ఢీకొట్టి, బండరాళ్లతో కొట్టి హత్య చేశారు. ఈ కేసులో పోలీసులు 9 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎ6, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఎ7గా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిన్నెల్లి సోదరులు లొంగిపోయిన సంగతి తెలిసిందే.

# తిరుమలలో 'వైకుంఠ' టిక్కెట్ల తంటా

>> భక్తులు వేచివున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవాణిబ్రేక్ దర్శన టిక్కెట్లకు డిమాండ్ పెరిగింది. దీంతో భక్తులు అర్ధరాత్రి నుండి క్యూలైన్లలో వేచిఉండటంతో టిక్కెట్లను వేకువజామున రెండుగంటల ప్రాంతంలో జారీచేశారు..రాత్రి నుండి భారీగా భక్తులు క్యూలైన్లలో నిలబడి వేచివున్నా ముందుగానే టిక్కెట్లు ఇచ్చేయడంతో చివర్లో ఉన్న వారికి టిక్కెట్లు దక్కకపోవడంతో సహనంకోల్పోయి ఆందోళన వ్యక్తం చేశారు. ఏకంగా రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు, పోలీసు అధికారులు అక్కడకు చేరుకుని భక్తులకు సర్దిచెప్పారు. అయినా కౌంటర్ ఎదుట నిరసనకు దిగి టిటిడి సిబ్బందిపై,విజిలెన్స్ అధికారులపై విమర్శలు చేశారు. అనంతరం టిటిడి సిబ్బంది నిరసనకు దిగిన భక్తుల ఆధార్‌కార్డులు తీసుకుని టిక్కెట్లు జారీకి ఉపక్రమించడంతో ఆందోళన సద్దుమణిగింది. శ్రీవాణి దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో కూడా ఉంచుతున్నామని, భక్తులు ఆన్‌లైన్‌లోపై దరఖాస్తుచేసుకుని పొందవచ్చని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

**పెరుగుతున్న డిమాండ్‌తో టిటిడికి తలనొప్పి:**

శ్రీవేంకటేశ్వరస్వామిని ఆనందనిలయంలో మరింత దగ్గరగా కులశేఖరపడి వద్ద నుండి దర్శనం చేసుకునే అవకాశం ఉన్న శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడుతోంది. గత ఆగస్ట్ నుండి ఏరోజుకారోజు శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు ఉదయం జారీచేసి అదేరోజు సాయంత్రం 4.30గంటలకు దర్శనం కల్పిస్తున్నారు. దీంతో భక్తుల రద్దీ పెరిగిన రోజుల్లో విపరీతమైన డిమాండ్ ఉంది.800 టిక్కెట్ల కోసం రెండువేలమంది భక్తులు క్యూలైన్లలో బారులుతీరి నిలబడుతున్నారు. భక్తుల రద్దీని బట్టి ఈ టిక్కెట్లు పెంచాలని గతంలోనే టిటిడి అధికారులు ఆలోచన చేసినా ఆ దిశగా ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు.

పైగా రానున్న నాలుగైదునెలలు తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో శ్రీవాణిటిక్కెట్లు పూర్తిగా ఆన్‌లైన్‌లో జారీచేయాలని టిటిడి అధికారులు భావిస్తున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామిని సామాన్యభక్తులు కూడా మరింత దగ్గరగా ,ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలనే అభిప్రాయంతో వస్తుంటారు. అలాంటి భక్తుల కోసం 10,500 రూపాయలు చెల్లించి శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు విధానం అమలుచేస్తున్నారు. ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్‌కు,500 టిక్కెట్‌కు కేటాయిస్తారు. ఆఫ్‌లైన్‌లో జారీచేసే 800 టిక్కెట్లకోసం భక్తులు ముందుగానే బారులుతీరి నిలబడి చివరకు వెనుదిరిగే పరిస్థితి ఎదురవుతోంది.

# భారీ ఎన్‌కౌంటర్

>> దాదాపు 1.1కోట్ల రివార్డు ఉంది. ఒరిస్సాలోని కంధమాల్ అటవి ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్టు పసిగట్టిన ఇంటిలిజెన్స్ బలగాలు భద్రతబలగాలను రంగంలోకి దింపారు.దాదాపు 20 యస్ఒజి, బృందాలు,2 సిఆర్ పియఫ్ బృందాలు,1 బియస్‌యఫ్ బృందంతోకలిపి మొత్తం 23బృందాలు మావోయిస్టుల కదలికలు ఉన్న కంధమాల్ జిల్లాలోని చెక్‌పాడ పోలీసు స్టేషన్ పరిధితో పాటు గంజామ్ జిల్లాలోని రంబాల అటవి ప్రాంతాన్ని గత రెండు రోజులుగా జల్లెపడుతున్నాయి.ఈ నేపథ్యంలో పలుమార్లు మావోయిస్టులు, పోలీసుల మధ్య కాల్పులు జరిగాయని, గురువారం తెల్లవారుజాము నుంచి జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఘటన స్థలం నుంచి నాలుగు మృతదేహాలు, 2ఇన్‌సాస్ రైఫిళ్లు, ఒక 303 తుపాకిని స్వాధీనం చేసుకున్నాట్టు పోలీసు వర్గాలు వెల్లడించాయి. మృతుల్లో ఇద్దరు పురుషులు,ఇద్దరు మహిళలు ఉన్నారు. వారిలో ఒకరు గణేష్ ఉయికె కాగా మరో మూడు మృతదేహాలను గుర్తించాల్సి ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఒరిస్సా ఎన్‌కౌంటర్‌ను ఊటంకిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఎన్‌కౌంటర్ నక్సల్స్ రహిత భారతదేశం దిశగా ఒక మైలురాయి అని ఆయన తన ఎక్స్‌లో అభివర్ణించారు.ఈ విజయంతో ఒరిస్సా నక్సలిజం నుంచి పూర్తిగా విముక్తి పొందినట్టె అని, 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించటానికి కట్టుబడి ఉన్నట్టు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.మావోయిస్టు కేంద్రకమిటి సభ్యులు కేవలం ఆరుగురు మాత్రమే మిగిలారని,వారిలో పాక హనమంతు ఒకరని పోలీసు వర్గాలు భావిస్తున్నాయని ఒరిస్సా అడిషనల్ జనరల్ ఆఫ్ పోలీస్(ఒపియస్) సంజీవ్ పాండా అభిప్రాయపడ్డారు. పాక హనుమంతు తెలంగాణాలోని నల్లగొండ జిల్లా,చందూరు మండలం పుల్లెంల గ్రామస్తుడు. మొత్తం ఈ ఏడాది వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 9మంది సిపిఐ (మావోయిస్టు) కేంద్రకమిటి సభ్యులు మృతిచెందారు. వారిలో 1. రామచంద్రరెడ్డి అలియాస్ జైరామ్ అలియాస్ చలపతి,2.గౌతమ్ అలియాస్ సుధాకర్ ,3.రాజు దాదా అలియాస్ కట్టా రామచంద్రారెడ్డి,4.కోసా దాదా అలియాస్ కడారి సత్యనారాయణరెడ్డి,5.సహదేవ్ సోరెన్ అలియాస్ ప్రవేష్,6.వివేక్ అలియాస్ మనోజ్,7.మడివి హిడ్మా,8.మొట్టురి జోగారావు అలియాస్ టేక్ శంకర్ ,9.మోడెం బాలక్రిష్ణ వంటి తొమ్మిది మంది కేంద్రకమిటి సభ్యులు ప్రాణాలు కోల్పోవటం ఆ పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ. భారత దేశంలో ఎలాగైనా మావోయిస్టు రహిత భారతదేశంగా చూడాలన్నదే ధేయంగా కేంద్రం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలను రంగంలోకి దింపి మావోయిస్టుల కోసం జల్లెడపడుతుంది.కొందరు లొంగుబాటు కాగా చాలామంది ప్రాణాలు కోల్పోయారు.కంధమాల్ ప్రాంతానికి సమీపంలోనే జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. వారిలో రాయగడ్ ఏరియా కమిటికి చెందిన భారి అలియాస్ రాకేష్,అమృత్ అనే మరో దళసభ్యుడుగా గుర్తించారు.మొత్తం రెండు వెర్వేరు ఎన్‌కౌంటర్లలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు.ఎన్‌కౌంటర్ ప్రాంతంలో భారీ ఎత్తున బలగాలను మోహరించి గాలింపు చేపడుతున్నారు.

26-12Pg3exHMNWJQEP 3_26-12Pg3exHMNWJQEP.qxd 25/Dec/25 11:00 PM Page 1



# యేడాది ఆఖరులో భారీగా తరలివచ్చిన భక్తులు!

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం రావడం...ఏడాది ఆఖరుకావడంతో వరుసగా మూడురోజులు సెలవులతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భారీగా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. తమిళనాడు,కర్నాటక, తెలుగురాష్ట్రాలుతో బాటు మహారాష్ట్ర,కేరళనుండి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి సామాన్యభక్తులు గురువారం ఉదయానికే తిరుపతిలో పోటెత్తారు. 40వేలమందికిపైగా భక్తులు తిరుపతిలోనే నిరీక్షిస్తుండటంతో అన్ని ప్రైవేట్ హోటళ్ళు, లాడ్జీలు, చిన్నపాటి లాడ్జీలు, హోమ్‌స్టేలు కిటకిటలాడుతున్నాయి. తిరుపతిలో సామాన్యభక్తులకు ఆఫ్‌లైన్‌లో శ్రీనివాసం, విష్ణునివాసం, అలిపిరి భూదేవికాంప్లెక్స్‌లో ప్రతిరోజూ మధ్యాహ్నం ఒంటి(1)గంట సమయంలో జారీచేసే టైమ్‌స్లాట్ (సర్వదర్శనం)ఉచిత టోకెన్లను భారీగా భక్తులు క్యూలైన్లలో చేరడంతో గురువారం ఉదయం 10గంటలకే టోకెన్ల జారీని ప్రారంభించారు. రోజువారీగా 12వేలు నుండి 15వేల వరకు జారీచేసే టైమ్‌స్లాట్ ఉచిత దర్శన టోకెన్లను విపరీతమైన రద్దీ కారణంగా,తిరుమలలో వైకుంఠం 1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి నారాయణగిరి ఉద్యానవనాల్లోని 9 కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు నాలుగుకిలోమీటర్లు వెలుపల క్యూలైన్లు చేరాయి. తిరుమలలో ఉన్న భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు టైమ్‌స్లాట్ టోకెన్లను 8వేలనుండి 10వేలుమాత్రమే జారీ చేశారు. 10గంటలకు ప్రారంభించడంతో 12గంటలకే టోకెన్ల జారీ పూర్తయ్యింది. ఆపై కాలినడకన దివ్యదర్శనం టోకెన్ల జారీని ప్రారంభించారు. నిమిషాల్లోనే రెండువేల టోకెన్ల జారీ చేసేశారు. మరో 15వేలమంది వరకు భక్తులు ఆయా కౌంటర్ల వద్ద బారులుతీరి నిలబడ్డారు. అప్పటికే టోకెన్ల పూర్తవడంతో చేసేదిలేక భక్తులు ఓపిక నశించి క్యూలైన్లలో తోపులాటకు దిగారు. అప్పటికే అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద గందరగోళం

**తిరుపతిలో టైమ్‌స్లాట్ దర్శన టోకెన్ల కష్టాలు**
**- ముందుగానే టోకెన్ల జారీతో భక్తుల ఆవేదన**
**- పరుగులతో లైన్లను నియంత్రించిన పోలీసులు**



తిరుపతి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌వద్ద టోకెన్లకు పడిగాపులు

నెలకొనడంతో సమాచారం అందుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీ కృష్ణ ఆదేశాలతో తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, అలి పిరి సిఐ పివిఎస్ రామకిశోర్, అలిపిరి ఏవిఎస్ఒ రమేశ్‌కృష్ణ, అదనపు బలగాలు అక్కడకు చేరుకున్నారు. కాగా ఉదయంనుండి క్యూలైన్లలో నిలబడిన భక్తులకు కూడా టోకెన్లు లభించకపోవడంతో గందరగోళం నెలకొంది. మధ్యాహ్నం 1గంటకు జారీచేయాల్సిన టోకెన్లను ముందుగానే జారీచేసేయడంతో మరింత గందరగోళంగా మారింది. పరిస్థితులు అదుపుచేసేందుకు స్వయంగా సిఐ స్థాయి అధికారులు రంగంలోకి దిగారు. భక్తులకు సూచనలు చేస్తూ సంయమనంతో ఉండాలని, టోకెన్లను రేపు ఉదయం జారీచేస్తామని చెప్పడంతో కొంతవరకు పరిస్థితి అదుపులోకి వచ్చింది. భారీగా భక్తులు రావడంతో క్యూలైన్లలో తోపులాటకు దారితీసింది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు సకాలంలో స్పందించారు. కాగా వైకుంఠద్వార దర్శనాలు మొదలవడానికి ఐదురోజుల ముందే తిరుపతిలో భక్తులు భారీగా బారులు తీరడంతో ఇప్పుడు ముందుముందు పరిస్థితి ఏంటనేది పోలీసులు తలలుపట్టుకుంటున్నారు. ఏదేని అవాంఛనీయసంఘటనలు తలెత్తకుండా ముందుగానే భారీగా పోలీసులు బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు క్యూలైన్లలోనే ఏడుకొండలవాడా గోవిందా గోవింద అంటూ నినాదాలు చేస్తున్నారు. కాగా భక్తులను నియంత్రించడానికి పోలీసులు సంయమనంతో వ్యవహరించారు. లాఠీఛార్జీ చేశారని వదంతులు రావడంతో స్వయంగా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సిసికెమెరాల్లో పరిస్థితిని సమీక్షించారు.

భక్తులను నియంత్రించడంలో పోలీసులు సహనంతో పనిచేశారని, ఎక్కడా ఎటువంటి లాఠీఛార్జిగానీ, తొక్కిసలాటజరగలేదని తెలిపారు.

## ఇనుమూరులో గిరిజనులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం శ్రీనివాసరావు

**- హోంమంత్రి అనితను కలిసిన శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి**



హోంమంత్రి అనితకు వినతి పత్రం అందజేస్తున్న శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి

**విజయవాడ, డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** బుట్టాయిగూడెం మండలం, ఇనుమూరులో (డి.22) ఆదివాసీ గిరిజనులపై దాడిచేసి, గాయపర్చి, పంటను ధ్వంసం చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, 5వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనుల భూ సమస్యలపై పోలీసుశాఖ అనుచిత జోక్యాన్ని అరికట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయం గురువారం ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనితను వి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి కలిసి వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించింది ఇనుమూరులో ఆర్.ఎస్.నెంబర్ 221, 223, 210, 213, 217లో 42.77 ఎకరాల ప్రభుత్వ బంజరు భూములు 57 కుటుంబాలకు చెందిన ఆదివాసీ గిరిజనులు తమ పూర్వీకుల నుండి పోడుసాగు చేస్తున్నారని తెలిపారు. ఈ భూములపై తమకు పట్టాలివ్వాలని, దశాబ్దాలుగా కోరుతూనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై రాష్ట్ర హైకోర్టులో కేసు నమోదైందని తెలిపారు. అయినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి పలుమార్లు గిరిజనులను వేధించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం బుట్టాయిగూడెం గ్రామంలో రెవెన్యూ అధికారులతో కలిసి, పోలీసు అధికారులు ఆదివాసీ గిరిజనులు (ఎస్‌టికోయ) వేసిన మొక్కజొన్న పంటను ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారని వివరించారు. అడ్డొచ్చిన గిరిజనులపై దాడిచేసి గాయపర్చారని, వేరే జిల్లాలో ఉన్న గిరిజనేతర భూస్వాములకు అనుకూలంగా ఆర్‌డిఒ ఇచ్చిన ప్రొటెక్షన్ ఆర్డర్‌ను సాకుగా తీసుకుని పోలవరం డిఎస్‌పి, జీలుగుమిల్లి సిఐ ఆదేశాల మేరకు బుట్టాయిగూడెం ఎస్ఐ అయిన మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని వివరించారు. తమ పంటను ధ్వంసం చేయొద్దని వేడుకున్న ఆదివాసీ గిరిజనులను కొట్టి గాయపర్చారని, దాడిలో చంద్రశేఖర్ అనే గిరిజనుడు తీవ్రంగా గాయపడ్డాడని పేర్కొన్నారు. ఆదివాసీ గిరిజన మహిళలను ఎస్ఐ మహేష్, మగ పోలీసులు తీవ్రంగా కొట్టి, గెంటివేశారని తెలిపారు. పోలీసులు ఈ విధంగా దుశ్చర్యలకు పాల్పడటం సర్వసాధారణమైపోయిందని మంత్రికి చెప్పారు. ఇటీవల ఇనుమూరుతో పాటు ఇదే మండలానికి చెందిన మర్లగూడెం, బుట్టాయిగూడెం గ్రామాల్లోనూ, జీలుగుమిల్లి మండలంలో సిరివారిగూడెంలో ఆదివాసీ గిరిజనులు, మహిళల పట్ల ఈ విధంగానే వ్యవహరించారని మంత్రికి వివరించారు. తరుచూ గిరిజనులపై పలు కేసులు మోపుతున్నారని, షెడ్యూల్ ప్రాంత భూ సమస్యలపై పోలీసుల జోక్యం ఉండకూడదని జిఓ ఎంఎస్ నెంబర్ 1049/2872007 (ఆర్) ఉన్నా ఖాతరు చేయడం లేదని పేర్కొన్నారు.

5వ షెడ్యూల్‌లో చట్టవిరుద్ధంగా జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి తహశీల్దార్లు గిరిజనేతర భూస్వాములకు అనుకూలంగా ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇస్తున్నారని చెప్పారు.

## రాష్ట్రంలో బిఎల్‌ఓలకు వేతనాల పెంపు

**విజయవాడ.డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించే బూత్ లెవెల్ అధికారులు (బీఎల్‌వో), బీఎల్‌వో సూపర్‌వైజర్లకు శుభవార్త చెప్పింది. వారి వార్షిక పారితోషికాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ గౌరవ వేతనం పెంపు 2025 ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. కొత్త నిబంధనల ప్రకారం బీఎల్‌వోలకు ఏడాదికి రూ.12 వేలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు ఏడాది రూ.18 వేలు చెల్లిస్తారు. సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్/ఎస్ఆర్) లేదా ఇతర ప్రత్యేక డ్రైవ్‌లలో పనిచేసే బీఎల్‌వోలకు అదనంగా రూ.2 వేల ప్రోత్సాహం కూడా లభిస్తుంది. బీఎల్వోలు ఓటరు జాబితా తయారీలో కీలకంగా వ్యవహరిస్తారు..వాళ్లకు మూడేళ్లుగా గౌరవ వేతనం చెల్లించలేదు. పోలింగ్ సమయంలో కొంత చెల్లింపులు చేశారు. వీరు అవసరమైన, అత్యవసర సమయాల్లో సెలవు రోజులు, ఆదివారం కూడా విధులు నిర్వహించారు. వీరికి ఎన్నికల సంఘం త్రైమాసికానికి రూ.750 చొప్పున ఏడాదికి రూ.3వేలు చెల్లిస్తున్నారు. ఒక్కో బిఎల్‌వోకు మూడేళ్ల నుంచి మొత్తం రూ.9వేలు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వీరు తమ గౌరవ వేతనం అంశంపై లోకాయుక్తను ఆశ్రయించగా.. వెంటనే బకాయిలు చెల్లించాలని సీసీఎల్ఏను ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా బీఎల్వోలుగా విధులు నిర్వర్తించే వారిలో ఎక్కువమందిలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.వీరు ఓటు నమోదు, ఓటర్ల జాబితా తయారీలో కీలకంగా ఉంటారు. ఈ మేరకు రాకపోకలకు పెట్రోల్, స్టేషనరీ, ఇతర ఖర్చులకు సొంత డబ్బులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల సమయంలో ఒక్కో పోలింగ్ కేంద్రానికి రూ.5వేలు ఇచ్చారని.. కానీ అదనంగా రూ.5వేల వరకు సొంత డబ్బుల్ని ఖర్చు చేశామన్నారు. తమకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు తాజాగా బకాయిల్ని విడుదల చేశారు. దీంతో ఒక్కొక్కరికి రూ.9వేలు అకౌంట్‌లలో జమ చేస్తారు.

## గిరిజన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు విడుదల :మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన విద్యార్థులకు శుభవార్త చెప్పింది. గిరిజన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేసినట్లు గురువారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో అర్హులైన విద్యార్థులకు నిధులను విడుదల చేశామన్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.100.93 కోట్లు విడుదల చేశామని.. మొత్తం 59,297 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలను కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఇది గిరిజన విద్యార్థుల పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు నిదర్శనమని ఆమె అన్నారు.

## విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

**- సిఎం చంద్రబాబును కలిసిన విజయవాడ ఎంపి చిన్ని, ఎమ్మెల్యే గద్దెరామ్మోహన్**



**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కోరారు. ఈ మేరకు ఆయన, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. సుస్థిర ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమని కోరుతూ అందుకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగర పరిసరాల్లోని 74 గ్రామాలు విలీనమై గ్రేటర్ విజయవాడ కార్పొరేషన్ ఏర్పాటైతే పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, పర్యాటక పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం లభించి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, సమగ్ర నీటి సరఫరా, వరద నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా జిల్లా మధ్య ఉన్న పరిపాలనా విభజన వల్ల పోలీస్, రవాణా, శాంతి భద్రతలు, విమానాశ్రయ పరిపాలన వంటి అంశాల్లో తలెత్తుతున్న ప్రోటోకాల్ ఇబ్బందులకు ఒక పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రికి తెలియజేశారు. విజయవాడ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తాము చేసిన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని కేశినేని చిన్ని పేర్కొన్నారు. గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌పై త్వరలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని కేశినేని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బొబ్బిలి వేణుగోపాల స్వామి ఆలయాన్ని దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్



**బొబ్బిలి (విజయనగరం జిల్లా) డిసెంబర్ 25 ప్రభాతవార్త** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ గురువారం బొబ్బిలి లోని శ్రీ వేణుగోపాల స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనను బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన స్వయంగా ఆహ్వానించారు. ఆలయ పండితుల వేదోచ్చారణలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంలోనే బేబీనాయన ఆలయ విశిష్టతను, పూర్వ చరిత్రను న్యాయమూర్తి రాయ్ కి వివరించారు. స్వామి వారిని దర్శించుకున్న న్యాయమూర్తి మానవేంద్ర రాయ్ మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత ఉన్న వేణుగోపాలస్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## వ్యర్థాలను శుద్ధి చేసే ప్రత్యేక యూనిట్లకు రూ.33.60 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతుండటంతో.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు, 202 గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటిని శుద్ధి చేసి, తిరిగి ఉపయోగపడేలా చేసేందుకు ఈ ప్రత్యేక యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు.

ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ.33.60 కోట్లు కేటాయించింది.

ఈ మేరకు ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నిధులతో 210 ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లను నిర్మించి, వాటిని ఆధునిక యంత్రాలతో తీర్చిదిద్దుతారు. ఈ యూనిట్లు గ్రామాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను తగ్గించడమే కాకుండా, పర్యావరణాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.. ఈ ఉత్తర్వుల ప్రకారం,

గ్రామ పంచాయతీలు ఈ యూనిట్ల ఏర్పాటు ప్రక్రియను పర్యవేక్షిస్తాయి. స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, నిర్వహణ జరుగుతుంది.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పెరగడమే కాకుండా, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే కాలుష్యం కూడా తగ్గుతుంది.

ఇది ప్రజల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ యూనిట్లు ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేసి, కొత్త ఉత్పత్తులను తయారు చేయడానికి కూడా ఉపయోగపడతాయి.

## భారీ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఛేదించిన ఎపి సిఐడి

**-1400 సిమ్ కార్డులు సీజ్ - కీలక నిందితుడు వియత్నాం దేశానికి చెందిన హో హుడే అరెస్ట్**

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న భారీ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. కంబోడియాను కేంద్రంగా చేసుకుని భారత్‌లోని పలు రాష్ట్రాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను గుర్తించి కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 1400 సిమ్ కార్డులను సీఐడీ అధికారులు సీజ్ చేశారు.సీఐడీ అధికారుల ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చి అంశాలను గమనిస్తే ఈ సైబర్ క్రైమ్ ముఠా కంబోడియా దేశం నుంచి ఆపరేట్ చేస్తూ.. భారత్‌లోని విశాఖపట్నం, పశ్చిమ్ బెంగాల్, ఒడిశాల్లోని ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతోంది. ముఖ్యంగా సిమ్ బాక్స్‌లను ఉపయోగించి ఫేక్ కాల్స్, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భారీ నెట్‌వర్క్‌ను ఛేధించడంలో డైరెక్టరేట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ (డాట్) కీలక పాత్ర పోషించింది. టెలికాం శాఖ నుంచి వచ్చిన సాంకేతిక సమాచారం, అనుమానాస్పద కాల్ ట్రాఫిక్ ఆధారంగా ఏపీ సీఐడీ సమగ్ర దర్యాప్తు చేపట్టింది. దీంతో సిమ్ బాక్స్‌ల ద్వారా జరుగుతున్న అక్రమ కార్యకలాపాల గుట్టు బయటపడింది.ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న వియత్నాం దేశానికి చెందిన హో హుడే అనే యువకుడిని బెంగాల్‌లో అరెస్ట్ చేశారు పోలీసులు. ఆయనే భారత్‌లో సైబర్ క్రైమ్ కార్యకలాపాలకు సంబంధించిన సిమ్ బాక్స్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు నుంచి పెద్ద సంఖ్యలో సిమ్ కార్డులు, సాంకేతిక పరికరాలు, డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్ల కోసం రూ.205.12 కోట్లు కేటాయింపు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్ల కోసం రూ.205.12 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో ఆయా జిల్లాల్లో 92 రోడ్లలో 467.49 కిలోమీటర్లు, 34 రాష్ట్ర రోడ్లలో 174.72 కిలోమీటర్ల మరమ్మత్తు పనులు చేపడతారు. రోడ్ల పునరుద్ధరణకు పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయి. ఆర్అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఈ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ భారీ ప్రాజెక్టులో భాగంగా, జిల్లా రోడ్ల అభివృద్ధికి రూ.117.89 కోట్లు, రాష్ట్ర రోడ్ల మరమ్మత్తులకు రూ.87.23 కోట్లు ఖర్చు చేస్తారు. రోడ్లు బాగా దెబ్బతినడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మరమ్మత్తుల వల్ల రాకపోకలు సులభతరం అవుతాయి. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుతుంది. రోడ్ల నిర్మాణంలో నాణ్యత ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# తిరుమల సమాచారం

## అన్నప్రసాదం స్వీకరించిన ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం గురువారం రాత్రి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌సింగ్ భగవత్ తిరుమలకు చేరుకున్నారు. ఆయన రెండురోజుల పర్యటనలో భాగంగా అత్యంత భద్రత నడుమ కొండపైకి వచ్చిన ఆయన తొలుత తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరితో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. నాణ్యత బావుందని కితాబిచ్చారు.భక్తులకు అందిస్తున్న రుచికరమైన అన్నప్రసాదం అద్భుతంగా ఉందన్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని గురువారం ఉదయం తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో ఆలయ అర్చకులు, ఆలయ ఏఇఒ భాస్కర నారాయణచౌదరి, సూపరింటెండెంట్ శేషగిరి,ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల నుండి వెలుపల వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు.


## నాణ్యతతో మరిన్ని లడ్డూల తయారీకి చర్యలు

**- టిటిడి సౌకర్యాలపై భక్తులు సంతృప్తి**



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకోసం నాణ్యతతో మరిన్ని లడ్డూలు తయారు చేసి అందించేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు.ప్రస్తుతం 4లక్షలు చిన్నలడ్డూలు ,8వేల కల్యాణలడ్డూలు తయారుచేసి భక్తులకు విక్రయించడం జరుగుతోందని అన్నారు. లడ్డూల నాణ్యతను మరింతగా పెంచేందుకు బూందీపోటులో అత్యాధునిక సౌకర్యాలు కల్పించామన్నారు. గురువారం ఉదయం భారీగా భక్తులు లడ్డూకౌంటర్ల వద్ద బారులు తీరడంతో సమాచారం అందుకున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటు ఏఇఒ,పేష్కార్ మునిరత్నంతో కలసి బూందీపోటును, లడ్డూల తయారీని, కౌంటర్లను సందర్శించారు. అక్కడ భక్తులకు అందిస్తున్న లడ్డూల నాణ్యతను, బరువును గమనించారు. కౌంటర్లలో సిబ్బంది సేవలను స్వయంగా ఛైర్మన్ పరిశీలించారు.భక్తులను పలకరించి వారినుండి సేవలపై సమాచారం రాబట్టారు. టిటిడి సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న వైకుంఠద్వార దర్శనాలు,వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలకు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని, అదనపు లడ్డూలను తయారుచేసి నిల్వ ఉంచుతామన్నారు. దర్శనం కోసం క్యూలైన్లలో వేచిఉండే సమయం కూడా తగ్గించడంపై సౌకర్యాలపై భక్తులు సంతోషం వెలిబుచ్చారు.

## శ్రీవారిని దర్శించుకోవడం సంతోషం : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో గురువారం ఉదయం దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, స్వామివారి ఆశీస్సులందుకున్నానని పలువురు ప్రముఖులు తెలిపారు.గురువారం ఉదయం రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్, నెల్లూరు,పల్నాడు జిల్లాల కలెక్టర్లు ఇమామ్‌షుక్ల, కృతికాశుక్ల, సినీ దర్శకుడు మెహర్‌రమేశ్, ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ ఉదయం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పెరిగిన భక్తులతో శ్రీవాణి ఆఫ్‌లైన్ టిక్కెట్లకు బ్రేక్!

**- నేటి నుండి జనవరి 2వరకు రద్దు**



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి ముందే తిరుమలకు భక్తులు పోటెత్తడం, పెరిగిన రద్దీతో ఏరోజుకారోజు జారీచేసే ఆఫ్‌లైన్ శ్రీవాణి టిక్కెట్లను టిటిడి రద్దుచేసింది. గురువారం ఈ టిక్కెట్ల కోసం విపరీతమైన డిమాండ్‌తో భక్తులు బారులు తీరడం, చివరకు నిరసనలతో గందరగోళం నెలకొంది. ఈ కారణంగా వరుసగా 27వతేదీ నుండి జనవరి 2వరకు తిరుమలతోబాటు రేణిగుంట విమానాశ్రయంలోనూ శ్రీవాణి ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీని నిలుపుదలచేశారు. సామాన్యభక్తులకు దర్శనం చేయించడంలో ఇబ్బందులు లేకుండా చూడటంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఈ నిర్ణయం తీసుకున్నారు.దీన్ని గమనించి భక్తులు తమ దర్శన ప్రణాళికలను రూపొందించుకోవాలని కోరారు.

## గంటల తరబడి క్యూలైన్లలోనే భక్తులు

**- సర్వదర్శనానికి 26గంటలుపైగానే**



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం రోజులు,వరుసగా నాలుగురోజులు సెలవులు కావడంతో దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తిరుమలకు చేరుకుంటున్నారు. గురువారం ఉదయానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు నండిపోయి శిలాతోరణం వరకు ఐదుకిలోమీటర్లు వెలుపలకు చేరాయి. వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు తరలిరావడంతో నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. శ్రీవారి సాధారణ సర్వదర్శనానికి ఉదయానికి (ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికి)24గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 12గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఏడు గంటలు సమయం కేటాయిస్తున్నారు. పెరిగిన విపరీత రద్దీతో తిరుమలలో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. క్యూలైన్లను స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షిస్తున్నారు. త్వరగా దర్శనం చేయించేలా చూస్తున్నారు. సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

వార్త

వివేకవంతుడికి, చురుకైన వ్యక్తికీ మధ్య ఒకే ఒక బేధం ఉంది. చురుకైన వ్యక్తికి ఏం మాట్లాడాలో తెలిస్తే, తెలివైన వ్యక్తికి చెప్పాలా చెప్పకూడదా అనే వివేకం ఉంటుంది.

-రోష్ షోకాల్డ్

# పటిష్ట వాణిజ్య బంధానికి మెరుగు!

భారతీయ ఆర్థిక చక్రంసజావుగా తిరగాలంటే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఏ)లు పటిష్టంగా ఉండాలి. భారతీయ ఉత్పత్తులకు మంచి గిరాకీ ఏర్పడుతుంది. ఆయా దేశాలతో జరిగే ఒప్పందాలు పరస్పర ప్రయోజనకరంగా ఉంటాయి. ఏమైనా ఎవరితో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నా భారత పాలకులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికాతో 'ట్రేడ్ డీల్' ఆలస్యమవుతోంది. ఏ ఒప్పందమైనా ద్వైపాక్షికంగా ఐదేళ్లలో రెట్టింపు కావాలన్న ఆకాంక్షతో ముందుకెళ్తున్నాం. తాజాగా న్యూజిలాండ్ దేశంతో ఒప్పందం కుదిరింది. దాదాపు అమెరికా పెడుతున్న షరతులే పెట్టినా ముందుగా భారత్ ఆ అవగాహనలోని అంశాలపై అంగీకరించలేదు. పాడికి ఆధరువుగా ఉన్న న్యూజిలాండ్ భారత్‌కు తమ డెయిరీ ఉత్పత్తులను అంటకట్టాలని చూసినా ఒప్పుకోలేదు. అలా చేస్తే భారత్‌లోని పశు సంవర్ధకానికి చేటు తెచ్చినట్లే భావించడం వల్ల ఆ అంశం న్యూజిలాండ్ ఒప్పందాలలో చోటు చేసుకోలేదు. న్యూజిలాండ్ డెరీ ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేయడంలో దిట్ట.భారత్‌లో క్షీర సమృద్ధి, పశుపోషణ అధికంగా ఉన్నందువల్ల న్యూజిలాండ్ నుంచి పాల ఉత్పత్తులు అవసరం లేదు. అమెరికా ట్రేడ్ డీల్స్ ప్రతిపాదించిన సమయంలోనే ప్రధాని నరేంద్రమోడీ వారికి రైతు ప్రయోజనాలను భంగం కలిగించే ఎలాంటి అంశాలూ తమకు సమ్మతం కాదని, సాగు ఉత్పత్తులు కానీ, పశు సంవర్ధక అంశాలు కానీ భారత్ అంగీకరించదు. ఈ మధ్యకాలంలో భారత్, ఒమన్, బ్రిటన్‌లతో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలు చేసుకుంది. తాజాగా న్యూజిలాండ్ ఒప్పందం ఈ దేశంతో జరిగిన అవగాహనలో భారత్ ఎలాంటి పరిస్థితుల్లోనూ తొట్టుపాటు పడలేదు. జపాన్, మలేసియా, దక్షిణ కొరియా, సింగపూర్‌లతో గతంలోనే అవగాహన కుదిరినా కొన్ని దేశాలతో తాజా ఆలోచనలకు లోబడి కొన్ని అంశాల విషయాంలో సవరించుకోవాల్సి ఉంది. న్యూజిలాండ్ ఒప్పందంలో ఔళి, తోలు, ఇంజినీరింగ్ వ్యవసాయ రంగాల్లో కార్మికుల అవసరం వారికే ఎక్కువగా ఉంటుంది. తద్వారా మనవారికి తగిన జీవనోపాధి లభిస్తుంది. ఈ ఒప్పందానికున్న ప్రత్యేకత ఏమిటంటే ఇకపై జరిగే అవగాహనలకు వీటిలోని విషయాలే మూల అంశాలుగా ఉంటాయి. ఆయా దేశాల్లోని ఉత్పత్తుల దిగుమతులు, మనదేశం నుంచి వెళ్లే దిగుమతుల విషయంలో కొన్ని మార్పులుంటే ఉంటాయి తప్ప స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు మౌలిక రూపం ఇదే అవుతుంది. భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు నేరుగా సంభాషించుకుని ఈ అవగాహనకు రావడం విశేషం. ఇతరత్రా ఎలాంటి అభ్యంతరాలున్నా వాటిపై సమస్యలు తలెత్తే అవకాశం లేదు. భారతీయ విద్యార్థులకు దీర్ఘకాలిక వీసాలు లభిస్తాయి.

న్యూజిలాండ్ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులు విరివిగా లభిస్తాయి. ఇరు దేశాల మధ్య సౌహార్ద్ర దౌత్య సంబంధాలు పటిష్టత, వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంటుంది. ఆ దేశానికి ఏటా వివిధ రంగాలకు చెందిన భారతీయులు ఐదువేల మందికి అవకాశం లభిస్తుంది. భవన నిర్మాణ రంగంలో, పాకశాస్త్ర ప్రావీణ్యం ఉన్న వారికి కూడా ప్రవేశం ఉంటుంది. వీటిలో కొన్నిటికి పూర్వమే కొంతమేర అవకాశం లభిస్తున్నా ఇప్పుడా అవకాశాలు విస్తృతపడతాయి. న్యూజిలాండ్ నుంచి ఉన్ని, బొగ్గు, కలపతోపాటు అవకాడో, వైన్, బ్లూ బెర్రీలు వంటి పలు ఉత్పత్తులు 95 శాతం టారిఫ్‌ను తక్షణమే తొలగిస్తుంది. ఈ రకపు వస్తువులు, ఫలాలు భారతీయులకు స్వదేశంలో తక్కువ రేటుకు దొరకుతాయి. అలాగే కివి, ఆపిల్, తేనె దిగుబడిని భారత్ స్వీకరిస్తుంది. వీటికి సంబంధించి సాగు చర్యలు నైపుణ్య సలహాలను భారత్ ఆహ్వానిస్తోంది.ఆయుష్, సంస్కృతి, మత్స్య, శ్రవణ దృశ్య, అటవీ, ఉద్యానవనాలతో పాటుగా సాగు విశేషాలపైనా పరస్పర సహకారం తీసుకోబోతోంది.అక్కడి మార్కెట్‌కు ఉల్లి, చక్కెర, మసాలా దినుసులను ఎగుమతి చేసి సరసమైన ధరలకే సరఫరా చేస్తారు. భారతదేశంలో పశు పోషకుల ప్రయోజనాలకు వెన్న, చీజ్‌ల విషయంలో గతంలో ఉన్న టారిఫ్‌లను భారత్ కొనసాగిస్తుంది. ఆయుధ సంపత్తి, కృత్రిమ తేనె, బాదం, వజ్రాభరణాలు కాపర్, అల్యూమినియం ఉత్పత్తులపైకూడా ప్రస్తుతమున్న సుంకాలనే భారత్ కొనసాగిస్తుంది. భారత్ ,న్యూజిలాండ్ కేవలం తొమ్మిది నెలల్లోభారత్ న్యూజిలాండ్‌లు సమగ్ర స్వేచ్ఛావాణిజ్య ఒప్పందంపై అవగాహనకొచ్చిన తర్వాతనే ప్రజా బాహుళ్యానికి తెలిపి చర్చలను ముగించాయి. 2026లో అధికారికంగా ఒడంబడికలు పూర్తి చేసుకునే నిర్ణయం. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమనగానే వాణిజ్యం, పెట్టుబడి,ఆర్థిక సహకారాన్ని పెంచడానికి వస్తువులు, సేవలపై సుంకాలు, నాన్ టారిఫ్ అడ్డంకులను దేశాలు తగ్గించడం లేదా తొలగించడం అనే ద్వైపాక్షిక ఒప్పందాలను ఖరారుచేసుకోవడానికే. కనుక సమగ్రంగానే పరిశీలన జరిగింది. ఈ ద్వైపాక్షిక ఒప్పందాలను మేక్ ఇన్ ఇండియాతో అనుసంధానించబడిన 15ఏళ్లకుగాను న్యూజిలాండ్ పెట్టుబడులలో 20 బిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరుకోవడంఖాయం.ఇందువల్ల భారతీయ ఎగుమతిదారులకు ప్రత్యామ్నాయ మార్కెట్లు సులభతరంగా అందుతాయి. ఇప్పటికే ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుత ఏడాదిలో 1.3 బిలియన్లకు యుఎస్ డాలర్లకు చేరుకుంది. ఈ సంవత్సరానికి బలమైన 49 శాతం వృద్ధిని నమోదు చేసింది, అయినప్పటికీ రెండు దేశాల ఆర్థిక పరిమాణంతో పోలిస్తే సరళంగానే ఉన్నట్లు ఉంది. విదేశీ సాంకేతికతను స్వీకరిస్తూనే భారతీయ సామర్థ్యాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోగలిగితే ఉభయతారకంగా ఉంటుంది.

జూదం, తాగుడు,కామంపై ఖర్చు చేసిన డబ్బు రెండింతలు నష్టాన్ని తెచ్చి పెడుతుంది.



మహాత్మాగాంధీ

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

## ప్రజావాక్కు



### ట్రాఫిక్‌ను అధిగమించాలి

మన ఏపిరాష్ట్రంలో ఆర్‌టిసి ప్రజారవాణాకు కొత్తగా తీసుకోబోయే కొత్త బస్సులు ఏసి సదుపాయం ఉన్న ఎలెక్ట్రిక్ వాహనాలు వాడాలని నిర్ణయించారు. ఐతే పల్లెవెలుగు బస్సు కూడా దీనితోనే నడపడం, ఇతర అంశాలు చూసి ఇబ్బంది లేనప్పుడు సరే. ఏదైనారూట్‌లో బస్సు ప్రవేశం ఆయా డిపో మేనేజర్ల గతనివేదికలు, ప్రజల అభ్యర్థనలు తీర్చే విధంగా ఉండాలి.చాలా చోట్ల గ్రామీణ ప్రాంతాలకు తక్కువ ట్రిప్పులు ఉన్నవి. అక్కడ అత్యవసరం. స్త్రీశక్తి పథకం అమలుతో నగరాల్లో బస్సుల ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. వీటిని అధిగమించే విధంగా బస్సుల వినియోగం సరైన మార్గం.

- బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

### అభివృద్ధికే ఆటంకం

కృత్రిమ మేథ నేడు అన్నిరంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తోంది. ఏ.ఐ, క్వాంటమ్, కంప్యూటింగ్ వంటి వాటిలో ప్రపంచ దేశాలమధ్య పోటీ అధికమైంది.పరిశీలనల ప్రకారం ఆయాసాంకేతికల్లో తగినంతమంది నిష్ణాతులు అమెరికాలోలేరు.తదనుగుణంగా దేశవిదేశాల్లోని ప్రతిభావంతులకు ఎర్రతివాచీ పరవడం ద్వారానే శాస్త్రసాంకేతిక రంగాల్లో ఎంతో పురోగతిని సాధించగలిగింది. ఆ శక్తి యుక్తులతోనేఅగ్రరాజ్యంగా ఆవిష్కరింపబడింది.ప్రపంచ దేశాలతో కుస్తీపట్లకు దిగుతూ ట్రంప్అమెరికాను ఏకాకిగా తయారు చేసాడు. తాను అధికారంలోకి వచ్చాక మొదటి వంద రోజుల్లోనే వలసల కట్టడికి ఏకంగా 181 కార్య నిర్వాహక చర్యలకు ఉపక్రమించాడు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### అడ్డుకట్ట వేయాలి

**వన్య ప్రాణులు** జనావాస ప్రదేశాలలోకి రాకుండా ప్రభుత్వం అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా పులులు, సింహాలు, ఏనుగులు, తోడేళ్ళు, ఎలుగుబంట్లు ఈ మధ్య కాలంలో జనావాస ప్రాంతాల్లోకి వచ్చి దాడులు చేస్తున్నాయి. అడవిలో వాటికి ఆహారం దొరకక పోవడమే కారణం కావచ్చు. కావున వన్య ప్రాణులు సమస్య గుర్తించి అవి జనావాసంలోకి రాకుండా ప్రభుత్వం చర్య తీసుకోవాలి. వన్యప్రాణులకు అవసరమైన ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలి.

- డి చాంద్ బాషా,కర్నూలు

### మయన్మార్‌లో ఎన్నికలు!

మయన్మార్‌లో మళ్ళీ ఎన్నికలు పెట్టాలి అనిఅక్కడి సైన్యం తలపెట్టింది. 2020 ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వం ఫామ్ అయ్యి కూలిన తరవాత సైన్యం అధికారం చేతబట్టడం అటు తరవాత శాసన వ్యవస్థలో20శాతం సీట్లు సైన్యానికి కేటాయించేలా నిర్ణయాలు జరగడం ప్రజాస్వామ్యానికి పోటుదెబ్బ.అయితే అక్కడి పౌర సంఘాలు స్ప్రింగ్ రివాల్యుషన్ పేరిట తలపెట్టిన ప్రజాస్వామిక ఉద్యమాలు కొంతలోకొంత ప్రజాస్వామికత వైపు అడుగులు వేస్తున్నట్టుకనిపించే ప్రయత్నంచేస్తున్నాయి. అయితే సైన్యంఅదుపులోఉన్న పాకిస్థాన్ అనుభవాలదృశ్య మయన్మార్ ప్రజాసామ్య భావన ప్రోదిచేయాలి అంటే చాలాదూరం ప్రయాణించాలి. అందుకు అక్కడి పౌర సమాజం కదిలి రావాలి.

- భారత అవినాష్, జనగామ

### అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలి

**తిరుపతి** వెంకన్నదర్శనంకోసం ప్రతినిత్యం వేలాదిమంది ప్రయాణికులు వస్తుంటారు. కనీసం70,80వేలమంది వస్తుంటారు. పైన వెంకన్న నిలువుదోపిడీచేస్తే , కింద బస్టాండు షాపుల వారు ప్రతి వస్తువుమీద అసలు రేట్లకంటే ఎక్కువ ధరకు అమ్ముతు ప్రయాణికులు జేబులు ఖాళీచేస్తున్నారు.అడిగితే నీ ఇష్టం వచ్చినచోట ఫిర్యాదు చేసుకో అని బెదిరిస్తున్నారు.పర్యవేక్షణలేదు. అందరూ ఫిర్యాదు చేయలేరు కదా! దాదాపు అన్నీ బస్టాండులలో పరిస్థితి ఇలాగే ఉంటుంది.వాటర్ బాటిల్ మీద కనీసం ఐదురూపాయలు ఎక్కువతీసుకుంటారు. కూల్డ్రింకుల మీద పదిరూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారు. ఆర్టీసి యజమాన్యంవారు ఈ దోపిడిపైన తగుచర్యలు తీసుకోవాలి.

-నార్నెవెంకటసుబ్బయ్య, ఒంగోలు, ప్రకాశం జిల్లా

### ప్రజల సహకారంతోనే మార్పు సాధ్యం

**పర్యావరణం** అంటే మనందరి ప్రాణాధారం. అది కేవలం ప్రకృతితో సంబంధం ఉన్న విషయం కాదు, మన ఆరోగ్యం, మన భవిష్యత్తు అంతా దానిపైనే ఆధారపడి ఉన్నాయి. కాలుష్య గాలి, మలిన జలాలు, నాశనమవుతున్న భూమి ఇవన్నీ ప్రకృతిని మాత్రమే కాదు, మన సమాజాన్నీ నిశ్శబ్దంగా దెబ్బ తీస్తున్నాయి. అనారోగ్యాలు పెరుగుతున్నాయి. జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. మార్గరెట్ మీడ్ చెప్పినట్లుగా పర్యావరణం నాశనం అయితే, సమాజం నిలబడదు అనే మాటలు నేటి పరిస్థితులకు పూర్తిగా సరిపోతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విజ్ఞానంతో విపత్కర పరిణామాలు ఆపలేమా?

*ఒక వైపు భూఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వలన అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశముంది. భవిష్యత్తులో చాలా నదులు అంతర్ధానం కావచ్చు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది. ఏదిఏమైనప్పటికీ పెరుగుతున్న విజ్ఞానం వలన కొత్తగా సమస్యలు ఉత్పన్నం కారాదు. మన పరిశోధనల గమ్యం మారాలి. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా జీవించే విధంగా మార్గాలు చూపాలి. పరిశుభ్రమైన నీరు అందరికీ అందాలి. అంతరిస్తున్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నూతన పరిశోధనల వలన ఏర్పడే విపత్కర పరిణామాలకు పరిష్కారం కనుగొనాలి.*



సుంకవల్లి సత్తిరాజు

ఎక్కడ చూసినా ఉరుకులు, పరుగులు కుటుంబ పోషణ కోసం పడరాని పాట్లు, ఆరోగ్య సంరక్షణ కోసం ఉదయాన్నే వ్యాయామాలు, పిల్లల చదువుల కోసం తంటాలు పడుతూ, లక్షల్లో ఫీజులు కడుతూ హైరానా పడుతూ, నిద్రలేని రాత్రులు గడుపుతూ,మానసిక రుగ్మతలకు గురవుతున్న సగటు జీవుల ఆర్థిక స్థితి గతులు మారకుండా సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ఏదో సాధించేశామని చెప్పుకోవడం కేవలం అతిశయోక్తి మాత్రమే కాగలదు. విజ్ఞానం పెరిగినా ఆర్థిక బాధలు ఆయుష్షును మింగేస్తున్నాయి. మానవ విజ్ఞానం గగనాన్ని తాకింది.పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని దగ్గర చేసింది. అయినా ఎక్కడో ఏదో వెలితి అసంతృప్తి కనిపిస్తున్నది. ఒకప్పటికీ, ఇప్పటికీ మానవ జీవితంలో ఎన్నో మార్పులు సంభవించాయి. మానవ జీవిత గమనంలోని మలుపులను, మార్పులను ఒక్కసారి అవలోకనం చేసుకోవడానికి చరిత్ర పుటలను వెనక్కి తిప్పి చూస్తే మనకే ఆశ్చర్యం కలుగకమానదు. మానవ పరిణామ క్రమం ఒక ఎత్తయితే, నాగరికత పెరిగిన తర్వాత మనిషి జీవన విధానంలో సంభవించిన పెను మార్పులు మరొక ఎత్తు. దీనికి కారణం మనిషి ఆలోచనలు, ఆ ఆలోచనలకు కార్యరూపమిచ్చి,ప్రయోగాత్మక పద్ధతిలో విశ్లేషించడం, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ప్రదర్శించడం.తాము ఊహించిన విషయాలు,ఆలోచనలు నిజమా? కాదా? అనే అంశంపై ప్రయోగాల ద్వారా నిర్ధారణకు రావడం విజ్ఞాన తృష్ణకు దారితీసింది. దీనినే క్లుప్తంగా "సైన్స్" అని చెప్పవచ్చు.ప్రపంచ గమనాన్ని మార్చిన సైన్స్ ప్రజా జీవితాలను ఎంతో సౌకర్యవంతంగా మలచింది. మన ఊహలకుఅందని అద్భుతాలను సృష్టించి, మనిషిని మరో లోకంవైపు మళ్ళించింది. అనాగరికంగా జీవించిన మనిషిని రాతియుగంనుండి ఆధునిక యుగం వైపు మళ్ళించింది. ఆహారం నుండి ఆహార్యం వరకు, నేల నుంచి నింగివరకు మానవుల ఆలోచనలు పెరిగేలా సైన్స్ దోహదం చేసింది. ఈ ప్రపంచంలో ప్రతీ జీవికి తెలివితేటలున్నాయి. పక్షులు తమ గూళ్లను కట్టుకోవడంలోని నేర్పరితనాన్ని గమనించాలి. సాలె గూడు మానవుల అంచనాలకందని ఒక అద్భుతమైన ఇంజనీరింగ్ ప్రక్రియ. ఆహారం కోసం, భద్రత కోసం వివిధ రకాల జీవులు ఎన్నో ప్రయత్నాలు చేస్తాయి. వాతావరణ మార్పులు తట్టుకోవడానికి అనేక జీవులు తమ శరీర ధర్మాలను తమకు అనుకూలంగా మార్చుకుంటాయి. ఊసర వెల్లులు తరచూ రంగులు మార్చుతూ తమ మనుగడను సాగిస్తాయి.వడ్రంగి పిట్ట మహా వృక్షాలకు సైతం రంధ్రాలను చేసి ఆశ్చర్యం కలిగిస్తాయి. పాములు, తేళ్ల విషాన్ని కలిగి తమను తాము రక్షించుకుంటాయి. ప్రకృతి విలయాలకు మహా సౌధాలు సైతం నేల కూలుతుంటే, చిరు చీమలు తాము నిర్మించుకున్న పుట్టల్లో వాతావరణ పరిస్థితులను అవలీలగా అధిగమించి జీవించడం గమనార్హం. ప్రతీ జీవి తమ మనుగడ కోసం పోరాటం చేస్తుంది. ఆహారంకోసం శ్రమిస్తుంది.ఆపద కాలంలో తమ తెలివితేటలను ప్రదర్శిస్తుంది. పశుపక్ష్యాదులు, క్రిమికీటకాదులు ఈ సమస్త సృష్టిలో ఒక భాగం. సమస్త సృష్టిని శాసించగల స్థితికి మానవుడుచేరుకున్నాడు. మానవ సామర్థ్యానికి ఆసక్తి, పట్టుదల తోడుకావడం వలన ఏదైనా సాధించగల మహోన్నత స్థితిని సాధించాడు. భూమ్యాకాశాల్లో దాగి ఉన్న రహస్యాలను చేధించి, పరిశోధనా ఫలితాలకు కార్యరూపమిచ్చి, తమ ఆవిష్కరణల ద్వారా ప్రజా జీవితాల్లో పెను సంచలనం సృష్టించిన శాస్త్రవేత్తలను ప్రస్తుతించవలసిందే. పూర్వకాలంలో కొన్ని ప్రపంచ దేశాలు పలు రకాల మహమ్మారులు తుడిచిపెట్టుకుపోయాయి. ఇలాంటి సంఘటనలు వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడానికి




దోహదం చేసాయి. మానవ రోగ నిరోధక వ్యవస్థను పటిష్ఠం చేయడంకోసం, అంటువ్యాధుల నుండి, మహమ్మారుల నుండి ప్రజలను కాపాడ గలిగే స్థాయిలో వైద్య శాస్త్రం పురోగతి సాధించింది.ఇటీవలి కాలంలో కోవిడ్ మహమ్మారికి ప్రపంచం సుమారు రెండు సంవత్సరాలు స్థంభించిపోయింది. మానవ విజ్ఞానం వలన ఈ మహమ్మారికి త్వరితగతిన వ్యాక్సిన్ కనిపెట్టడం జరిగింది. గతంలో మశూచి, ప్లేగు, కలరా వంటి మహమ్మారుల వలన కోట్లాది మంది ప్రజలు మృత్యువాతపడ్డారు. అప్పట్లో వైద్యశాస్త్రం అంతగాఅభివృద్ధి చెందలేదు. ఈ కారణంగానే ఇంతటి విధ్వంసం జరిగింది. ఎడ్వర్డ్ జెన్నర్ ప్రపంచంలో మొట్టమొదటి సారిగా వ్యాక్సిన్‌ను కనిపెట్టి మశూచికి అడ్డుకట్ట వేసాడు. తర్వాత కాలంలో అనేక వ్యాధులకు అనేక వ్యాక్సిన్‌లు అందుబాటులోకివచ్చి, మరణాల సంఖ్యను తగ్గించాయి.అయితే ఇంతటి శక్తి సామర్థ్యాలు ఇతర జీవరాశులకు లేకపోవడం వలన కేవలం పరిస్థితుల కనుగుణంగా తమను తాము కాపాడుకోవడం జరుగుతున్నది. పరిస్థితులకు అనుగుణంగా పరివర్తన చెందని పలు జీవరాశులు వాతావరణ మార్పులకు,కాలుష్యానికి తట్టుకోలేక అంతర్ధానమైపోతున్నాయి. ఎన్నో జీవరాశులు అంతరించిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ విశాలమైన భూభాగంపై మానవాళి భాగస్వామ్యంకేవలం 0.01 శాతం మాత్రమే. భూతలంపై ఇంత స్వల్ప శాతం గల మానవుడు 99శాతం జీవరాశులను శాసించడం,కేవలం మానవ దయా దాక్షిణ్యాల మీద పలు జీవరాశుల మనుగడ ఆధారపడి ఉండడం పెరిగిన మానవాధిక్యతకు పరాకాష్ఠగా చెప్పవచ్చు.

మానవ విజ్ఞానం పెరగడం, టెక్నాలజీ శరవేగంగా మానవ జీవితాల్లో ప్రవేశించడం వలన అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన మాట వాస్తవం. సముద్రాల లోతుల్లో, భూగర్భంలో, అంతరిక్షంలో శాస్త్రవేత్తలు నిరంతరంపరిశోధనలు చేస్తున్నారు. నీటికి అడ్డుకట్ట వేసి ప్రాజెక్టులను నిర్మించడం, పెరిగిన జనాభాకు ఆహారం కోసం వ్యవసాయంలో అధిక దిగుబడుల కోసం రసాయనిక ఎరువులు వినియోగించడం, జన్యుశాస్త్రాలు అధిక దిగుబడులిచ్చే నూతనవ్యవసాయవంగడాల సృష్టికి వినియోగించడం ఇలా ఒకటేమిటి, అనేక రంగాల్లో మానవ మేథస్సు ప్రపంచ గమనాన్ని సమూలంగా మార్చడం జరిగింది. ఇక అంతరిక్షంలో అనేక అద్భుతాలను సృష్టిస్తున్నారు. ఇతర గ్రహాలపైన పరిశోధనలు చేస్తున్నారు. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై రెండు ధపాలు కాలుమోపాడు. అమెరికా జెండాను నెలవంకపై నెలకొల్పాడు.అయితే పంచ భూతాలను సైతం తమ అధీనంలోకి తెచ్చుకోవాలని ఆశిస్తున్న శాస్త్ర విజ్ఞానం మరణాన్ని జయించడంలో మాత్రం వైఫల్యం చెందింది. వార్ధక్యాన్ని నిలువరించి, వయసును తగ్గించడానికి "ఏజ్ రివర్సింగ్" పేరిట పరిశోధనలు జరుగుతున్నాయి. శాస్త్ర పరిశోధనల విషయంలో కూడా ఇకపై సంయమనం పాటించాలి. పెరిగిన విజ్ఞానం వలన సమస్యలు తలెత్తకుండాచూడాలి. ఒక వైపుసైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా, మరోవైపు ప్రజాజీవితం సాఫీగా సాగడం లేదు. చాలా దేశాలు పేదరికంతో అలమటిస్తున్నాయి. తినడానికి తిండి, ఉండడానికి గూడు, త్రాగడానికి సరైన నీరు దొరక్క అత్యంత దుర్భర జీవితం గడుపుతున్న అభాగ్యుల ఆర్తనాదాలు శూన్యంలో కలిసిపోతున్నాయి. విద్య,వైద్య సదుపాయాలు లేక ప్రపంచంలో చాలామంది ప్రజలు మిగిలిన ప్రపంచంతో పోటీపడలేక దైన్యంగా, భారంగా జీవితాలను నెట్టుకొస్తున్నారు. పేదరికంలో మగ్గిపోతున్న దేశాల సంగతి ఈ విధంగా ఉంటే, అభివృద్ధి చెందిన,అభివృద్ధి సాధించిన దేశాల పరిస్థితి మరో విధంగా ఉంది. పెరిగిన కాలుష్యం మనం పీల్చేగాలిని విషతుల్యం చేస్తున్నది. మనం భుజించే ఆహారం రసాయనాలతో నింపబడి ఉంటున్నది. ఒక వైపు భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వలన అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశ ముంది. భవిష్యత్తులో చాలా నదులు అంతర్ధానం కావచ్చు.పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది. ఏది ఏమైన ప్పటికీ పెరుగుతున్న విజ్ఞానం వలన కొత్తగా సమస్యలు ఉత్పన్నం కారాదు. మన పరిశోధనల గమ్యం మారాలి. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా జీవించే విధంగా మార్గాలు చూపాలి. పరిశుభ్రమైన నీరు అందరికీ అందాలి. అంతరి స్తున్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నూతన పరిశోధనల వలన ఏర్పడే విపత్కర పరిణామాలకు పరిష్కారం కనుగొనాలి. ●

# ముగిసిన సర్పంచ్ ఎన్నికలు.. మిగిలిన అప్పులు

పులి రాజు

గ్రామాలే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం. గత సర్పంచులకు వారు చేసిన పనులకు బిల్లులు రాక ఉన్న ఆస్తుల అమ్ముకొని అప్పులు కట్టిన సర్పంచులు ఉన్నారు. అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్‌లను చూసాం. అయినా సరే సర్పంచ్ పదవులకు ఇంత తీవ్రమైన పోటీ ఎందుకు? సుమారు రెండు సంవత్సరాల క్రితం జరగాల్సిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈ డిసెంబర్ నెలలో 11,14,17 వ తేదీలలో మూడు దఫాలుగా 12,728 గ్రామ పంచాయతీలగాను 1205 గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా మిగిలిన 11,523 ఎన్నికలు నిర్వహించుకొని గ్రామాభివృద్ధి కోసం గ్రామ ప్రథమ పౌరులను సర్పంచులను ఓటు ద్వారా (ధన స్వామ్యబద్ధంగా) ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నుండి ఎన్నికలుపూర్తయ్యే వరకు గ్రామాలలో ఓటర్లకు పండగ వాతావరణం అభ్యర్థులకు యుద్ధ వాతావరణాన్ని తలపించింది. కానీ ఈ సంవత్సరం సర్పంచుల ఎన్నికలు హామీలు ఇవ్వడంలో, ప్రచారంలోనూ, మద్యం, డబ్బులు పంచడంలోను ఎమ్మెల్యేఎన్నికలను మరిపించే విధంగా మద్యం, డబ్బు,వరదలై పారిందనడంలో అతిశయోక్తి లేదు. కుల, మతాలు, ఈ సంవత్సరం కొత్తగా ఓటర్ల కాళ్లు మొక్కడాలు కూడా అభ్యర్థుల గెలుపు, ఓటములలో కీలకపాత్ర పోషించాయి. కొంతమంది అభ్యర్థులు వారి వారి ఎన్నికల గుర్తులు ఉన్న వస్తువులను తెచ్చి ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకున్నారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వారి స్థాయికి మించి హామీలు ఇచ్చి, స్థాయికి మించిన అప్పులు చేసుకుని గెలిచిన వారికి ఓడిపోయిన వారు ఇద్దరికీ అప్పులు ఎలా తీర్చాలి అనే సందిగ్ధంలో ఉన్నారు? గతంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులను ఆ గ్రామప్రజల అవసరాలు తీర్చే విధంగా ఉన్నాడా? లేడా? అని తాయిలాలతో సంబంధం లేకుండా సర్పంచ్‌గా ఎన్నుకునేవారు. అప్పటి అభ్యర్థులు కూడా ఇప్పటంతా ఖర్చు పెట్టేవారు కాదు. అప్పుడు నిరక్షరాస్య ఓటర్లు మానవ సంబంధాల మూలంగా బంధాలకు,






బంధుత్వాలకు ఎక్కువగా విలువనిచ్చి ఓటుకు నోటు అడిగే వారు కాదు. కానీ ఇప్పుడు దానికి భిన్నంగా ఎక్కువ శాతం ఓటర్లు నాకేమిస్తావు? అని ప్రత్యక్షంగా ఎన్నికలలో నిలబడ్డ అభ్యర్థులను ప్రశ్నించిన సందర్భాలు చూశాం. ఓటర్లకు కూడా గ్రామ అభివృద్ధికి సంబంధం లేదు. కేవలం అభ్యర్థి ప్రత్యక్షంగా నాకేమీ ఇస్తాడు అని చూడడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు! ఇప్పుడు 70 మంది ఓటర్లు చదువుకున్న వారే, అయినా సరే నాకేమిస్తావు అనడం ఊరు అభివృద్ధి కంటే నాకు ఏమి వస్తుంది అనుకున్న ఓటర్ల నాడిని తెలుసుకున్న అభ్యర్థులు కూడా వారిస్థాయికి మించి ఖర్చుపెట్టి, ఉన్న ఆస్తులు పోయి చాలామంది అభ్యర్థులు తమ పొలాలను, ప్లాట్లను, ఇండ్లను, బంగారం, కుదువపెట్టి అప్పులు తీసుకున్నారు. మరికొందరు ఆస్తులను వడ్డికి పావు షేరు లెక్కన అమ్మి డబ్బులు తీసుకున్నారు. ఇంకొంతమంది తనకు పుట్టిన దగ్గరల్లా 5, 6 రూపాయల మిత్తిచొప్పున అప్పులు తెచ్చారు. ఒక్కొక్క ఓటుకు 500నుండి 2000 రూపాయలు ఇచ్చి ఓట్లు కొన్నట్లు ప్రత్యక్షంగా ఓటర్లు చెబుతున్నారు. రిజర్వేషన్లు రావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జర్నల్ అభ్యర్థుల సైతం ఖర్చుకు వెనుకాడ లేదు. ఒక్కొక్క అభ్యర్థి సుమారు 20లక్షల నుండి 80లక్షలకు పైగా ఖర్చుపెట్టినట్లు అంచనా! కొంతమంది ఓడిపోయిన అభ్యర్థులు మళ్లీ ఓటర్ల దగ్గర తిరిగి డబ్బులు అడుక్కుంటున్నా పరిస్థితులను మనం చూస్తున్నాం. ఓడిపోయిన అభ్యర్థుల పరిస్థితే కాదు, లక్షలు పెట్టి గెలిచిన సర్పంచ్‌ల పరిస్థితి కూడా దయనియంగానే తయారైంది. లక్షలు పెట్టి గెలిచాం, ఎన్నోహామీలు ఇచ్చాం, ఈ అప్పులు ఎలా తీర్చాలో! హామీలు ఎలా నెరవేర్చాలో! అని ఆలోచనతో చాలామంది గెలిచిన సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు. ఏదేమైనా ఈ పంచాయతీ ఎన్నికలు చాలా కుటుంబాలను ఆర్థికంగా, అప్పులపాలు, మానసికంగా, బంధుపరంగా కూడా కోలుకోలేకుండా చేశాయని చెప్పవచ్చు. ఈ ఎన్నికలతో చాలామంది యువత మద్యం తాగడం నేర్చుకున్నారు.ఇప్పుడు ఎన్నికలంటేనే డబ్బు,మద్యం పంపకాలే ఎన్నికల నిర్వచనంగా మారింది. కానీ చాలా మంది సామాజిక కార్యకర్తలు నీతి నిజాయితీగా పనిచేస్తామని ఈ ఎన్నికల్లో నిలబడ్డ యువకులకు కనీసం డిపాజిట్లు కూడా రాలేదు. గత ఎన్నికలకు ఈఎన్నికలకు ఎన్నికలనిర్వచనమే మారిందనడంలో అతిశయోక్తి లేదు. నేటి యువత భవిష్యత్తులో ఎన్నికలు మంచి వాతావరణాన్ని సృష్టించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికకాబడి స్థానిక అవసరాలు తీర్చే విధంగా డబ్బు,మద్యం కాకుండా మంచి మనసులనునాయకులుగా ఎన్నుకుంటే మంచి సమాజం ఏర్పడుతుంది. ●

# ఎస్టీల గుర్తింపునకు లోకూర్ కమిటీ ఏం చెప్పింది?

గుమ్మడి లక్ష్మీనారాయణ

గిరిజన హక్కుల సాధనలో, ఆదివాసీ గిరిజనుల గుర్తింపులో నేటికీ కీలకంగా నిలుస్తున్న శాస్త్రీయ ప్రమాణాలను ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగల గుర్తింపు, విలీనం వంటి అంశాలు పరిష్కారం దొరకని దీర్ఘకాలిక సమస్యగా మారాయి. రాజ్యాంగంలోని 5,6 గిరిజన షెడ్యూళ్లలో పొందుపరిచిన ఆదిమ గిరిజన తెగల హక్కులకు నిజమైన లబ్ధిదారులు ఆదివాసీలు ఇంకా న్యాయం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో, సర్వోన్నత న్యాయస్థానం ఈవిషయంలో స్పష్టమైన చొరవ చూపకపోతే అంతర్జాతీయ న్యాయస్థానాల దారి వెతకాల్సిన పరిస్థితి వస్తుందా?అనే సందిగ్ధత ఆదివాసీ సమాజంలో నెలకొంది. ఇలాంటి సమయంలో ఎస్టీ గుర్తింపుకు సంబంధించిన చారిత్రకమైన, శాస్త్రీయమైన మార్గదర్శకత్వం అందించిన జస్టిస్ లోకూర్ కమిటీ ప్రాధాన్యతను పునః పరిశీలించాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో షెడ్యూల్డ్ తెగల గుర్తింపు విషయంలో స్పష్టత లేకపోవడం ఒక ప్రధాన సమస్యగా కొనసాగింది. ఈ పరిస్థితుల్లో, 1965, జూన్ 1న అప్పటి ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నాయకత్వంలో భారత ప్రభుత్వం గిరిజన తెగల జీవన విధానం, సామాజిక స్థితి, రిజర్వేషన్లపై సమగ్ర అధ్యయనం కోసం జస్టిస్ భీమ్ జీ నారాయణరావ్ లోకూర్(బి.ఎన్.లోకూర్) అధ్యక్షతన ఒక సలహా కమిటీని నియమించింది. ఎస్టీ గుర్తింపుకు అవసరమైన ప్రమాణాలను శాస్త్రీయంగా, స్పష్టంగా ప్రతిపాదించిన మొదటి కమిటీగా లోకూర్ కమిటీ చరిత్రలో నిలిచింది. లోకూర్ కమిటీ ప్రకారం, ఏదైనా సమాజాన్ని షెడ్యూల్డ్ ట్రైబ్‌గా గుర్తించాలంటే ఒక్క లక్షణం సరిపోదు. కింది నాలుగు ప్రమాణాల్లో ఎక్కువ భాగం ఆ సమాజానికి వర్తించాలి. సాంప్రదాయబద్ధ జీవన విధానం, వేట, ఆహార సేకరణ, చేతిపనులు వంటి పాత తరాల వృత్తులు, ఆధునికీకరణ తక్కువగా ఉండటం వంటి లక్షణాలు కనిపించాలి. మిగతా సమాజాలకు భిన్నమైన సంస్కృతి,సంప్రదాయాలు, ప్రత్యేక భాష లేదా మాండలికం,ప్రత్యేక ఆచారాలు ఉండాలి. ఈ ప్రత్యేకతే ఆ సమాజాన్ని వేరుగా గుర్తించే ప్రధాన లక్షణం. అడవులు, కొండ ప్రాంతాలు, అభివృద్ధికి



దూరంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లో నివాసం ఉండటం, ప్రధాన సమాజంతో పరి మిత సంబంధాలు కలిగి ఉండటం. సామాజికంగా, ఆర్థికం గా, విద్యాపరంగా తీవ్రమైన వెనుకబాటుతనం ఉండటం. జీవన పరిస్థితులు, అవకాశాల లేమి ద్వారా ఇది స్పష్టంగా కనిపించాలి. ఏదైనా కులం లేదా తెగను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియ పలు దశలుగా సాగుతుంది. మొదట రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేస్తుంది. అనంతరం గిరిజన వ్యవహా రాల మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో పరిశోధనలు, సర్వేలు, సామాజిక అధ్యయనాలు నిర్వహిస్తారు. రిజర్వేషన్ వల్ల కలిగే ప్రభావాలను విశ్లేషించిన తరువాతే పార్లమెంట్ చట్టం ద్వారా ఎస్టీ జాబితాలో చేర్పుజరుగుతుంది. లోకూర్ కమిటీ 800కు పైగా గిరిజన, సామాజిక సమూహాల చారిత్రక, సామాజిక, విద్యా,ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసితీవ్రమైన వెనుకబాటుతనాన్ని ప్రధాన ప్రమాణంగా తీసుకుంది. 1955లో అస్పృశ్యత నిషేధం తరువాత, ఎస్సీ హోదాకు అస్పృశ్యత వల్ల ఏర్పడిన వెనుకబాటుతనమే ఆధారమని కమిటీ స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి పథకాలు డినోటిఫైడ్ నోమాడిక్ తెగలకు సరిపోవడం లేదని గుర్తించి, వారిని వేర్వేరు సమూహాలుగా గుర్తించి ప్రత్యేక పథకాలు అవసరమని సూచించింది. స్వాతంత్ర్యం తరువాత ఐదేళ్ల ప్రణాళికలు ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికి దోహదపడ్డాయని, అందువల్ల కొత్తగా మరిన్ని సమూహాలకు ప్రత్యేకహోదా అవసరం లేదని అభిప్రాయపడింది. కొన్నిసమూహాలను ఎస్సీ, ఎస్టీ జాబితాల నుంచి తొలగించినా, వారి ప్రయోజ నాలను దశలవారీగా ఉపసంహరించాలని, అలాగే గుజ్జర్లు, గడ్డీలు, బంజారాలు వంటి సమూహాలకు ఓబీసీల కంటే ఎక్కువ ప్రత్యేకసహాయం అవసరమని కమిటీ స్పష్టం చేసింది. మొత్తంగా చెప్పాలంటే,ఎస్టీ గుర్తింపుకు లోకూర్ కమిటీ సూచించిన నాలుగు ప్రమాణాలు నేటికీమార్గదర్శకంగా నిలుస్తున్నాయి.షెడ్యూల్డ్ తెగలగుర్తింపు విషయంలో శాస్త్రీయత,సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధతకు బలమైన రూపురేఖను అందించిన ఈ కమిటీ నివేదికను 1967లో ప్రభుత్వానికి సమర్పించింది. అయినప్పటికీ కమిటీకి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1976, 2003లో కొన్ని కులాలు గిరిజన తెగలలో ఎలావిలీనమైనాయో అంతుబట్టడం లేదు. ●

ong-5_ong-5.qxd 12/26/2025 1:04 AM Page 1



ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

ఒంగోలు, డిసెంబర్ 25 ప్రభాతవార్త



జిల్లావ్యాప్తంగా గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థనా మందిరాలను సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఇంటి వద్ద క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసి భక్తి ప్రవర్తలతో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ వద్ద ఉన్న చర్చి యందు క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్



సంబరాలు జరుపుకున్నారు. ఫాదర్లు వారి సందేశంలో కరుణ ప్రేమ ధాతత్వం త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు మానవాళి సత్య పదం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని తెలిపారు. క్రిస్టియన్‌లు భారీ సంఖ్యలో పాల్గొని దేవుని సందేశాన్ని ఆలకించి, ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుకున్నారు.

## ఎమ్మెల్యే నివాసంలో క్రిస్‌మస్ వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ అంకారావు
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దానం సతీమణి సరోజినీచే క్రిస్టమస్ కేక్ కటింగ్ వేడుకలు

సంతనూతలపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త



ఒంగోలులోని సంతనూతల పాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ గృహమునందు గురువారం సాయంత్రం సంతనూతలపాడు మాజీ సర్పంచ్, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలలో భాగంగా పాస్టర్ అబ్రహం కుమారుడు పాస్టర్ జాన్ బాబుచే ప్రార్థన లు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి అంకారావు క్రిస్టమస్ లో భాగంగా ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే విజయ్ కుమార్ తల్లి, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారి దానం సతీమణి వృద్ధురాలు బి. హెచ్. కె. సరోజిని కట్ చేశారు. మాజీ సర్పంచి అంకారావు ఎమ్మెల్యే విజయ్ కుమార్, వారి కుటుంబ సభ్యులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ కుమార్‌తో పాటు వారి సోదరులు ఐ.ఆర్.ఎస్. అధికారి కిషోర్., ఎన్నారై సునీల్, పారిశ్రామికవేత్త అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల శ్రీశైలం ఘాట్ రోడ్లో ఆ మలుపులు ప్రమాదానికి పిలుపులు

- వాహనదారులు జరభద్రం

పెద్దదోర్నాల, ప్రభాతవార్త

దోర్నాల– శ్రీశైలం ఘాట్ రోడ్లో ఆ మలుపులు, లోతైన లోయలు వాహనదారులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా అడవి ప్రాంతం నుంచి సాగుతున్న ఈ మార్గంలో అనేక చోట్ల ఏగుడుదిగుడు ఎగమోరలు, వరుస మలుపులు, దశాబ్దాల క్రితం మ్యానువల్ తో తవ్విన కొండలలో మార్జిన్ ఎక్కువ లేని హదారి, లోయలకు సరైన రక్షణ గోడలు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉంటున్నాయి. ఈ మార్గంలో జరుగుతున్న




ప్రమాదాలు ప్రాణ నష్టానికి దారితీస్తుండడంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో జారే రహదారి, పొగ మంచు కారణంగా దృశ్య మానం తగ్గిపోవడం వాహనదారులకు మరింత ప్రమాదకరంగా మారుతుంది. అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం కూడా ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతున్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా భారీ వాహనాలు మలుపుల వద్ద నియంత్రణ కోల్పోతే లోయల్లో పడే ప్రమాదం ఉందని వారు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వేగ నియంత్రణ పాటించడం, మలుపుల వద్ద హారన్ వినియోగించడం, రాత్రి వేళలో హెడ్‌లైట్లు సరిగా వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు. అదే విధంగా ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, క్రాస్ బ్యారియర్లు ఏర్పాటు చేయాలని, రహదారి మార్జిన్ల వెడల్పు పెంచి భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అప్పటి వరకు వాహనదారులు జరభద్రం పాటిస్తూ ప్రయాణం చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేస్తున్నారు.

## అనుమతులు లేకుండానే కొండలు తవ్వకాలు

- టిప్పర్లతో కొండ గ్రావెల్ రవాణా - పర్యావరణానికి తీవ్ర ముప్పు

పెద్దదోర్నాల, ప్రభాతవార్త

పెద్దదోర్నాల మండలం ఎడవల్లి సమీప బలిజపల్లి కొండను అనుమతులు లేకుండానే టిప్పర్లతో గ్రావెల్ రవాణా చేస్తున్నారు. కొండలను యధేచ్చగా తవ్వడంతో పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుంది. కొండ ప్రదేశానికి మైనింగ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదని తెలిసిన గ్రావెల్ మాత్రం తవ్వి తరలిస్తున్నారు. తవ్వకాలకు అనుమతి లేకుండా రవాణాకు ఎలా అనుమతిస్తారని ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. టిప్పర్లు , ట్రాక్టర్లు మాత్రం గ్రావెల్ తోలుకున్నందుకు మైనింగ్ శాఖ అనుమతి పొందుకున్నామని, మైనింగ్ శాఖ నుండి అనుమతి పొందిన ప్రైవేటు సంస్థ, మైనింగ్ శాఖ పంపించిన సిబ్బంది మార్గమధ్యంలో టిప్పర్లను ఆపి కాంపౌండ్ వసూళ్లు చేస్తున్నారని రవాణా వాహన చోదకులు చెబుతున్నారు. కొండలు తవ్వడం వలన భూగర్భ జలాలు తగ్గిపోవడం, నేల కుంగి పోవడం, వర్షాకాలంలో కొండ చరియలు విరిగిపడటం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. జేసీబీ తవ్విన గుంతలలో వర్షపు నీరు చేరి గతంలో పిల్లలు ఈతకెళ్లి మరణించిన సంఘటనలు కూడా లేకపోలేదు. సంబంధిత అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహారిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి, తవ్వకానికి రవాణాకు రెండింటికి అనుమతి మైనింగ్ శాఖ నుండి స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మైనింగ్ శాఖ ఏడీఏని వివరణ కోరగా గ్రావెల్ తోలుకోవడానికి ఓ ప్రైవేటు సంస్థ అనుమతులు పొందాయని, కొండను తవ్విన ప్రదేశం అనుమతి ఉందో లేదో విచారణ చేస్తామని తెలిపారు.



## కొండేపి మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కొండపి, ప్రభాతవార్త



క్రిస్టమస్ సందర్భంగా కొండేపి మండలంలో లోకరక్షకుని జన్మదిన వేడుకలు క్రైస్తవ సోదరులు ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండలంలోని క్రైస్తవ ఆలయాల్లో భక్తులు కరుణామయుని నామంతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థనను నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న చర్చిలను ముందు రోజు నుండే క్రిస్టమస్ పురస్కరించుకొని చర్చలను విద్యుత్ దీపాలతో అలంకరించుకున్నారు. ఉదయం నుండే ఆలయాల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు ఆలయాలు భక్తులతో పికిరిసిపోయాయి.

# పనిహక్కును కాలరాసిన బిల్లు

ఒంగోలు, ప్రభాతవార్త

కరోనా కాలంలో పరిశ్రమలు, రవాణా మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైనప్పుడు కేవలం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మాత్రమే గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెట్టింది. అలాంటి చట్టాన్ని రద్దు పరిచి'వీబీజీ రామ్ జీ' బిల్లును ఆమోదించడం ప్రజలు జీవించే హక్కును కాలరాయడమే. 2005 నాటి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు పరిచి ఆ స్థానంలో తెచ్చిన 2025 వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గర్ అండ్ అచివిక మిషన్(గ్రామీణ్) వీబీజీరామ్‌జీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. ఈ బిల్లుపై ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పులకు అనుగుణంగా రెండు దశాబ్దాల క్రితం తెచ్చిన పాత చట్టం స్థానంలో సరికొత్త ఆదర్శాలు, లక్ష్యాలతో ఈ కొత్త చట్టాన్ని తెస్తున్నామని ఎన్డీఏ ప్రభుత్వం చెప్తుంది. పాత దాని కంటే ఇది అత్యంత పారదర్శకమైనదని గ్రామీణ పేదలకు మరిన్ని ఎక్కువ పని దినాలు కల్పించడమే కాకుండా తాగు, సాగు నీరు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం దక్కుతుందని మోదీ ప్రభుత్వం చెప్తుంది. కానీ అసలు ఈ చట్టాన్ని ఎందుకు మార్చాల్సి వచ్చింది. నూటికి 60 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడిన దేశం మనది. నూటికి 70 శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువున ఉన్నట్లు అనేక లెక్కలు చెప్తున్నాయి. మన లాంటి దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి వంద రోజులు హక్కుగా పని కల్పించిన చట్టం పాతది. ఈ చట్టం భాగా అమలు జరిగిన చోట పేదల కొనుగోలు శక్తి పెరిగింది. వలసలు తగ్గాయి. సంపన్నులతో పేదలు బేరమాడే శక్తి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రంలో సుమారు 25 లక్షల ఎకరాల సన్న చిన్న కారు రైతుల భూములు అభివృద్ధి కావడమే కాకుండా పంట కాలువలు, చెరువుల పూడికలు తీయడం వల్ల భూగర్భ జలాలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వమే ప్రకటించింది.

అంతే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు వచ్చినప్పుడు మన లాంటి దేశంలో వాటిని తట్టుకొని నిలబడడానికి గ్రామీణ ఉపాధి హామీ చట్టం తోడ్పడింది. రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కూలీలకు ఆర్థికస్థైర్యాన్ని ఆర్థిక స్వావలంబనను భూస్వామ్య బంధనాల నుంచి స్వాతంత్ర్యాన్ని కల్పిస్తూ గ్రామీణ, ఆర్థిక సామాజిక ముఖ చిత్రాన్ని ఎటువంటి బాధ్యతలు లేని పరిమిత బడ్జెట్ పథకంగా మార్చేశారు. ఇప్పటి వరకు పని కల్పించే బాధ్యత



గ్రామ సభల ద్వారా రాష్ట్రాలకు ఉండేది. అన్ని అధికారాలను ఇకపై కేంద్రమే లాగేసుకుంటుంది. ఎంజీనరేగా ప్రకారం ఏ గ్రామంలోనైనా నిరుపేదలు, రైతులు, చేతి వృత్తిదారులు పని కావాలని అడిగితే 15 రోజుల లోపుల వారికి పని కల్పించాల్సి న బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉండేది. కానీ కొత్త బిల్లు సెక్షన్ 5 '1'ప్రకారం ఎక్కడ పని కల్పించాలో కేంద్ర ప్రభుత్వం నోటీఫై చేసిన గ్రామీణ ప్రాంతాల్లో మాత్రమే కల్పిస్తారు. అంటే కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాంతాన్ని నోటిఫై చేయలేదో ఆ ప్రాంత ప్రజలకు హక్కు ఉండదు.

పాత చట్టంలో డిమాండ్ చేసిన 15 రోజుల లోపు పని కల్పించాల్సి ఉంటుంది. అలా కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. కార్మికులకు ఇచ్చే వేతనాల్లో 100శాతం నిధులు కేంద్ర ప్రభుత్వానివే. కాని కొత్త బిల్లు సెక్షన్ 4(5) ప్రకారం కేంద్ర ప్రభుత్వం కార్మికుల పని డిమాండ్‌ను బట్టి నిధులు కాకుండా రాష్ట్రాల వారికి నిధులు కేటాయిస్తుంది. పాత చట్టం ప్రకారం కార్మిక వేతనాలకు వంద శాతం మెటీరియల్‌కు 75శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. అంటే 90:10 నిష్పత్తిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. కొత్త బిల్లు ప్రకారం ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు 90:10 ఇతర రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో భరించాలి. 2020-2021 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి లక్ష పది వేల కోట్లు కేటాయించింది. ఆనాడు కేంద్రం 99వేల కోట్లు భరిస్తే రాష్ట్రాలు 11వేల కోట్లు మాత్రమే భరించాయి. కానీ ఈ బిల్లు ప్రకారం 44వేల కోట్లు భరించాలి. దీని వల్ల రాష్ట్రాలకు భారం పడుతుంది. పేద, వలస కార్మికులు ఎక్కువ ఉన్న రాష్ట్రాలు నష్టపోతాయి. నిధుల భారం పెరిగితే రాష్ట్రాలు కార్మికుల డిమాండ్‌ను నమోదు చేయకుండా తప్పించుకునే ప్రమాదం ఉంది. లక్షల కోట్లు అప్పులు తెచ్చి రోజువారి పబ్బం గడుపుతున్న ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రం నిధులు లేవనే పేరుతో చట్టానికే మంగళం పాడే ప్రమాదం ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 221 ప్రకారం జీవించే హక్కులో భాగంగా పాత చట్టం పని హక్కులు కల్పించింది. కానీ ఈ బిల్లు ఆ హక్కును నిరాకరిస్తుంది. పేదరికం, నిరుద్యోగం విస్తరిస్తున్న ఈ తరుణంలో ఈ బిల్లు గ్రామీణ నిరుద్యోగాన్ని మరింతగా పెంచి వెట్టిచాకిరి వైపు నడిపిస్తుంది. ఈ కొత్తబిల్లు సామాజిక, పురోగమనానికి కాకుండా భూస్వామ్య సంస్కృతికి జీవం పోస్తుంది. కోట్లాది మంది పొట్టకొట్టే ఇలాంటి బిల్లుకు కూటమి ఎంపీలు మద్దతు ఇవ్వడం శోచనీయం.

# హరిహర క్షేత్రంలో ధనుర్మాస వ్రత వేడుకలు

- తిరుప్పావడ సేవలో మావులేటి శివరామ్ దంపతులు. విశేష పూజలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు దంపతులు,శిద్దా సుధీర్ కుమార్

చీమకుర్తి, డిసెంబర్ 25, ప్రభాతవార్త



ధనుర్మాసం సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో గురువారం తిరుప్పావడ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. శాశ్వత కైంకర్య పోషకులుగా జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ మావులేటి శివ రామ్ దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా గోదా సమేత రంగనా స్వామి వారికి 51 కేజీలతో పులిహోర, 616 మినప గారెలు, డ్రైఫ్రూట్స్ పుష్పమాలికలికతో సాక్షాత్తు తిరుమల "శ్రీవేంకటేశ్వర స్వామి" వారి "రూపము"ను అలంకరణగా తయారు చేసి "శ్రీ హరిహరక్షేత్రం, శ్రీవారి మహామండపం" నందు "స్వామి వారి దర్శనం భక్తులను మంత్ర ముగ్దుల్ని చేసింది.స్వామి వారికి శివరామ్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రాతఃకాలంలో స్వామి వారికి తిరుప్పళాండు,తిరుప్పల్లెలుచి,తురుప్పావై పారాయణము, ప్రధమ ఆరాధన,అర్చన,విశ్వక్షేనా ఆరాధన,



నైవేద్యం, హారతి,శాత్తు మొరై పద వ పాశురం సమర్పణ భక్తులచే సామూహిక విష్ణు సహస్ర పారాయణము ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మి పద్మ వతి,శిద్దా సుధీర్ కుమార్ ఆలయంలో వేంచేసి ఉన్న మూల విరాట్టులకు విశేష పూజాలు నిర్వహించారు. అనంతరం శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఆలయ అర్చకులు వెంకట హరి కుమారాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.ఉభయ దాతలు మావులేటి శివ రామ్, శ్రీమతి నీలిమ పద్మిని దంపతులు భక్తులకు అల్పాహారం,తీ ర్ద ప్రసాదాలు ఏర్పాటు చేశారు.ఈ శిద్దా కుటుంబ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్‌లో ఏం జరుగుతుంది...?

- జిల్లా అంతటా సిండికేట్ మయం

ఒంగోలు, ప్రభాతవార్త

కూటమి నేతృత్వంలోని మద్యం సిండికేట్ భరితెగిస్తుందా.., ఎక్సైజ్ అధికారులను శాసించే స్థాయికి చేరిందా.., ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు చేపడుతుందా, నియంత్రించాల్సి న శాఖకు మామూళ్లు ముట్టచెప్పి మిన్నకుండేలా చేస్తున్నారా, ప్రతి దుకాణం నుంచి ఇంత ఇవ్వాలని ఎక్సైజ్ అధికారులు ప్రతిపాదించినట్లు సిండికేట్ సభ్యులు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారా, దీనిపై ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడం ఆరోపణలకు బలం చేకూరుస్తుందా అంటే అవుననే సమాధానం జిల్లా ప్రజల నుంచి వస్తుంది. ప్రకాశం జిల్లాలో మద్యం సిండికేట్ వ్యవహార శైలి చర్చనీయాంశంగా మారింది. మద్యం విక్రయాల్లో అడ్డగోలు దందాకు తెరితీసింది. ఎమ్మార్పీ కంటే ఒక క్వాటర్‌పై పది రూపాయలు వేసుకుని విక్రయించి లక్షలు గడిస్తుంది. వాటిని కట్టడి చేయాల్సి న ఎక్సైజ్ శాఖ మాత్రం మిన్నకుండిపోవడం వెనుక మతలబు దాగుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి నెల మద్యం షాపుల వద్ద మామూళ్లు దండుకుని చూసిచూడ నట్లు వ్యవహారిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. మద్యం షాపుల ఆధ్వర్యంలో బెల్లు షాపులు నిర్వహిస్తే ఆ షాపు రద్దు చేస్తామని సీఎం చంద్రబాబునాయుడే ప్రకటించారు. ప్రతి షాపు పరిధిలో 30కి పైగా బెల్టు షాపులు నడుస్తు న్నాయి. ఇది తెలిసిన ఎక్సైజ్ అధికారులు ఒక్క షాపుపై కూడా దాడులు చేసిన దాఖలాలు లేవు. అడిగేవారు లేడు, అడ్డు చెప్పే వాళ్లు లేకపోవడంతో మద్యం సిండికేట్ ఇష్టసారంగా రెచ్చిపో తుంది. సింహభాగం మద్యం షాపులు దక్కించుకున్న కూటమి నేతల నేతృత్వంలోని సిండికేట్ దనార్జనే ధ్యేయంగా విక్రయాలు

చేపడుతుంది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ఎక్కడ చూసిన మద్యం అందుబాటులోకితీసుకువచ్చారు. ఒక్కో మద్యం దుకాణానికి అనుబంధంగా కనీసం పదికి పైగా బెల్టు షాపులు ఏర్పాటు చేశారు. పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా బెల్టు షాపులు ప్రారంభించేశారు. బడ్డి కొట్లు, పాన్ షాపులు, కూల్ డ్రింక్ షాపులు వద్ద యధేచ్చగా విక్రయిస్తున్నారు. వన్ షాపుల నుంచి ఎమ్మార్పీ ధరకు కొనుగోలు చేస్తున్న బెల్టు వ్యాపారులు



బాటిల్‌పై రూ.10 నుంచి రూ.30 వరకు అదనంగా వసూళ్ల చేస్తున్నారు. మరో అడుగు ముందుకేసి ఫోన్ కొడితే చాలు మద్యం ఇంటి వద్దకు చేరుస్తున్నారు. బెల్టు షాపుల వ్యవహారం ఇటీవల సామాజిక మాధ్యమాలు, పత్రికల్లో వైరల్‌గా మారడంతో తూతూ మంత్రంగా దాడులు చేశారే తప్ప కేసులు నమోదు చేసిన

దాఖలాలు లేవు. ఎమ్మార్పీ కంటే అదనంగా విక్రయించేందుకు ఎక్సైజ్ అధికారులకు ప్రతి నెల మామూళ్లు ఇవ్వాలని ఓ మద్యం షాపు యజమాని అంటున్నట్లు సమాచారం. ప్రతి నియోజకవర్గం లో కూటమి నేతలకు సిండికేట్ వారు కొంత ముట్టచెప్పాలన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రతి నియోజకవర్గంలో వారి అండదండలతోనే మద్యం షాపుల యజామానులు సిండి కేట్‌గా ఏర్పడి వారిష్టానుసారంగా అమ్ముకుంటున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రతి నెల సిండికేట్ నుంచి ఎక్సైజ్ అధికారులు భారీ స్థాయిలో దండుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రతి నెల పదో తేదీ లోపు జీతం వచ్చినట్లుగా ఎక్సైజ్ అధికారులకు ప్రతి బ్రాంది షాపు నుంచి మామూళ్లు పోకపోతే వారు బెదిరించి షాపుల మీద అది లేదు ఇది లేదని కేసులు రాయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని పలు బ్రాందీ షాపుల యజమానులు ఆరోపణలు చేస్తున్నట్లు సమాచారం. బ్రాందీ షాపుల వారు సిట్టింగ్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ అధికారుల నుంచి హుకుం జారీ అవుతున్నట్లు ఆదేశాలు ఉన్నాయి. మద్యం షాపుల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు ఒక్క సారి కూడా షాపుల పైన దాడులు చేసిన దాఖలాలు లేవు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికలు కూడా కొన్ని షాపుల వద్ద ఏర్పాటు చేయకుండా విక్రయాలు సాగిస్తున్నా ఎక్సైజ్ శాఖ తమకేమి పట్టనట్లు వ్యవహారిస్తున్నా ఆరోపణలు ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే కూటమి నిక్కర్ సిండికేట్ అడుగులకు ఏ మేరకు మడుగులు ఒత్తుతుంటేఅర్థమవుతుంది. ఆమ్యమ్యాలు దండుకుని అటువైపు కన్నెత్తి చూడలేదన్న వాదన బలంగా వినిపిస్తుంది.

6_6.qxd 12/25/2025 11:51 PM Page 1



## రైతులకు అండగా మండల కోఆప్షన్ సభ్యుడు వయ్యకంటి మస్తాన్వలి (హుక్కు)



**అద్దంకిరూరల్ డిసెంబర్ 25, ప్రభాతవార్త**
రైతుల సమస్యల పరిష్కారానికి ముందుండి సహకరిస్తూ సంతమాగులూరుమండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు వయ్యకంటి మస్తాన్వలి (హుక్కు )సేవాభావాన్ని చాటుకున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీస్సులతో, సొంత నిధులతో కొమ్మలపాడు-సంతమాగులూరు డొంక రోడ్డులో గ్రావెల్ తోలి మరమ్మతు పనులు చేపట్టారు. ఈ మార్గంలో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన మస్తాన్వలి ( హుక్కు) వెంటనే స్పందించి సుమారు 2 కిలోమీటర్ల మేర రోడ్డుకు గ్రావెల్ రిపేరు చేయిస్తున్నారు. ఈ పనులతో రైతులకు రాకపోకలు సులభమవడంతో పాటు వ్యవసాయ పనులు మరింత సజావుగా సాగనున్నాయి. ఈ కార్యక్రమంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సేవలు కొనసాగాలని కోరుతున్నారు.

## సజ్జాపురంలో స్వచ్ఛ సంకల్పంపై విస్తృత కళాజాత అవగాహన కార్యక్రమం



**అద్దంకిరూరల్ డిసెంబర్ 25, ప్రభాతవార్త**
సజ్జాపురం గ్రామంలో స్వచ్ఛ సంకల్పం లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామసర్పంచి దుడ్డురవి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి అనంతవరపు దేవదానం, హౌసింగ్ ఏఈ అనంతవరపు ఎర్రకోటయ్య ఆధ్వర్యంలో గ్రామవ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రపరచడం, చెత్త తొలగింపు వంటి పనులు నిర్వహిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, దోమల నివారణ, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వచ్ఛత ప్రాముఖ్యతను సులభంగా అర్థమయ్యేలా కళాకారులచే కళాజాత కార్యక్రమం నిర్వహించారు. పాటలు, నాటికలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలను వివరించారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, ఇంటి చుట్టుపక్కల శుభ్రత పాటించాలని, చెత్తను నిర్దిష్ట స్థలాల్లోనే వేయాలని సూచించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలతో గ్రామాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## కొప్పరంలో బాధితులను పరామర్శించిన వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త అశోక్‌కుమార్





**అద్దంకిరూరల్ డిసెంబర్ 25, ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం కొప్పరం గ్రామంలో ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో గాయపడిన వైఎస్ఆర్సీపీ నాయకుడు షేక్ మోలాలి కుమారుడు షేక్ నాగూర్ వలిని, అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ వలిని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన వైద్యసహాయం అందించాలని సూచించారు. ఈ సందర్భంగాబాధిత కుటుంబాల కు ధైర్యం చెప్పిన అశోక్ కుమార్, పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు గడ్డంసుబ్బారెడ్డి, గడ్డం నర్సి రెడ్డి, వైసీపీమండలకన్వీనర్ ఒట్ల నాగేశ్వరరావు, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, రైతు విభాగం నాయకుడు కేసరి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల పార్లమెంట్ టీడీపీ కమిటీ ఉపాధ్యక్షుడు ఆలూరి శ్రీనివాసరావుకు అభినందనల వెల్లువ



**అద్దంకిరూరల్ డిసెంబర్ 25, ప్రభాతవార్త**
బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కమిటీ ఉపాధ్యక్షునిగా ఆలూరి శ్రీనివాసరావు ఎంపికైన సందర్భంగా వెల్లాలచెరువు గ్రామంలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీకి నిరంతరం సేవలందిస్తున్న ఆలూరి శ్రీనివాసరావు కు ఈ బాధ్యతలు అప్పగించడం హర్షణీయమని కార్యకర్తలు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వైసీపీ అధ్యక్షులు పులి తండ్రి సుబ్బారెడ్డికి మాజీ మంత్రి నాగార్జున ఘన నివాళులు



**సంతనూతలపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో గురువారం జరిగిన సంస్కరణ కార్యక్రమంలో గ్రామ వైసీపీ అధ్యక్షులు, పాలపర్తి వెంకటరెడ్డి అలియాస్ పులి తండ్రి సుబ్బారెడ్డికి మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున, సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జడ్పీటీసీ జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి తదితరులు ఘన నివాళులర్పించారు. సుబ్బారెడ్డి చిత్రపటానికి మాజీ మంత్రి డాక్టర్ నాగార్జున పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ వైసీపీ అధ్యక్షులు పులి వెంకటరెడ్డి కుటుంబాన్ని మాజీ మంత్రి నాగార్జున పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, నియోజకవర్గ వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు అబ్బూరి శంకరరావు, నియోజకవర్గ వైసీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు దమ్మాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అట్లూరి ప్రసాద్, వైసీపీ నాయకులు అబ్బూరి రామయ్య, కంకణాల సురేష్, తెళ్ళ యోహాను, షేక్ మస్తాన్ వలి, కుంచాల నాగాంజనేయులు, పాలడుగు రాజీవ్, ఎం.దేవకుమార్, పి.వెంకటరావు, శ్రీనివాసరావు,పాలపర్తి స్వామిరెడ్డి తదితరులు సుబ్బారెడ్డికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## సీయోను ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకలు

**- దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ**








**సంతనూతలపాడు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని రెండవ సచివాలయం సమీపంలో గల సీయోను ప్రత్యక్షత మందిరం నందు గురువారం నాడు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్స్ నందూరి రవికుమార్, శ్వేతా గ్రేస్‌లు ఏసుక్రీస్తు జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా ప్రత్యేక ప్రార్ధనలు, దైవ గేయాలు ఆలపించారు. చిన్నారులు, పెద్దలు, ఏసుక్రీసూత్త పుట్టుకపై ప్రత్యేక గాయాలను ఆలపించారు. అంతకముందు ఒంగోలు పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతినిధి జెస్సి బాబు పర్యవేక్షణలో పాస్టర్స్ ఎన్.రవికుమార్, శ్వేతా గ్రేస్, సంఘస్తులు కొప్పోలు శ్రీనివాసరావు, సుమంత్ తదితరులు 4 గురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. సీయోను ప్రత్యక్షత మందిరం ఆధ్వర్యంలో పాస్టర్ రవికుమార్ పేద వర్గాలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చర్చి నందు సంఘస్తులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సంతనూతలపాడు, అంబేద్కర్ నగర్, వడ్డెరపాలెం, క్రిస్టియన్‌పాలెం, ఎన్ఎస్పీ కాలనీ నందు గల మిస్పా చర్చి, బాప్టిస్ట్ చర్చి, కవనెంట్ చర్చి, ఐసీసీ చర్చి, ఆది అపోస్తులు చర్చి, మోరియా ప్రార్ధన మందిరం నందు, ఏజీ చర్చ్, పెంతికోస్తు చర్చి నందు పాస్టర్స్ విల్సన్, నిక్సన్, యాకోబు, ఎఫ్రం, జాషువా, మేరీ, నీతి రాజ్‌లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సంతనూతలపాడు మండలంలోనిపేర్నమిట్ట,గుడిపాడు, మైనంపాడు, గురవారెడ్డిపాలెం, రుద్రవరం, లక్ష్మీపురం, చిలకపాడు,మద్దులూరు, వేములపాడు, గుమ్మలంపాడు,ఎనికపాడు, అరుణోదయ నగర్, తదితర కేంద్రాల్లోని చర్చిల నందు క్రిస్మస్‌ను పురస్కరించుకుని గురువారం నాడు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

## మద్దిపాడులో తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నాగార్జున



**సంతనూతలపాడు(మద్దిపాడు), డిసెంబర్ 25, ప్రభాతవార్త**
మద్దిపాడులోని విలియం కేరి మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నందు జరిగిన ప్రార్ధనా వేడుకల్లో మాజీ మంత్రి నాగార్జున పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, వైసీపీ నాయకులు ఎం.సంజీవరావు, పాలడుగు రాజు, బెజవాడ రాము, పోలినేని వెంకటరావు, ఎం.దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లోక రక్షకుడు ఏసుక్రీస్తు

**- భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు.. పాస్టర్ నిక్సన్**

**- క్రైస్తవులతో కిటకిటలాడిన చర్చిలు**



**సంతనూతలపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
ప్రభువు ఏసుక్రీస్తు లోకరక్షకుడని, పాపులను రక్షించేందుకు ఆయన ఈ లోకానికి వచ్చారని పాస్టర్ తెళ్ళ నిక్సన్ అన్నారు. సంతనూతలపాడులోని క్రిస్టియన్‌పాలెంలో గల సిలోయం చర్చి నందు పాస్టర్ నిక్సన్ సందేశమిస్తూ దేవుడు లోకానికి వెలుగై వచ్చారని, చీకటిలో ఉన్న ఆనవుడిని వెలిగించేందుకు తాను త్యాగానికి సిద్దపడ్డారని చెప్పారు. సంతనూతలపాడు మండలంలో గల అన్ని చర్చిల్లో క్రిస్తు పండుగను పురష్కరించుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. భారీగా తరలివచ్చిన భక్తులు ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఎన్నెస్పీ కాలనీలో గల మిస్పా ప్రార్ధనా మందిరం పాస్టర్ తెళ్ళ విల్సన్ దర్శిలో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. కిక్కిరిసిన భక్తులతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సంతనూతలపాడు మండలంలోని చర్చిలు, వీధులు, విద్యుత్ దీపాలతో కళకళలాడాయి. నక్షత్రాలు నేలకు దిగి వచ్చినట్లు వెలుగులు విరజిమ్మాయి. నక్షత్రాలు, ట్రీలను అలంకరించారు. స్టార్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండుగను పురష్కరించుకుని బంధుమిత్రులు క్రైస్తవులు పండివంటలు, మిఠాయిలు పంచిపెట్టారు. నూతన వస్త్రాలు ధరించి సంతోషంగా గడిపారు. చిన్నారులకు బహుమతులు అందజేసి పెద్ద ఆశీర్వదించారు. ఎటు చూసినా పండుగ వాతావరణం కనిపించింది. క్రైస్తవులకు కులమతాలకు అతీతంగా పలువురు శుభాకాంక్షలను చెప్పడం కనిపించింది.

# ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

**- డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో వస్త్రాల పంపిణీ**



**బల్లికురవ, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
క్రీస్తు జన్మదినం క్రిస్మస్ పర్వదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. గురువారం వేకువజామున కొవ్వొత్తులు వెలుగులలో క్రీస్తు గీతాలాపనలతో గ్రామాల లోని ప్రధాన వీధుల వెంట క్రైస్తవ సోదరులు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ శుభ సందర్భంగా గుంటుపల్లి గ్రామంలోని క్రైస్తవ సోదరులకు అద్దంకి డిసివైస్ చైర్మన్ కోయి పేరయ్య సోదరులు ఉచితంగా వస్త్రాలను బహుకరించారు. అన్న వితరణ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా క్రైస్తవ మత బోధకులు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకునే పండుగ క్రిస్మస్. రక్షకుడైన యేసుక్రీస్తు సర్వ మానవాళిని రక్షించడానికి భూమిపై అడుగుడిన శుభదినం క్రిస్మస్ పర్వదినమని పేర్కొన్నారు. ఈ వేడుకల, కారణంగా పల్లె సీమలలోని క్రైస్తవ దేవాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. విద్యుత్ దీపాలతో, కాంతులతో, పల్లె సీమలు ప్రభువు ప్రార్ధనలతో పులకించిపోతున్నాయి. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా క్రిస్మస్ అందించిన ఆనందం శాశ్వతమైందని క్రైస్తవ, గీతాలు ఆలపిస్తూ ఆనందంతో పరవశించిపోతున్నారు. గతి తప్పిన మనిషి జీవితాన్ని తన ప్రేమ ద్వారా ఉద్ధరించాలని దేవుడు సంకల్పించాడు. దేవుడు లోకమును ఎంతో ప్రేమించాడని బైబిల్లోని వాక్యాలను వివరిస్తూ చిన్నారులు బైబిల్ బోధిస్తున్న తీరు, ప్రార్ధనలు కొనసాగించే విధానం అబ్బుర పరుస్తుంది.

## మనుస్మృతిని దగ్ధం చేసిన స్మారక దినం సందర్భంగా ఐక్య పోరాటాలు అవసరం

**- నాయకులు పిలుపు**




**మార్టూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
మార్టూరు గన్నవరం రోడ్డులో కుల నిర్మూలన వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 25 మనుస్మృతి దహనం సందర్భంగా కార్యక్రమం జరిగింది. ఈ క్యాక్రమంలో ముఖ్య వక్తగా సీపీఐ(ఎంఎల్)రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్ భాషా మాట్లాడుతూ దళిత ఆదివాసీ, ముస్లిం మైనార్టీల వ్యతిరేకతతో, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో భారత వ్యవస్థ బందీ అయ్యింది. మనుస్మృతి రాజ్యమేలుతున్న పాలనలో ప్రస్తుతం మనం ఉన్నాం. మనువు ఒక వ్యక్తి కాదు, అది ఒక సైదానంతిక భావజాలం, దీనికి వర్ణ కుల వ్యవస్థ మూలము. దీనికి వ్యతిరేకంగా 1927 డిసెంబర్ 25న మనుస్మృతి ని దగ్ధం చేసి భారత యువతకు కనువిప్పు కలిగించారు. కావున దళిత, మైనార్టీ, పీడిత ప్రజలు మనువాదానికి వ్యతిరేకంగా పోరాడినప్పుడు మాత్రమే వారికి న్యాయం జరుగుతుందని, వ్యవస్థ ప్రజాస్వామ్యంగా నడుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓపీడీఆర్ జిల్లా అధ్యక్షులు గాలి సంగీతరావు, మైలా చిన్న నాగేశ్వరరావు, అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షులు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమాల కాంతారావు, కుల నిర్మూలన, ఉద్యమం నాయకులు వలిఖాన్, మదార్ సా, ఏసురత్నం, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ



**మార్టూరు, డిసెంబర్25, ప్రభాతవార్త**
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు అత్యవసర చికిత్స కొరకు ఎల్ఓసీ ద్వారా నాగండ్ల గ్రామానికి చెందిన ఎర్ర మాస్ శ్రీనివాసరావు రూ.8లక్షలు, ద్రోణాదుల గ్రామానికి చెందిన పెంటల ఆదిలక్ష్మీకు రూ.2,50,000 ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఏలూరి క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న నాయకులు, క్యాంపు కార్యాలయం ప్రతినిధులు.

## వృద్దులకు దుప్పట్లు పంపిణీ



**మార్టూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
బల్లికురవ వాస్తవ్యులు చేతన్ సాయి కవిత దంపతుల కుమార్తె హిత పుట్టిన రోజు సందర్భంగా అమ్మమ్మ పావులూరి వీర కుమారి స్థానిక అమ్మ ఆశ్రమంలో అన్నదానం జరిపించి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ చలికాలంలో దుప్పట్లు పంపిణ చేయడం పట్ల వీరకుమారికి ఆశ్రమ అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- విద్యుత్ దీపాల వెలుగుల్లో చర్చిలు**




**పొదిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
మండలంలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలలోని చర్చిలు రంగు రంగుల విద్యుత్ దీప కాంతులతో మెరిసిపోయాయి. కొనకనమిట్ల షారోన్ తెలుగు బాప్టిస్ట్, ఈసీఐ చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కొనకనమిట్ల షారోన్ చర్చిలో ఆ పాస్టర్ కోలా రవికుమార్ క్రీస్తు పుట్టుక, క్రిస్మస్ పాదాన్ని ప్రాధాన్యత గురించి వివరించారు. వాక్యోపదేశం చేశారు. ఎదురాళ్లపాడు తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ రెవ జి.కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పెద్దారికట్ల పునీత బాప్తిజ, తెలుగు బాప్టిస్ట్ చర్చిలు, సిద్దవరం, మునగపాడు నాగరాజుకుంట, తువ్వపాడు, గొట్లగట్లు, చిన్నారికట్ల తదితర గ్రామాలలోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేకంగా షామియానాలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆయా గ్రామాల పాస్టర్లు వాక్యోపదేశము చేశారు.

## సురేష్‌కు క్రిస్మమస్ శుభాకాంక్షలు తెలిపిన మసనం వెంకట్రావు దంపతులు



**సింగరాయకొండ,డిసెంబర్ 25, ప్రభాతవార్త**
వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి,పీఏసీ సభ్యులు, కొండేపి నియోజకవర్గం ఇంచార్జి ఆదిమూలపు సురేష్‌ను గురువారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో సింగరాయకొండ మండల వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మసనం వెంకట్రావు,ఆయన సతీమణి ఎంపీటీసీ మసనం వెంకట్రత్నం మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్మమస్ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా సింగరాయకొండ మండలంలోని వివిధ హోదాల్లోని నాయకులు,కార్యకర్తలు,అభిమానులుకు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా క్రిస్టమస్ పండుగసందేశాన్ని వారు గుర్తుచేస్తూ,మండలంలో పార్టీ బలోపేతం,ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు.

# లోక రక్షకుడు.. ఏసుక్రీస్తు



**తాళ్లూరు, డిసెంబర్25,ప్రభాతవార్త**
ప్రభువు ఏసు క్రీస్తు లోక రక్షకుడని,పాపులను రక్షించేందుకు ఆయన ఈ లోకానికి వచ్చారని పాస్టర్ దాసరి సామ్యేల్ లాన్స్ లాట్ అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నాగంబొట్ల పాలెం లో అపోస్టికల్ ఫుల్ గాస్పెల్ చర్చిలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలు తెల్లవారుజాము నుంచే ప్రారంభమయ్యాయి. బాలయేసు జననాన్ని స్వాగతిస్తూ భక్తులు ప్రత్యేక ప్రార్ధనలుచేశారు. మండలంలో పలుగ్రామాల్లో క్రిస్మస్ వేడుకలనుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సామ్యేల్ లాన్స్ లాట్ దైవ సందేశం అందించారు. దేవుడు లోకానికి వెలుగై వచ్చారని,చీకటిలో ఉన్న మానవుడిని వెలిగించేందుకుతాను త్యాగానికి సిద్ధపడ్డారని చెప్పారు. జీవితంలో నూతనోత్తేజాన్నికలిగించిన దేవుడు సమస్త ఆనందాలను పంచారని తెలిపారు. క్రైస్తవులకు కులమతాలకు అతీతంగా పలువురు శుభాకాంక్షలను చెప్పడం కనిపించింది.

## సంతానలేమి సమస్యకు ఈ నెల 28న దోర్నాలలో ఉచిత మెగా వైద్య శిబిరం



**పెద్దదోర్నాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతులకు ఊరట కలిగించే విధంగా నరసరావుపేట శ్రేయ హాస్పిటల్స్ అండ్ ఐవీఎఫ్ సెంటర్ వైద్యులు డాక్టర్ వసంత కిరణ్ ఆధ్వర్యంలో ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు శ్రేయ ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరం శ్రీ రంగ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించబడును. ఈ ఉచిత మెగా క్యాంపులో నరసరావుపేట శ్రేయ హాస్పిటల్స్ అండ్ ఐవీఎఫ్ ఆసుపత్రికి చెందిన అనుభవజ్ఞులైన వైద్యురాలు డాక్టర్ వసంత కిరణ్ ప్రత్యేకంగా పాల్గొని సంతాన లేమి సమస్యలపై మహిళలకు, దంపతులకు ఉచిత వైద్య పరీక్షలు అందించనున్నారు. ఆధునిక వైద్య విధానాలతో సమస్యను గుర్తించి సరైన మార్గదర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రేయ ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ సంతానలేమీ సమస్యపై అవగాహన లేకపోవడం వల్ల అనేక మంది మహిళలు మానసిక ఒత్తిళ్లకు లోనవుతున్నారని అన్నారు. ఇటువంటి వైద్య శిబిరాలు వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతాయని పేర్కొన్నారు. మహిళలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంతాన సాఫల్యం పొందాలని పిలుపునిచ్చారు. ఆసక్తి ఉన్న మహిళలు దంపతులు నేరుగా శ్రీ రంగ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఫోన్ నెంబర్లు 9390328255, 08647-222888 ని సంప్రదించాలని సూచించారు.

# పెద్దదోర్నాలలో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు



**పెద్దదోర్నాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలంలో గురువారం క్రైస్తవులు క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఏబీఎం చర్చిలో మాజీ ఎంపీపీ ముండ్ల వేదాంత ప్రభాకర్, సెక్రటరీ డోలు దేవదానం, సంఘ పెద్దలు జడి లక్ష్మయ్య, ఎలకపాటి ఆదాం, పెద్ద లక్ష్మయ్య, కటికల వెంకటయ్యల ఆధ్వర్యంలో ఆరాధన జరిగింది. ప్రత్యేక ప్రార్ధనలు, కీర్తనలు, బైబిల్ పఠనాలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. లూథరన్ చర్చిలో పాస్టర్ రూబెన్ ఆర్సీఎం చర్చిలో పాదర్ ఆరోగ్యం, హోరేబ్ చర్చిలో పాస్టర్ తంగరాల యాకోబు, చిన్న దోర్నాల బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ బొప్పూరి ప్రభుదాసు, ట్రైబల్ మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ వై.ఇమ్మానియేల్, హల్లెలూయ ప్రార్ధన మందిరంలో పాస్టర్ దర్శనం యోబు, క్రైస్ట్ చర్చిలో పాస్టర్ ఆగస్టీన్, పాస్టర్ పాల్ స్పర్జన్, కపర్ణ హోమ్ చర్చిలో పాస్టర్ దాసరి విక్టర్‌బాబు, బ్రదరన్ చర్చిలో బెన్ని, లివింగ్ ఫెలోషిప్ చర్చిలో పాస్టర్ బాబురావు, కడపరాజుపల్లి సెవెంత్ డే చర్చిలో పాస్టర్ ఎం.అశోక్ కుమార్, ఎడవల్లి సెవెంత్ డే చర్చిలో పాస్టర్ పి.జేమ్స్, తిమ్మాపురం సెవెంత్ డే చర్చిలో పాస్టర్ యేసుదానం, పలు గ్రామాలలోని చర్చిలలో పాస్టర్లు ఏసుక్రీస్తు దినోత్సవం గుర్తు చేసుకుంటూ ప్రేమ, శాంతి, క్షమ, సేవ అనే సందేశాలను విశ్వాసులకు తెలియజేశారు. ఆరాధన నిర్వహించి క్రీస్తు సందేశాలు వినిపించారు. చర్చిలను రంగురంగుల విద్యుత్ అలంకరణతో క్రిస్మస్ తారలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆర్సీఎం చర్చిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పశువుల పాకలో బాల యేసు విగ్రహాన్ని ఉంచి భక్తులు ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనల అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అయినముక్కల క్రైస్ట్ చర్చి పాస్టర్లు బుట్టి ఆగస్టీన్, బుట్టిపాల్ స్పర్జన్(దిలీప్ కుమార్)ల ఆధ్వర్యంలో 50 మంది విశ్వాసులకు చీరలు పంపిణీ చేశారు.

# బీజేపీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ



**పొదిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా గురువారం కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ నాయకులు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ మన్నం సురేష్‌బాబు, బీజేపీ జిల్లా నాయకులు కిలారి శ్రీనివాసులు,సిరిచాపల ఇమామ్ కాశీం,కల్లం సుబ్బారెడ్డి, నాయకులు తుమ్మలపెంట సుబ్రహ్మణ్యం, ఎద్దుల ప్రసన్న, కేవీఆర్, అగరం బాలు తదితరులు పాల్గొన్నారు. తొలుత మండల అధ్యక్షులు సురేష్‌బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కేక్ కట్ చేశారు. పండ్లు, కేక్‌ను పంచిపెట్టారు.

## మండలంలో పండుగ వాతావరణంలా క్రిస్మస్ వేడుకలు

**- భక్తులను ఆకట్టుకున్న సండే స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు**





**పుల్లలచెరువు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
మండలంలో అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంలా క్రిస్మస్ పండుగ వేడుకలు మిన్నంటాయి. ఈ సందర్భంగా పుల్లల చెరువు బాప్టిస్ట్ చర్చి సంఘం సభ్యులు గురువారం తెల్లవారుజామున పట్టణ పుర వీధుల్లో ఘనంగా వీధి సువార్త కార్యక్రమాన్ని నిర్వహించారు. యేసు క్రీస్తు జనన సందేశాన్ని ఆయన చూపిన ప్రేమ, త్యాగగుణాలను ప్రజలందరికి తెలియ జేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సండే స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్రీస్తుజన్మవృత్తాంతాన్ని చాటిచెప్పే గీతాలకు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు దారి పొడవునా ప్రజలను అలరించాయి. చిన్నారి విద్యార్థులు ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ, క్రీస్తు సందేశాన్ని వినూత్న రీతిలో ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సంఘ కాపరి ఆర్.ఆనందరావు మాటాలడుతూ లోక రక్షకుడైన యేసుక్రీస్తు ఈ భూమిపైకి శాంతి, సమాధానాన్ని అందించడానికి జన్మించారని అన్నారు. ఆయన చూపిన ప్రేమ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, పాప విముక్తి కోసం ఆయన చేసిన త్యాగం సాటిలేనిదని వివరించారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి పెద్దలు, సంఘ సభ్యులు, మహిళలు, సండే స్కూల్ పిల్లలు, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. వీధుల్లో సాగిన ఈ ర్యాలీతో పుల్లలచెరువు మండల కేంద్రంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.



7_7.qxd 12/25/2025 11:52 PM Page 1



## రాంభూపాల్‌రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో కదిరి పార్థసారథి



**సీఎస్‌పురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్‌రెడ్డి దశ దిన కర్మ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారధి పాల్గొని రాంభూపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఎంపీపీ అంజమ్మ కష్ణారెడ్డికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డికి మండల ఉపాధ్యక్షులు కాటూరి ఆదియ్య, ప్రకాశం జిల్లా సోషల్ మీడియా సెక్రటరీ కనుమూరి వంశీ, అమ్మనబ్రోలు గ్రామం యూత్ అధ్యక్షులు జబ్బార్, బూత్ కమిటీ కన్వీనర్ బాపట్ల సాయి, మాదుగుల ఏసు, పోతవరం గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షులు అలుమూరి మనోహర్, పోతవరం గ్రామ నాయకులు గురువారం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్మస్ కేక్‌ను తినిపించారు.

## రహదారిపై మృతదేహంతో బంధువుల ఆందోళన





**జరుగుమల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
మండల పరిదిలోని వావిలేటిపాడు అడ్డు రోడ్డులోనే నేషనల్ హైవే పై మృతుని కుటుంబీకుల బంధువులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వావిలేటిపాడు గ్రామానికి చెందిన గుంటుపల్లి రాజేంద్ర(26) అనే యువకుడిని చింతలపాలెం గ్రామానికి చెందిన ఏపీ 47 ఏఎన్ 4646 అనే నంబర్ గల కారుఢీకొని మృతి చెందాడని, మృతి చెందిన వ్యక్తికి భార్య, చిన్న బిడ్డ ఉన్నట్లు ఆరోపిస్తూ న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతునికుటుంబానికి తక్షణమే పరిహారం అందించాలన్నారు. నిరసన కారణంగా కొంత సేపు జాతీయ రహదారిపై వాహనాలు రాకపోకలకు అంతరం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను శాంతింప చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని హామీ ఇచ్చారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత ట్రాఫిక్ క్రమంగా పునరుద్దరించారు.

## ఎమ్మెల్యే గృహంలో కుటుంబ సమేతంగా
## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ అంకారావు

### - రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దానం సతీమణి సరోజినిచే క్రిస్మస్ కేక్ కటింగ్ వేడుకలు



**సంతనూతలపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ గృహం నందు గురువారం సాయంత్రం సంతనూతలపాడు మాజీ సర్పంచ్, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలలో భాగంగా పాస్టర్ అబ్రహం కుమారుడు పాస్టర్ జాన్ బాబుచే ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అంకారావు క్రిస్మస్ లో భాగంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే విజయ్ కుమార్ తల్లి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దానం సతీమణి వృద్దురాలు బీహెచ్‌కే సరోజిని కట్ చేశారు. మాజీ సర్పంచ్ అంకారావు ఎమ్మెల్యే విజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ కుమార్‌తో పాటు వారి సోదరులు ఐఆర్ఎస్ అధికారి కిషోర్, ఎన్నారై సునీల్, పారిశ్రామిక వేత్త అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన క్రిస్మస్ వేడుకలు



**జరుగుమల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
మండలంలో అన్ని గ్రామాలలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల కేంద్రమైన జరుగుమల్లిలో బిలీవర్స్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాస్టర్ మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త కొత్త దుస్తులు ధరించుకుని ప్రార్ధన మందిరానికి చేరి వచ్చిన వారికి క్రీస్తు పుట్టుక విధానం తెలియపరిచారు. తదనంతరం యేసు క్రీస్తు పుట్టుక సందర్భంగా కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రార్ధన మందిరం సంఘ పెద్దలు, పరిచారకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కురిచేడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు గురువారం నాడు అత్యంత వైభవంగా జరిగాయి. క్రైస్తవ సోదరులు వారి వారి ప్రార్ధన మందిరాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. ఉదయం నుంచి ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కురిచేడు మండల పాస్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పొట్లపాడు సీయోను ప్రార్ధన మందిరం సంఘ కాపరి రెవ షేక్ కాశీం క్రీస్తు మనహృదయంలో జన్మించడమే నిజమైన క్రిస్మస్ అని తన బోధనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని పాపం నుంచి విడుదల కలిగించడానికి



క్రీస్తు జన్మించి నట్లు తెలిపారు. మండలం లోని బాప్టిస్టు, లూథరన్, రోమన్ కెథలిక్, ఇతర సంఘాల చర్చిల లో ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించారు. పలు చర్చిల వద్ద క్రిస్మస్ నాటికలు, నృత్యా ప్రదర్శనలు నిర్వహించారు.

# పండుగకు ఊరు వెళ్తున్నారా..?

## - ఇళ్లు జర భద్రం - పోలీసులు హెచ్చరికలు

**పెద్దదోర్నాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
పండుగ వేళ పట్టణాలు గ్రామాల నుంచి తమ స్వగ్రామాలకు వెళ్తూ ఉండటంతో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇళ్లు జరభద్రంగా ఉంచుకోవాలని సూచించారు. పండుగలకు వెళ్లే ముందు ఇంటి తాళాలు బలంగా వేసి వెళ్లాలని, అదే క్రమంలో పోలీసులకు కూడా సమాచారం ఇవ్వాలని లేదా బంధువులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఉంటే వాటిని పని చేసే స్థితిలో ఉంచుకోవాలని రాత్రి వేళలో టైమర్ లైట్లు ఏర్పాటు చేయడం మంచిదని తెలిపారు. విలువైన బంగారం నగదు వంటి వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని అన్నారు. అలాగే ఇంటి ముందు తాళం వేసి ఉన్నట్లు స్పష్టంగా కనిపించకుండా చూసుకోవాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలీసు వారు ఎల్‌హెచ్ఎంఎస్ పూర్తి ఉచితంగా అందిస్తున్నారు. గూగుల్ ప్లే స్టోర్ నుండి ఏపీఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టర్ చేసుకోండి. లేదా మీ సమీపంలోని పోలీసు స్టేషన్‌కు సంప్రదించండి. మీరు ఊరికి వెళ్లే రోజు ముందు పోలీసులను సంప్రదించి సమాచారం ఇస్తే ముందు జాగ్రత్తగా ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 కు కాల్ చేయాలని పోలీసులు తెలిపారు.

# ఒంగోలు పార్లమెంటరీ టీడీపీ సోషల్ మీడియా
## కో-ఆర్డినేటర్‌గా రాచకొండ మల్లికార్జున



**మార్కాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త**
ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గ జిల్లా తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మార్కాపురం పట్టణానికి చెందిన బీసీ వర్గ నాయకుడు రాచకొండ మల్లికార్జునను నియమించినట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కనిగిరి బాల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి బాల వెంకటరమణ మాట్లాడుతూ పార్టీ కోసం క్షేత్రస్థాయిలో అంకితభావంతో కృషి చేసిన సామాన్య కార్యకర్తలను గుర్తించి, కీలకమైన బాధ్యతలు అప్పగించడం పార్టీ ప్రత్యేకత అని అన్నారు. ఈ నియామకం వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యంగా ఈ పదవిలో నియమించినందుకు స్థానిక మార్కాపురం శాసనసభ్యులు కందులనారాయణరెడ్డి,స్థానిక నేతలకు ప్రత్యేకకృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.

# ఘనంగా వాజ్‌పేయి శతజయంతి వేడుకలు



**మార్కాపురం, డిసెంబరు 25,ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద మాజీ ప్రధాని, ఉత్తమ పార్లమెంటేరియన్, గొప్ప రాజనీతిజ్ఞుడు అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాన్ని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పీవీ కృష్ణారావు మాట్లాడుతూ వాజ్‌పేయి అవినీతి మచ్చలేని మహానాయకుడని, ప్రపంచంలో వాజ్‌పేయి వంటి నాయకులు అరుదుగా జన్మిస్తారని అన్నారు. కాలంతో పాటు కనుమరుగయ్యేవారు నాయకులు కాదని, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే వాజ్‌పేయి వంటి వారే నిజమైన నాయకులని పేర్కొన్నారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న కాలంలో దేశంలో ఎన్నో సంస్కరణలు అమలు చేశారని, ముఖ్యంగా సర్వ శిక్ష అభియాన్ పథకం ద్వారా విద్యా వ్యవస్థలో కీలక మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. వాజ్‌పేయి అడుగుజాడల్లో నేటి రాజకీయ నాయకులు, యువత ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, మద్దెల లక్ష్మి ్మ, ఏ సుబ్బారావు, డాక్టర్ కిరణ్, జి సతీష్ రాజా, శ్రీకాంత్, రామకృష్ణ, మురళి, నాగరాజు, ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, పి సుబ్బారావు, జి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను చెల్లించి వడ్డీ రాయితీ పొందండి



**మార్కాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త**
మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు మార్కాపురం పట్టణ ప్రజలు తమ ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్నులను 2025 డిసెంబర్ 31 లోపు తప్పనిసరిగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండవ అర్ధ సంవత్సరపు పన్నును పూర్తిగా చెల్లించిన వారికి వడ్డీపై రాయితీ లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్ణీత గడువులో పన్నులు చెల్లించడం వల్ల మున్సిపాలిటీ ఆర్థిక స్థితి మెరుగుపడి పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు చేయడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు, రోడ్లు, వీధిదీపాల నిర్వహణ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పన్నుల ఆదాయం ఎంతో కీలకమని స్పష్టం చేశారు. పన్ను చెల్లింపులో ప్రజలకు సౌలభ్యం కల్పించే దిశగా మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఫోన్ పే, నెట్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా కూడా పన్ను చెల్లించే సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. గడువు దాటిన తర్వాత పన్ను చెల్లించని వారిపై వడ్డీతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల పట్టణ ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, గడువు లోపే పన్నులు చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని కమిషనర్ డివిఎస్ నారాయణరావు కోరారు.

# పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ





**కంభం, డిసెంబరు 25, ప్రభాతవార్త**
జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు నాల్గవ రోజు కార్యక్రమాలుపెద్ద నల్ల కాల్వ గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) స్పెషల్ క్యాంపులో భాగంగా నాల్గవ రోజు కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల తురిమెళ్ళ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సోనీ సూచనల మేరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని విలేజ్ హెల్త్ సెంటర్, మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల, రైతు భరోసా కేంద్రం పరిసరాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పిచ్చి మొక్కలను కొట్టివేసి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. అనంతరం గ్రామ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె శ్రీనివాసులు, అధ్యాపకులు వినోదుల పూర్ణచంద్రుడు, మాధవరావు, సిబ్బంది ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత మెడికల్ క్యాంప్



**మార్కాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త**
మార్కాపురం మరియు పరిసర ప్రాంత మహిళలకు శుభవార్త మార్కాపురం పట్టణంలోని శ్రావణి హాస్పిటల్ నందు ప్రతి నెల్లా జరిగే నాలుగవ శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా, ఈ నెల 26వ తేదీ శుక్రవారం గర్భిణీ స్త్రీలు మరియు మహిళల కోసం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు హాస్పిటల్ యాజమాన్యం వెల్లడించింది. ఈ ఉచిత క్యాంపులోగర్భిణీ స్త్రీలు మరియు మహిళలకు ఉచిత ఓపీ (ఒపీ)ఉచిత స్కానింగ్ సదుపాయం కల్పించబడుతుంది. అదేవిధంగా ఈ ఫ్రీ క్యాంపులో బుక్ చేసుకున్న గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ, ఆపరేషన్ డెలివరీ, ఖర్చులపై 30శాతం రాయితీ అందించనున్నట్లు తెలిపారు. కావున మార్కాపురం మరియు పరిసర ప్రాంతాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రావణి హాస్పిటల్ అధినేత డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ తెలిపారు. వివరాలకు 08596 - 222550 నంబర్‌ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## మున్సిపాలిటీ పరిధిలో అనధికార భవనాలకు నోటీసులు

**గిద్దలూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త**
గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో అనధికారంగా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బిపిఎస్)ను అధికారులు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై నోటీసులు జారీ చేస్తూ, సంక్రాంతి-2026లోపు దరఖాస్తు చేసుకోని యజమానులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. ప్రజలు ఈ ఒక్కసారి లభించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# ప్రేమ, శాంతి, దయాగుణానికి ప్రతిరూపం క్రిస్మస్

### - ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**సింగరాయకొండ, డిసెంబర్ 25,ప్రభాతవార్త**
ప్రేమ,శాంతి, దయాగుణాలకు ప్రతిరూపం క్రిస్మస్ పండుగ అని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అసోసియేట్ డైరెక్టర్ బసివి రెడ్డి అన్నారు. మండలంలోని కనుమళ్ల గ్రామ పరిధిలో ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల అసోసియేట్ డైరెక్టర్ బసివి రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు యేసు క్రీస్తు జన్మ గాథను వివరిస్తూ నాటికను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ నాటిక ద్వారా ప్రేమ, శాంతి, క్షమ, మానవత్వం వంటి విలువలతో పాటు అన్ని మతాల ఐక్యతను చక్కగా ప్రతిబింబించారు. అదనంగా సంగీత ప్రదర్శనలు, నృత్యాలు నిర్వహించగా ప్రేక్షకులు విశేషంగా మెచ్చుకున్నారు. కార్యక్రమం అనంతరం పాఠశాల యాజమాన్యం తరఫున విద్యార్థులందరికీ ప్లమ్ కేక్‌ను పంపిణీ చేశారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, మానవతా భావాలు పెంపొందించేలా హృద్యంగా సాగి స్మరణీయంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్ రాంబాబు, అకాడమిక్ అడ్వైజర్ దివి రావ్, ప్రిన్సిపల్ దిల్ నజీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముండ్లపాడులో సీఓయం చర్చ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**గిద్దలూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త**
మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని సీఓయం చర్చ్‌లో గురువారం క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి సీనియర్ పాస్టర్ వి టైటస్ మాట్లాడుతూ ప్రభు యేసుక్రీస్తు జననం ప్రేమ, క్షమ, శాంతి సందేశాన్ని ప్రపంచానికి అందించిందని, క్రిస్మస్ పండుగ మన జీవితాల్లో వెలుగు నింపి సోదరభావాన్ని పెంపొందించాలని సందేశం ఇచ్చారు. ఈ ఆరాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సంఘస్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## మాజీ ఎమ్మెల్యే పిడతల రామభూపాల్ రెడ్డికి ఘన నివాళులు



**గిద్దలూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త**
గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రామభూపాల్ రెడ్డి సంస్మరణ కార్యక్రమం గిద్దలూరు పట్టణంలోని సీతారామ కళ్యాణమండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖ వైసీపీ నాయకులు హాజరై ఆయనకు నివాళులు అర్పించారు. ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ మేకపాటి రాజారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి పార్థసారథి, కందుకూరు మాజీ ఎమ్మెల్యే శివరాం, చల్లా విజయ భాస్కర్ రెడ్డి, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఏలేం వెంకటేశ్వరరావు, బీజేపీ స్టేట్ సెక్రటరీ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సంస్మరణ సభను మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి కుమారుడు, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు పిడతల రామభూపాల్ రెడ్డి ప్రజాసేవలో చేసిన విశేష కృషిని కొనియాడారు. అనంతరం ప్రవీణ్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, బొర్రా కృష్ణారెడ్డి, సుర రంగస్వామి రెడ్డి, అర్ధవీడు జడ్పీటీసీ చెన్న విజయ, జై సింహారెడ్డి, అర్ధవీడు మాజీ ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, ఉడుముల సుధాకర్ రెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు




**గిద్దలూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త**
భారతదేశ సుపరిపాలనాధక్షుడు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న కీ.శే. అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గిద్దలూరు మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి కేక్ కట్ చేసి కూటమి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితాంతం నీతి, నిజాయితీ, నిరాడంబరత, నైతిక విలువలను పాటిస్తూ భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఉత్తమ పార్లమెంటేరియన్‌గా నిలిచారని పేర్కొన్నారు. పోఖ్రాన్ అణుపరీక్షలు, కార్గిల్ యుద్ధం వంటి సాహసోపేత నిర్ణయాలతో దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన ధీరోదాత్తుడిగా, స్వర్ణ చతుర్భుజం, సర్వశిక్షా అభియాన్ వంటి పథకాల ద్వారా దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిన దార్శనిక నాయకుడిగా వాజ్‌పేయి భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఆయన శత జయంతి సందర్భంగా దేశానికి అందించిన అపూర్వ సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**
మండలంలోని తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని దద్దవాడ, అలసందలపల్లి, వెంకటంపల్లి,నారాయణపల్లి గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, అలాగే చింతలపల్లి ఫీడర్ లోని హనుమంతరాయునిపల్లి, కసినేపల్లి, గోహరాపల్లి, కొత్తపల్లి, వర్ధనంపల్లి, ఓబుళాపురం, కూరకువారపల్లి, చింతలపల్లి, వర్ధనపల్లి గ్రామాలకు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఆర్డిఎస్ఎస్ కొత్తలైన్ వేయడం కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు, ప్రజలు సహకరించాల్సిందిగా ఆయన తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు



**గిద్దలూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త**
మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో అటల్ జీ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ అటల్ జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన అటల్ జీ దేశాభివృద్ధికి చేసిన సేవలు అనితరసాధ్యమని పేర్కొంటూ, ఆయన ఆశయాల సాధనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

8_8.qxd 12/25/2025 11:53 PM Page 1



# కనిగిరిలో బాణసంచా బజారు..!

## - అధికారుల కళ్ల ముందే అక్రమ విక్రయాలు ..!

## - అనుమతి లేకుండానే ఫ్యాన్సీ షాపుల్లో టపాకాయల దందా

**కనిగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలో బాణసంచా విక్రయాలు పూర్తిగా నియంత్రణ తప్పాయి. ప్రభుత్వం నిర్ధేశించిన నియమాలు, భద్రతా ప్రమాణాలు అన్నీ గాలికొదిలి వ్యాపారులు యధేచ్ఛగా టపాకాయలు విక్రయిస్తున్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం వేడుకలు, సంక్రాంతి పండుగలు వరుసగా రావడంతో ఫ్యాన్సీ దూణాల వ్యాపారులు బాణసంచా నిల్వ ఉంచి యధేచ్ఛగా విక్రయాలు చేస్తున్నట్లు సమచారం. పట్టణంలోని ప్రధాన రహదారులు, సన్నని వీధులు, వాణిజ్య సముదాయాలు, ఇళ్ల సముదాయాల్లోనే బాణసంచా నిల్వ ఉంచి విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగుతున్నాయి. ప్రత్యేక అనుమతులు లేకుండానే ఫ్యాన్సీ షాపులు, ఆట బొమ్మల దుకాణాలు కూడా టపాకాయల సెంటర్లుగా మారిపోయాయి. అగ్ని ప్రమాదాలకు ఎప్పుడైనా తావు ఇవ్వగల ఈ పరిస్థితిప ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పండుగల పేరుతో ప్రమాదకరమైన బాణసంచా సామాగ్రిని పెద్ద ఎత్తున నిల్వ ఉంచుతున్నా- అగ్ని మాపక, మున్సిపల్, పోలీసు అధికారులు మాత్రం చూసి చూడనట్లు మినిమేషాలు లెక్కిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. గతంలో పలుమార్లు హెచ్చరికలు వచ్చినా అధికారులు తనిఖీలు చేయకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. అగ్ని మాపక, పోలీసు, మున్సిపల్ అధికారులు తక్షణమే సంయుక్త చర్యలు తీసుకోవాలని, లైసెన్స్ లేకుండా బాణసంచా విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జన సంచారం ఉన్న చోట అనుమతి లేకుండా బాణసంచా విక్రయాలు చేయకుండా నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.

# 15 ఏళ్ల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

## - ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాలతో తక్షణ చర్యలు





**కనిగిరి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని పాత శంఖవరం ఫైర్ స్టేషన్ వెనుక బజార్ ప్రాంతంలో గత 15 సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానికులు వార్డు అధ్యక్షుడు బి.రామసుబ్బారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన ఈ విషయాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి తెలియజేశారు. సమస్య తీవ్రతను గుర్తించినఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డ్రైనేజీ కాలువలను తీయించి, అవసరమైన చోట పైపులు ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. దీంతో స్థానిక ప్రజలుహర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## క్రైస్తవ సోదరీమణులకు చీరలు పంపిణీ చేసిన ఆకుపాటి వెంకటేష్



**పామూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**


క్రిస్మస్ పండుగ సందర్భంగా పామూరులోని నెల్లూరు రోడ్డులో గల ది.పెంతె కొస్తు మిషన్ చర్చిలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ క్రైస్తవ మహిళ సోదరీమణులకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ శాంతి దూత ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినం మనందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మన స్పూర్తిగా కోరుకుంటూ క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు చూపిన ప్రేమ, క్షమ, సహనం, సేవ వంటి విలువలు ఈనాటి సమాజానికి మరింత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల నరసింహారావు, తాళ్లపల్లి వెంకట్, వారి మిత్రబృందం పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరీమణులకు చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పాలపర్తి వెంకటేశ్వర్లు



**పామూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

పామూరు మండల కేంద్రమైన తూర్పుకట్టకిందపల్లి గ్రామంలో కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు వార్డు నెంబర్ కంచర్ల నరసయ్య ఆర్థిక సాయంతో క్రైస్తవ సోదరీమణులకు 200 చీరలు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాలపర్తి వెంకటేశ్వర్లు,టీడీపీ శ్రేణులు,క్రైస్తవ సోదరులు, వార్డు నెంబర్ కంచర్ల నరసయ్యను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పాలపర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి దూత ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినం మనందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మనస్పూర్తిగా కోరుకుంటూ క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు చూపిన ప్రేమ, క్షమా, సహనం, సేవ వంటి విలువలు ఈనాటి సమాజానికి మరింత అవసరం అన్నారు. క్రైస్తవ మత విశ్వాసాన్ని నిలబెట్టే పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా రాష్ట్రంలో 8,418 క్రిస్టియన్ పాస్టర్లకు నెలకు 5000 చొప్పున సంవత్సరానికి వారికి గౌరవ వేతనం క్రింద 51 కోట్ల రూపాయలు విడుదల చేసి క్రైస్తవ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనే దానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరుకట్టు వేణుగోపాల్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఎగిటాల మోహనరావు, కోశాధికారి నాగిశెట్టి రత్తయ్య, ప్రధాన కార్యదర్శి చాట్ల జకరయ్య, వార్డు మెంబర్ కంచర్ల శ్రీనివాసులు, వార్డు మెంబర్ చాట్ల మరియమమ్మ, కేఎస్ఎస్ నెంబర్ ఎర్రంశెట్టి రవిబాబు,బెడబలిమి రాంబాబు,చాట్లసతీష్,చాట్ల మార్టీన్, కేసనపల్లి అలేష్, ఎర్రంశెట్టి బాలకృష్ణ,బూత్ ఇన్‌చార్జి ఆకుల నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# భారీ కొండ చిలువ కలకలం



**ముండ్లమూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలం వేంపాడు గ్రామంలో కొండ చిలువ కలకలం రేపాయి ఇళ్ల సమీపంలో స్మశానం వద్ద 10 అడుగుల 7 అడుగుల రెండు కొండ చిలువలు చూసి భయభ్రాంతులకు గురైన స్థానికులు. భయంతో ఇళ్ల మధ్యకు రాకుండా వలలు వేసిన స్థానికులు ఫారెస్టు అదికారులకు సమాచారం. అక్కడికక్కడే చేరుకుని చాకచక్యంగా రెండు కొండల చిలువలను బంధించిన అటవీ ప్రాంతంకి తరలించిన ఫారెస్టు అధికారులు.

## అంకమ్మ తల్లి గుడికి మూడు లక్షల రూపాయలు

# విరాళంగా ఇచ్చిన పళ్ళపాటి చెన్నారావు



**కొరిశపాడు, డిసెంబరు 25, ప్రభాతవార్త**

మండలంలోని అనమనమూరు గ్రామంలోని అంకమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణ పనులు గత కొంతకాలంగా జరుగుతున్నాయి. ఆ గ్రామం మండలంలోని అనేక గ్రామాల ప్రజలకే కాక సుదూర ప్రాంతాల ప్రజలకు కూడా అంకమ్మ తల్లి పట్ల అపార భక్తి విశ్వాసాలు ఉన్నాయి. మద్దిపాడు మండలం అన్నంగి గ్రామానికి చెంది విశాఖపట్నం లో రియల్ ఎస్టేట్ వ్యాపారిగా స్థిరపడి అభివృద్ధి చెందిన చెన్నారావు తన వంతు విరాళంగా మూడు లక్షల రూపాయల ను ఆలయ పునర్నిర్మాణానికి అందించారు. ఆ నగదును గ్రామ సర్పంచ్ జంపు హరిబాబు చేతికి అందించి అంకమ్మ తల్లి పట్ల తనకున్న భక్తి విశ్వాసాలను చాటుకున్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం



**ముండ్లమూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలం బృందావనం తాండకు చెందిన వడిత లక్ష్మానాయక్ వడిత లక్ష్మీబాయిల జ్ఞాపకార్థం దర్శిలోనిషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఒడిత హనుమాన్ నాయక్, రాజి బాయి, పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న భారతి సిమెంట్స్,

## వెంకట లక్ష్మీ పద్మావతి ఏజెన్సీస్



**దర్శి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన వేడుకల్లో భారతి సిమెంట్ ప్రతినిధులు, శ్రీ వెంకట లక్ష్మీ పద్మావతి ఏజెన్సీస్ వారు పాల్గొన్నారు. దర్శి పట్టణంలో తెలుగు బాప్టిస్ట్ చర్చిలలో ఈ సందర్భంగా కేకును బహుకరించారు. వారితో పాటు ప్రత్యేకప్రేయర్‌లో పాల్గొన్నారు. ఈ ప్రార్థనలో భారతి సిమెంట్ మేనేజర్ ఎన్వీ సుబ్బారెడ్డి, టెక్నికల్ వి.శివారెడ్డి, శ్రీవెంకట లక్ష్మీ పద్మావతి ఏజెన్సీస్ ప్రొ తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైలులో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు



**దర్శి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మాజీ భారత ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి దర్శిలోని సబ్ జైలులో బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు ఏపీ రాష్ట్ర శాలి వాహన (కుమ్మరి) కార్పొరేషన్ డైరక్టర్ మాడపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ ముందుగా ఖైదీలకు క్రిస్మస్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖైదీలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు, అధ్యక్షులు వల్లభవరపు అమరేశ్వరరావు, శివ కోటాచారి, జైలర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు లోకరక్షకుడు

## - ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు



**దర్శి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

దర్శి, ముండ్లమూరు మండలాల్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా పలు గ్రామాల్లోని చర్చిలలో వేడుకలు నిర్వహించారు. దర్శి పట్టణం క్రిస్టియన్ పాలెంలో కేసపనల్లి అబ్రహం ఎల్ఈఎఫ్ చర్చిలో క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని పాస్టర్ కేసనపల్లి విజయ్ కుమార్ క్రైస్తవ సందేశం ఇస్తూ ఏసుక్రీస్తు ప్రేమా దయ, కరుణ ప్రపంచంలో కాని లోక రక్షకుడుగా మీ రొకు నేడు పుట్టిన ఉన్నారని అన్నారు. ముండ్లమూరు మండలంలోని ఉల్లగల్లు గ్రామంలోని కూడా ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు గర్నెపూడి డానియేల్, గర్నెపూడి దేవసహాయం గర్నిపూడి ప్రేమ్ కుమార్, నంబూరు సాల్మన్, గంధం రాజారావు, విశ్వాసులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**ముండ్లమూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని పసుపుగల్లు ఎస్సీ కాలనీలో గురువారం సాయంత్రం క్రీస్తు జన్మించిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కుని క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎస్సీ సోదరులు ఏర్పాటు చేసిన కోలాట కార్యక్రమాన్ని ప్రారంభించి క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ జడ్పీటీసీ టీడీపీ సీనియర్ నాయకులు వరగాని పౌలు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్అధికార ప్రతినిధి తాతపూడి తెల్లయ్య, పసుపుగల్లు సొసైటీ అధ్యక్షుడు పండుగల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఇందూరి పిచ్చిరెడ్డి, టీడీపీ నాయకులు రాజారెడ్డి,యువనాయకులు పండుగల శ్రీనివాసులురెడ్డి, పసుపుగల్లు గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# యేసును ఆరాధిస్తే అద్భుత ఫలితాలు కలుగుతాయి

## - పాస్టర్ ఆశీర్వాదం



**కొరిశపాడు , డిసెంబరు 25,ప్రభాతవార్త**

ఏసు ప్రభువు నందు విశ్వాసం ఉంచి ఆరాధిస్తే అద్భుత ఫలితాలు కలుగుతాయని పాస్టర్ ఆశీర్వాదం తెలిపారు. క్రిస్టమస్ పర్వదిన సందర్భంగా గురువారం మేదరమెట్ల లోని రెహబోతు ప్రార్థన మందిరంలో దైవజనులతోప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ పాపులను రక్షించుటకు క్రీస్తు ఈ లోకమునకు వచ్చినట్లు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ క్రీస్తును తమ రక్షకుడిగా భావించి ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలన్నారు. ఆయన యందు విశ్వాసం ఉంచి ప్రార్థిస్తే వారికి రక్షకుడుగా ఉండి వారి పాపాలను ప్రక్షాళన చేస్తారు అని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరూ ఆయన చూపించిన మార్గంలో పయనించి దేవుని కృపకు పాత్రులు అవ్వాలన్నారు అనంతరం సహోదరి సహోదరులతో కలిసి పాటలతో ప్రభువు యేసుక్రీస్తుని స్తుతించారు ఈ ప్రార్థనలో ఆయనతోపాటు బేరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ అద్దంకి మండల నూతన కమిటీ ఎన్నిక







**అద్దంకి , డిసెంబరు 25, ప్రభాతవార్త**

యూనైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) అద్దంకి మండల శాఖ కౌన్సిల్ సమావేశం శ్రీప్రకాశం ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ నూతన అధ్యక్షులు భీమని వెంకట రత్నం, ప్రధాన కార్యదర్శి బేతాల పూర్ణచంద్రరావు ఎన్నికయ్యారు. వీరితో పాటు గౌరవ అధ్యక్షులు కెఎన్‌జి శ్రీనివాసరావు, కోశాధికారి ఉలిచి రాజశేఖర్, ఉపాధ్యక్షులు తెలుకుట్ల ప్రసాద్, ఉపాధ్యక్షురాలు సుద్దపల్లి అనూషా, ఎన్నుకొన్నారు.ఈ ఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పి.రామాంజనేయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు



**అద్దంకి ,డిసెంబరు 25,ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో స్థానిక బంగ్లారోడ్డులో గల పార్టీ కార్యాలయంలో అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో కూటమి ప్రభుత్వం నాయకులు బా.జ.పా, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు పాల్గొని అటల్ బిహారి వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న భారతదేశం వాజ్ పేయి తీసుకున్న నిర్ణయాలవలనే"అటల్ ఆశయం ఈరోజు మోడి తో సుసాధ్యం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు, అద్దంకి అసెంబ్లి ఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు , అద్దంకి పట్టణ అధ్యక్షులు కాలేషాబాబు విరాట్, వాసుగురుస్వామి, మంచెళ్ళ సుబ్రహ్మణ్యం, కొత్తమాసు నాగరాజు, గుర్నాదం వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, జువ్వాజి నాగమల్లి, తమ్మన శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ అద్దంకి పట్టణ ప్రముఖ నాయకులు కోనేటి అనీల్ , సురేష్ , చౌదరి పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషనులు పంపిణీ



**అద్దంకి , డిసెంబరు 24, ప్రభాతవార్త**

భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారి వాజ్ పేయి జయంతి సందర్భంగా, గురువారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక రోటరీ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి ధన్వంతరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తమ్మన శ్రీనివాసరావు సౌజన్యంతో 5 కుట్టు మిషన్లు పేద మహిళలకు పంపిణీ చేశారు. రోటరీ అధ్యక్షులు బాచిన శివ ధర పూర్ణ చంద్రరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా,అద్దంకి బార్అసోసియేషన్ కార్యదర్శి చదలవాడ గృహలక్ష్మి,, ఆర్‌టిసి డిపో మేనేజర్ బెల్లం రామ్మోహనరావు, కరిలక్ష్మి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి అళహరి హరి ప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు,షేక్ మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు,చప్పిడి వీరయ్య,నరసింహరావు,పువ్వాడ రామ కోటేశ్వరరావు,అంజాద్‌భాషా, ఖాజావలి, లక్ష్మీరెడ్డి,పసుపులేటిఆంజనేయులు,కరిరామయ్య,చిన్నికామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. గేట్‌లో ఆల్ ఇండియా సెకండ్ ర్యాంక్ సాధించిన ఘంటసాల రవితేజ ను సన్మానించారు.

## ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు క్రిస్మస్‌లో భాగంగా

# శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ మహిళా నేత మాధవి



**సంతనూతలపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో గురువారం సాయంత్రం సంతనూతలపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు పావులూరి నారాయణ స్వామి చౌదరి తదితరులు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విజయ్ కుమార్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఆర్ జార్జి,ఏ.మాధవ్,రాజేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



26-12Pg 9_26-12Pg5.qxd 25/Dec/25 9:42 PM Page 1



## స్వదేశానికి తిరిగి వచ్చిన
# బంగ్లాదేశ్ ఆశాకిరణం

### కుటుంబం సహా ఢాకాలో దిగిన బిఎన్‌పి అధినేత తారిక్‌రెహమాన్



**ఢాకా, డిసెంబర్ 25:** బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) యాక్టింగ్ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ స్వదేశానికి తిరిగి వచ్చారు. సుమారు 17 ఏళ్ల పాటు లండన్ నుంచి పార్టీ వ్యవహారాలు పర్యవేక్షించిన ఆయన, కుటుంబంతో కలిసి ఢాకాలో అడుగు పెట్టారు. ఆయన రాక నేపథ్యంలో ఢాకా విమానాశ్రయం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. తారిఖ్ రాకను ఆ పార్టీ కార్యకర్తలు సెకండ్ ఇన్నింగ్స్ గా అభివర్ణిస్తున్నారు. వచ్చే ఏడాది బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధికారంలోకి వస్తే భారత్‌తో సంబంధాలు ఎలా ఉంటాయనే చర్చ జరుగుతోంది. షేక్ హసీనా నాయకత్వంలోని బంగ్లాదేశ్‌తో భారత్‌కు సత్సంబంధాలు ఉండేవి. ఆమె రాజీనామా చేశాక ఢిల్లీలోనే తలదాచుకున్నారు. కానీ తాత్కాలిక యూనస్ ప్రభుత్వంతో సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. బంగ్లాదేశ్ క్రమంగా పాకిస్థాన్‌కు దగ్గరవుతోంది. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. ఆ పార్టీతో భారత్‌కు చెప్పుకోదగిన సంబంధాలు లేకపోయినప్పటికీ, దానిని భారత్ ఒక ప్రజాస్వామ్య పార్టీగా పరిగణిస్తోంది.

ఆ పార్టీతో భారత్ సత్సంబంధాలు పునరుద్ధరించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తారిఖ్ రెహమాన్ తల్లి ఖలీదా జియా తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆరోగ్యం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేయగా, దీనిని నేషనలిస్ట్ పార్టీ సానుకూలంగా స్వీకరించింది. అంతేకాదు, ప్రస్తుత యూనస్ ప్రభుత్వం విధానాలను రెహమాన్ వ్యతిరేకిస్తున్నారు. జమాత్‌ఇస్లామీతో పొత్తుకు కూడా రెహమాన్ సుముఖంగా లేరు. జమాత్‌ఇస్లామీ పాకిస్థాన్ ఐఎస్ఐకి అనుకూలంగా వ్యవహరిస్తోందనే వాదనలు ఉన్నాయి.

అందుకే షేక్ హసీనా హయంలో ఈ సంస్థపై నిషేధం విధించారు. యూనస్ ప్రభుత్వం వచ్చాక తిరిగి క్రియాశీలకంగా మారింది. భారత్, పాకిస్థాన్‌లకు రెహమాన్ సమదూరం పాటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఢిల్లీ కాదు, రావల్పిండి కాదు, బంగ్లాదేశ్ తర్వాతే ఎవరైనా అని తారిఖ్ రెహమాన్ అంటున్నారు. అయితే యూనస్ మాత్రం పాక్‌కు దగ్గరగా ఉంటూ, భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.



## బస్సు బుగ్గి.. ఆరుగురు
# సజీవదహనం

- కర్ణాటక చిత్రదుర్గలో ఘోర ప్రమాదం!
- మహారాష్ట్ర, యుపిలో మరో 2 దుర్ఘటనలు, 9 మంది మృతి

**బెంగళూరు, డిసెంబరు 25:** కర్ణాటకలో జాతీయ రహదారి 48పై గురువారం తెల్లవారుజామున పెనువిషాదం చోటుచేసుకుంది. చిత్రదుర్గ జిల్లా హిరియుర్ సమీపంలో ఓ ప్రైవేట్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. మృతుల్లో ఓ మహిళ తన నలుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బెంగళూరు నుండి శివమొగ్గకు బయలుదేరిన ఈ ప్రైవేట్ బస్సు, తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో హిరియూర్ సమీపానికి చేరుకుంది. ఆ సమయంలో ప్రయాణికులందరూ గాఢ నిద్రలో ఉన్నారు. ఎదురుగా అతివేగంగా వస్తున్న ఒక ట్రక్కు ఒక్కసారిగా డివైడర్‌ను దాటుకుంటూ వచ్చి బస్సును బలంగా ఢీకొట్టింది. ట్రక్కు నేరుగా బస్సు ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా డీజెల్ లీకై మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు బస్సు అంతటా వ్యాపించడంతో ప్రయాణికులు బయటకు రావడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సు డోర్ ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చుట్టూ మంటలు, ప్రజల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది. కిటికీ అద్దాలు పగలగొట్టి కొందరు ప్రాణాలతో బయటపడగలిగారు అని ఆదిత్య అనే ప్రయాణికుడు కన్నీటి పర్యంతమయ్యాడు. బస్సు క్లీనర్ మహ్మద్ సాదిక్ బస్సు ముందు భాగంలో నిద్రిస్తుండగా, ఢీకొన్న వేగానికి బయట పడిపోవడంతో ప్రాణా లతో బయటపడ్డాడు. బస్సు డ్రైవర్‌గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మొత్తం 33 మంది ప్రయాణికులుండగా, ఆరుగురు ప్రాణాలు కోల్పోగా,

27 మంది గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత హృదయ విదారకమైన ఘటన అని అభివర్ణిస్తూ..

సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

### మహారాష్ట్రలో కారు బోల్తా, నలుగురు మృతి

**- మృతులు తెలంగాణలోని కాగజ్‌నగర్ వాసులు**

మహారాష్ట్రలో కారు అదుపుతప్పి బ్రిడ్జి పైనుంచి పడిన ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు తెలంగాణలోని కుమురం జిల్లా కాగజ్‌నగర్ వాసులుగా గుర్తించారు. ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కాగజ్‌నగర్‌కు చెందిన జాకీర్ కుటుంబం నాగ్‌పూర్‌లోని ఓ ఆస్పత్రికి వైద్యం కోసం వెళ్లి తిరిగి కాగజ్‌నగర్‌కు వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. అతివేగంతో వస్తున్న కారు చంద్రాపూర్ జిల్లా దేవాడ- సోండో సమీపంలో అదుపు తప్పి బ్రిడ్జిపై నుంచి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జాకీర్ భార్య సల్మా బేగం, కుమార్తె శబ్రీమ్తో పాటు బంధువులు ఆఫ్జా బేగం, సహారా మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను చంద్రపూర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### యుపి ఘటనలో మరో అయిదుగురు దుర్మరణం

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ రైల్వే క్రాసింగ్ వద్ద ఘోరు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్రవాహనంపై భార్యభర్తలతోపాటు తమ పిల్లలతో సాయంత్రం 6.30గం.ల సమయంలో వెళ్తుండగా షాజహాన్‌పూర్ జిల్లాలోని రహుజా రైల్వే స్టేషన్ వద్ద క్రాసింగ్ దాటుతుండగా, మోటార్ సైకిల్ ఆగిపోయింది. అదే సమయంలో లక్నో నుంచి వస్తున్న ప్యాసింజర్ రైలు వీరిని ఢీకొంది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మోటార్ సైకిల్ తుక్కుతుక్కయిపోయింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ రాజేష్ ద్వివేది ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను ఆస్పత్రికి తరలించి, కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సైనికులు ఇక ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగించొచ్చు

### నిబంధనలు సడలించిన రక్షణశాఖ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** సైనికులు సామాజిక మాధ్యమాలను వినియోగించడంపై కఠిన వైఖరి అవలంబిస్తూ వచ్చిన భారత రక్షణశాఖ తాజాగా ఈ నిబంధనలను కాస్త సడలించింది. జవాన్లు, సైనికాధికారులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించేందుకు అనుమతి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనాలు వెల్లడయ్యాయి. అయితే ఇందుకు కొన్ని షరతులు కూడా విధించినట్లు తెలుస్తోంది. తాజా సవరణలకు సంబంధించి అన్ని సైనిక యూనిట్లకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ మార్గదర్శకాలు పంపించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. కేవలం సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే సైనికులు ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగించాలని అందులో స్పష్టంగా వెల్లడించారు. పోస్టులు చేయడం, కామెంట్లు, పెట్టడం, షేరింగ్, మెసేజ్‌లకు రియాక్ట్ అవడం వంటివి చేయకుండా కఠిన ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అంటే సైనికులు కేవలం ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించవచ్చు కానీ అందులో ప్రతిస్పందించేందుకు అనుమతి ఉండదన్నమాట. ఇవే నిబంధనలు ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ వంటి ఇతర మాధ్యమాలకు కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఇక, తమ ఖాతాల్లో తప్పుదోవ పట్టించే పోస్టులు, నకిలీ సమాచారం ఉన్నట్లయితే వాటిని తక్షణమే సీనియర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. విపిఎన్‌లు, నకిలీ వెబ్‌సైట్లు, వెబ్ ప్రాక్సీలు వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉపయోగించవద్దని సైనికులను మరోసారి హెచ్చరించారు. డిజిటల్ అవగాహన, దేశ భద్రత మధ్య సైనికులు సమతూకంగా ఉండాలని ఈ మార్గదర్శకాలతో గుర్తుచేశారు. అయితే సైనికులు వీటిని వినియోగించడంపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తుంటామన్నారు. హనీట్రాప్, డబ్బు ఆశ చూపి సున్నితమైన సమాచారాన్ని దొంగలించడం వంటి ఘటనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వినియోగంపై ఆర్మీ కఠిన నిబంధనలు అమలు చేస్తోంది.



# పెళ్లిచేసుకుంటా.. కానీ కట్నం కింద పాకిస్థాన్ కావాలి

### పాక్‌లో జరిగిన ఓ సభలో వాజ్‌పేయి వాక్చాతుర్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాజ్‌పేయికి సంబంధించిన ఒక సంఘటనను గుర్తు చేసుకున్నారు. పాకిస్థాన్ మహిళ నుంచి ఊహించని ప్రతిపాదన ఎదురుకాగా, ఆయన చెప్పిన సమాధానం ఆమె నోరు మూయించిందని తెలిపారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకసారి వాజ్‌పేయి పాకిస్థాన్ పర్యటనకు వెళ్లారని, ఆయన ప్రసంగాలకు ఒక మహిళ ఆకర్షితురాలైందని తెలిపారు. వెంటనే వాజ్‌పేయి వద్దకు వచ్చి నన్ను పెళ్లి చేసుకుంటారా? అందుకు బదులుగా కశ్మీర్‌ను ఇస్తారా? అని అడిగిందని, దానికి వాజ్‌పేయి ఇచ్చిన సమాధానం ఆమెను షాక్‌కు గురి చేసిందని అన్నారు.

నేను నిన్ను పెళ్లి చేసుకోవడానికి సిద్ధమే, కానీ కట్నం కింద పాకిస్థాన్ కావాలని వాజ్‌పేయి సమాధానం చెప్పారని, ఆయన వాక్చాతుర్యానికి ఆశ్చర్యపోవడం ఆమె వంతయిందని గుర్తు చేసుకున్నారు. వాజ్‌పేయి చాలా అద్భుతంగా


ప్రసంగించేవారని, రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేసేటప్పుడు ఎన్నడూ గీత దాటకుండా వ్యవహరించేవారని అన్నారు. బీజేపీ విస్తరణను చూసి ఆయన ఎంతగానో మురిసిపోయారని తెలిపారు. బీజేపీ ఎదుగుతున్న కొద్దీ, తన కుటుంబం పెద్దవుతోందని ఆనందం వ్యక్తం చేసేవారని అన్నారు.

### హెచ్1బి వీసా ఫీజులు పెంచేందుకు ఫెడరల్‌కోర్టు అనుమతి!

**వాషింగ్టన్, డిసెంబరు 25:** అమెరికాలో స్థిరపడాలని కలలు కనే విదేశీ నిపుణులకు ట్రంప్ ప్రభుత్వం మరోసారి షాక్ ఇచ్చింది. కొత్త హెచ్1బి వీసా దరఖాస్తులపై ఏకంగా 1,00,000 డాలర్ల (సుమారు రూ. 85 లక్షలు) భారీ రుసుమును విధించేందుకు ఫెడరల్ కోర్టు అనుమతినిచ్చింది. ఈ పెంపును సవాల్ చేస్తూ యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి బెరిల్ హోవెల్ తిరస్కరించారు. ఆర్థిక, జాతీయ భద్రత దృష్ట్యా నిర్ణయాలు తీసుకునే అధికారం అధ్యక్షుడికి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం హెచ్1బి వీసా ఫీజులు 2,000 నుంచి 5,000 డాలర్ల మధ్య ఉన్నాయి. దీన్ని ఒక్కసారిగా లక్ష డాలర్లకు పెంచడం వల్ల అమెరికాలోని చిన్న, మధ్యతరహా ఐటీ కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవడం భారంగా మారనుంది. అమెరికా కంపెనీలు గ్లోబల్ టాలెంట్‌ను వాడుకోకుండా ఈ నిర్ణయం అడ్డుపడుతుందని వాణిజ్య మండలి ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే, అమెరికా పౌరులకే ఉద్యోగాల్లో ప్రాధాన్యం దక్కాలన్న ట్రంప్ విధానాలకు ఈ తీర్పు ఊతమిచ్చినట్లయింది. ఫీజుల పెంపుతో పాటు వీసా ఎంపిక ప్రక్రియలోనూ ట్రంప్ ప్రభుత్వం కీలక మార్పులు చేస్తోంది. ఇప్పటివరకు అమలులో ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త వెయిటెడ్ మోడల్‌ను తీసుకురానుంది. అత్యధిక నైపుణ్యం ఉండి, ఎక్కువ వేతనం పొందే అభ్యర్థులకే ఇకపై వీసాలు దక్కనున్నాయి. ఈ కొత్త నిబంధన 2026, ఫిబ్రవరి 26 నుంచి అమల్లోకి రానుంది. కోర్టు తీర్పుపై ఐటీ కంపెనీలు అసంతృప్తిగా ఉన్నాయి. ఈ నిర్ణయం వల్ల అమెరికా టెక్ రంగం వెనుకబడిపోతుందని అవి హెచ్చరిస్తున్నాయి. ఫెడరల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ పైకోర్టుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి.

## సంక్షిప్తంగా..

### కువైట్‌లో ఎంట్రీ, విజిట్ వీసాలపై సరికొత్త ఫీజులు



**కువైట్ సిటీ, డిసెంబరు 25:** కువైట్‌లోకి ఎంట్రీ, విజిట్ వీసాలపై సరికొత్త ఫీజులు విధించారు. కొత్త ఎగ్జిక్యూటివ్ నిబంధనల కింద ఈ వీసాలపై నెలకు 10 కువైటీ దినార్ల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. డిసెంబరు 23 నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి. ఈ కొత్త నిబంధనలు విజిటర్లు, ఇన్వెస్టర్లు, ఉద్యోగులు, రెసిడెంట్స్‌కు వర్తిస్తాయని కువైట్ హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. వీసా కేటగిరీల్లో నివాస ప్రక్రియను క్రమబద్ధీకరించే లక్ష్యంతో వీటిని తీసుకువచ్చారు. మరోవైపు విదేశీయులు తమ జననాల్ని నమోదు చేసుకోవడానికి 4 నెలల సమయం ఇచ్చారు. అది దాటితే జరిమానాలు విధించనున్నారు. మొదటి నెలలో రోజుకు 2 కువైటీ దినార్లు.. మొదటి నెల అనంతరం రోజుకు 4 కువైటీ దినార్లు చెల్లించాల్సి ఉంటుందని నిబంధనల్లో పేర్కొన్నారు. డొమెస్టిక్ వర్కర్స్‌కు సంబంధించిన నిబంధనలను అక్కడి ప్రభుత్వం రెగ్యులేట్ చేసింది. వారి 21-60 మధ్యలో ఉండాలి.

### క్రిస్మస్ రోజున చర్చి ఎదుట హనుమాన్ చాలీసా పఠనం!

**రాయ్‌బరేలి, డిసెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో క్రిస్మస్ పర్వదినం వేళ ఉద్రిక్తత చోటుచేసుకుంది. కంటోన్మెంట్ ప్రాంతంలోని ప్రముఖ బిషప్ కాన్రాడ్ స్కూల్ ప్రాంగణంలో ఉన్న చర్చి వెలుపల బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కి చెందిన సభ్యులు నిరసనకు దిగారు. పోలీసుల సమక్షంలోనే చర్చి ఎదుట బైఠాయించి హనుమాన్ చాలీసా పఠించడం స్థానికంగా సంచలనం రేపింది. బరేలీలోని బిషప్ కాన్రాడ్ పాఠశాల ఆవరణలో ఉన్న చర్చి వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు చర్చి ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి హనుమాన్ చాలీసా చదివారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేయడంతో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోయింది. చర్చిలో ప్రార్థనల సాకుతో అక్రమంగా మత మార్పిడులు చేస్తున్నారని, దీనిపై తాము నిరసన తెలుపుతున్నామని బజరంగ్ దళ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

### అలీగఢ్ క్యాంపస్‌లో టీచర్ కాల్చివేత



**ఆలిఘఢ్, డిసెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రఖ్యాత అలీఘర్ ముస్లిం విశ్వ విద్యాలయం (ఏఎంయూ) క్యాంపస్‌లో ఓ పాఠశాల ఉపాధ్యాయుడిని గుర్తుతెలియని దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. ఈ ఘటనతో యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. మృతుడిని ఏఎంయూ మాజీ విద్యార్థి, క్యాంపస్‌లోని ఏబీకే హైస్కూల్‌లో గత 11 ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రావ్ డానిశ్ (43)గా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం రాత్రి 8:50 గంటల సమయంలో డానిశ్ తన ఇద్దరు సహోద్యోగులతో కలిసి క్యాంపస్‌లో సాయంత్రం వాకింగ్‌కు వెళ్లారు. మోలానా ఆజాద్ లైబ్రరీ సమీపంలోని క్యాంటీన్ వద్దకు చేరుకోగానే, స్కూటర్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు వారిని అడ్డగించారు.

### అరుణాచల్ భారత్‌దే అన్నందుకు యూట్యూబర్ నిర్బంధం!



**బీజింగ్, డిసెంబరు 25:** చైనా పర్యటనకు వెళ్లిన ఒక భారతీయ ట్రావెల్ వ్లాగర్‌కు అక్కడ ఊహించని పరిణామం ఎదురైంది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం అంటూ గతంలో చేసిన వ్యాఖ్యల కారణంగా చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు అతడిని 15 గంటల పాటు నిర్బంధించారు. ఆన్ రోడ్ ఇండియన్ పేరుతో యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న ఈ యువకుడు తనకు ఎదురైన అనుభవాన్ని ఒక వీడియో ద్వారా పంచుకున్నాడు. ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్ద అధికారులు మొదట ప్రొఫెషనల్‌గానే వ్యవహరించారు. పాస్‌పోర్ట్‌పై స్టిక్కర్ కూడా వేశారు. కానీ, స్టాంప్ వేసే సమయంలో ఒక్కసారిగా ఉన్నతాధికారులను పిలిపించి, అతడిని నిర్బంధ ప్రాంతానికి తరలించారు. సుమారు రెండు గంటల తర్వాత గదిలోకి తీసుకెళ్లి గంటల తరబడి విచారించారు.

### కిలిమంజారో పర్వతంపై కుప్పకూలిన హెలికాప్టర్, ఐదుగురు మృతి

**డొడొమా, డిసెంబరు 25:** టాంజానియాలోని కిలిమంజారో పర్వతంపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ హెలికాప్టర్ కుప్పకలిపోవడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. కిలిమంజారో పర్వతంపై ఉన్న బరాపు క్యాంపు సమీపంలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుందని టాంజానియా పౌర విమానాయాన శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. పర్వతంపై ఉన్న వారిని వైద్య చికిత్స కోసం తరలించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొంది. మృతుల్లో ఇద్దరు విదేశీ పర్యాటకులతోపాటు డాక్టర్, టూరిస్టు గైడ్, పైలట్ ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఆ పర్యాటకులు ఏ దేశానికి చెందిన వారనే వివరాలను మాత్రం తెలపలేదు. ప్రమాదానికి కారణం తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు స్థానిక పోలీసులు అధికారి తెలిపారు.

# ఓటర్లకు కార్లు, బైక్‌లు, ఆభరణాలు!

## పుణే ఎన్నికలకు పార్టీల తాయిలాలు!



**ముంబయి, డిసెంబర్ 25:** పుణె మున్సిపల్ ఎన్నికలకు మరో మూడు వారాల గడువుండగా అభ్యర్థులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు ఖరీదైన కానుకలు, ఉచితాలను ఎరగా వేస్తున్నారు. పట్టుచీరలు మొదలు, బైక్‌లు, లగ్జరీ కార్లు, బంగారు ఆభర ణాలు, విదేశీ ట్రిప్పుల వంటివి ఆశ చూపిస్తు న్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం లక్కీ డ్రాలను నిర్వహిస్తున్నారనే వార్తలు వినిపిస్తు న్నాయి. పుణె మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జనవరి 15న జరగనున్నాయి. ఈ క్రమంలో పలు వార్డుల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ వార్డులో స్థానిక సీనియర్ నేత కొంత మంది మహిళా ఓటర్లను లక్ష్యంగా చేసుకుని వారికి కొన్ని గజాల భూమిని ఇచ్చేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందు కోసం లక్కీ డ్రా నిర్వహిస్తున్నారని, ఇప్పటికే వీటికి రిజిస్ట్రేషన్లు మొదలుపెట్టి నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్య ర్థులు అనేక వ్యూహాలు అమలు చేస్తు న్నారు. మరో డివిజన్‌లో ఓ అభ్యర్థి దంపతుల కోసం అ యిదు రోజుల పాటు థాయ్‌లాండ్ ట్రిప్ ఆఫర్ చేస్తున్నాడు. ఇతర వార్డుల్లోనూ లక్కీ డ్రా పేరుతో ఓటర్లకు బైక్‌లు, ఎస్‌యువిలు, బంగా రు ఆభరణాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరో వార్డులో మహిళలను ఆకట్టు కునేందుకు పట్టుచీరలను పంచడం మొదలుపెట్టినట్లు సమాచారం. ఇప్ప టికే ఓ వార్డులో 500 మందికి సైకిళ్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారని సమాచారం. పుణెలో క్రికెట్ అభి మానుల కోసం లీగ్ మ్యాచ్‌లు ఏర్పాటుచేసి యువ ఓటర్లకు నగదు బహు మతులు అందచేస్తున్నట్లు వార్తలు వినిపిస్తు న్నాయి. మరో చోట మెగా లక్కీ డ్రా ఏర్పాటు చేసిన ఓ అభ్యర్థి లగ్జరీ ఎస్‌యువిని బహు మతిగా పెడుతున్నారని తెలిసింది. కార్యక్ర మంలో అయిదువేల మంది పాల్గొన్నారు.

# ఇస్మాయిల్ హనియే హత్యరోజు టెహ్రాన్‌లోనే ఉన్నా!

**నాటి సంఘటనను గుర్తుచేసుకున్న కేంద్ర మంత్రి గడ్కరీ**

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ఇజ్రాయెల్‌హమాస్ యుద్ధం సమయంలో ఇరాన్‌లో హమాస్ అధినేత ఇస్మాయిల్ హనియా హత్యకు గురైన రోజు తాను టెహ్రాన్‌లోనే ఉన్నట్లు కేంద్ర మంత్రి గడ్కరీ వెల్లడించారు. ఇస్మాయిల్ హనియే హత్య వార్త ప్రపంచాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురి చేసింది. నాటి సంఘటనను కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా గుర్తు చేసుకున్నారు. హత్యకు కొన్ని గంటల ముందు హనియాను తాను కలిసినట్లు వెల్లడించారు. ఓ పుస్తకావిష్కరణలో పాల్గొన్న గడ్కరీ మాట్లాడుతూ గతేడాది జులైలో తాను ఇరాన్ పర్యటనకు వెళ్లినట్లు చెప్పారు. ప్రధాని మోదీ అభ్యర్థన మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత్ తరఫున హాజరైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా టెహ్రాన్‌లో ఫైవ్‌స్టార్ హోటల్‌లో తమకు బస ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రపంచ నాయకులు, ప్రముఖులు కూడా ఈ సమావేశానికి హాజరైనట్లు తెలిపారు. అయితే, ఎలాంటి పదవి లేకపోయినా హమాస్ చీఫ్ హనియా కూడా ఈ కార్యక్రమానికి వచ్చినట్లు వివరించారు. వివిధ దేశాధిపతులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# నా వీర్యకణాలతో గర్భందాలిస్తే! ఐవిఎఫ్ ఖర్చులు నేనేభరిస్తా!


### టెలిగ్రాం వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ సంచలన ఆఫర్



ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, రష్యన్ బిలియనీర్ పావెల్ డ్యూరోవ్ (41) ఒక సంచలన ఆఫర్‌తో ప్రకటించారు. తన వీర్య కణాలను ఉపయోగించి గర్భం దాల్చాలనుకునే మహిళలకు ఐవీఎఫ్ ఖర్చులను పూర్తిగా తానే భరిస్తానని ప్రకటించారు. అలా పుట్టిన పిల్లలందరికీ తన 17 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1.4 లక్షల కోట్లు) ఆస్తిలో సమాన వాటా ఇస్తానని వాగ్దానం చేశారు. 37 ఏళ్లలోపు వయసున్న అవివాహిత మహిళలు ఈ ఆఫర్‌కు అర్హులు. మాస్కోలోని వీర్యకణాలు నిల్వ ఉన్నాయి. అక్కడికి వచ్చే మహిళలకు అయ్యే ఐవీఎఫ్ ఖర్చులను డ్యూరోవ్ పూర్తిగా భరించనున్నారు. ఇప్పటికే ఆయనకు స్పెర్మ్ డొనేషన్ ద్వారా 12 దేశాల్లో 100 మందికి పైగా పిల్లలు, ముగ్గురు భాగస్వాముల ద్వారా మరో ఆరుగురు సంతానం ఉన్నారు. గత జులైలో తన టెలిగ్రామ్ పోస్టులో దురోవ్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, నా స్పెర్మ్ దానం వందలాది జంటలకు తల్లిదండ్రులయ్యేందుకు సహాయపడింది. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన స్పెర్మ్ కొరత తీవ్ర సమస్యగా మారింది. ఈ సమస్యను తగ్గించడంలో నేను నా వంతు పాత్ర పోషించినందుకు గర్వపడుతున్నానని రాశారు. అలెక్స్ ఫ్రిడ్‌మ్యాన్ పోడ్‌కాస్ట్‌లో నిరూపించుకోగలిగితే, 30 ఏళ్ల తర్వాత నా ఆస్తిలో వారికి వాటా లభిస్తుందని దురోవ్ స్పష్టం చేశారు. ఫ్రాన్స్‌కు చెందిన లీ పాయింట్ మ్యాగజైన్‌తో మాట్లాడుతూ, నా పిల్లల మధ్య నేను ఎలాంటి వ్యత్యాసం చూపనని పేర్కొన్నారు. భవిష్యత్తులో తన పిల్లలందరూ ఒకరినొకరు కలుసుకుని, సంబంధాలు ఏర్పరచుకునేందుకు వీలుగా తన డీఎన్ఏను ఓపెన్ సోర్స్ చేయాలనే ప్రణాళికలో ఉన్నట్లుతెలిపారు. దురోవ్ ఆఫర్‌తో మాస్కోలోని ఆల్ట్రావిటా క్లినిక్‌కు మహిళల నుంచి భారీ స్పందన వస్తోంది. ముఖ్యంగా 37 ఏళ్లలోపు వయసున్న, పెళ్లికాని మహిళలకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారు.

26-12Pg6exHMNWJQE 10_26-12Pg6exHMNWJQE.qxd 25/Dec/25 10:21 PM Page 1






| S.No | IC Location | Highway |
| --- | --- | --- |
| 1 | Kethanakonda | NH-65 |
| 2 | Vaddamanu | E-3 of Amaravati |
| 3 | Vadhamanu | E-5 of Amaravati |
| 4 | Karlapudi | E-7 of Amaravati |
| 5 | Karlapudi | E-9 of Amaravati |
| 6 | Peddaparimi | E-11 of Amaravati |
| 7 | Peddaparimi & Tadikonda | E-13 of Amaravati |
| 8 | Tadikonda | N-13 of Amaravati |
| 9 | Chinakakani | NH-16 |
| 10 | Penamaluru | NH-65 |
| 11 | Nidamanuru | NH-16 |
| 12 | Vedurupavuluru | Vijayawada West Bypass |
| 13 | Kondapalli | NH-30 |

# ఓఆర్ఆర్ భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్

**- 4 జిల్లాల్లో రైతుల నుంచి అభిప్రాయ సేకరణ**

**- పల్నాడు, ఏలూరు కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనూ**

**బాహ్యవలయ రహదారి నిర్మాణంపై అభ్యంతరాల స్వీకరణ**

విజయవాడ, డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి: అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఇప్పటికే నాలుగు జిల్లాలకు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఓఆర్ఆర్ ప్రాజెక్టు కోసం భూసేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్లను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రచురించింది. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు వచ్చే వారం కేంద్రానికి పంపనున్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్ జిల్లాకు కూడా గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుంది. ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్లు రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించే పనిని ప్రారంభించారు. రైతులు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేయడానికి ఇది ఒక అవకాశం. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయాలని చూస్తోంది. ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను (వివరాల ప్రాజెక్టు నివేదిక) కేంద్ర మంత్రివర్గం ఆమోదించేలోపు భూసేకరణ ప్రక్రియను ముగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సంబంధించి కేంద్రం ఏలూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్టీఆర్ జిల్లాలో భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది. ఇక్కడి రెవెన్యూ అధికారులు భూముల వివరాలను విబీతి।కి అందజేశారు. ఈ వివరాలను విబీతి। ఉన్నతాధికారులు పరిశీలించిన తర్వాత, ఎన్టీఆర్ జిల్లాలో కూడా భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలవుతుంది. ఇప్పటికే కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన పల్నాడు జిల్లాలో, జాయింట్ కలెక్టర్ భూ యజమానుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఏలూరు జిల్లాలో కూడా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు వచ్చే వారం నోటిఫికేషన్ జారీ చేసి, 21 రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. కొన్ని ప్రాంతాల్లో 140 మీటర్ల కంటే ఎక్కువ వెడల్పుతో భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. రోడ్డు మార్గం (ఎలైన్‌మెంట్) ప్రకారం, కొన్ని సర్వే నంబర్లలో మొత్తం భూమిని, మరికొన్నింటిలో కొంత భాగాన్ని సేకరించాల్సి ఉంటుంది. అయితే, ఆ సర్వే నంబర్లన్నింటినీ గెజిట్‌లో పేర్కొంటున్నారు. ఈ భూసేకరణ ప్రక్రియలో భూ యజమానులు తమ అభ్యంతరాలను సకాలంలో తెలియజేయాలని అధికారులు సూచిస్తున్నారు. జాయింట్ కలెక్టర్లు రైతులు, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చిన పెగ్ మార్కింగ్ చేయిస్తారు. ఈ ప్రక్రియలో జాయింట్ కలెక్టర్లు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. వారికి రాతపూర్వకంగా సమాధానం చెప్పిన తర్వాతే భూమిని కొలవడానికి రంగం సిద్ధం చేస్తారు. భూమిని కొలిచేటప్పుడు, కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్గం (ఎలైన్‌మెంట్) ప్రకారమే చేస్తారు. జీపీఎస్ అనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, భూమి యొక్క ఖచ్చితమైన స్థానాలను గుర్తిస్తారు. రోడ్డు కోసం 140 మీటర్ల వెడల్పులో, దాని మధ్య భాగం నుంచి ఇరువైపులా 70 మీటర్ల చొప్పున గుర్తులు (పెగ్స్) పెడతారు. ఈ గుర్తులు పెట్టడం వల్ల ఏ సర్వే నంబరులో ఎంత భూమి తీసుకోవాలి, ఆ భూమి వ్యవసాయానికి పనికొచ్చేదా లేక ఎండిన భూమా, అందులో ఏవైనా చెట్లు ఉన్నాయా, ఇళ్లు కట్టుకున్నారా వంటి విషయాలు స్పష్టంగా తెలుస్తాయి. ఈ వివరాలన్నీ రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు కలిసి ఒక ప్లాన్‌గా తయారుచేస్తారు. ఈ ప్లాన్‌ను సంయుక్త కలెక్టర్‌కు ఇస్తారు. సంయుక్త కలెక్టర్లు ఈ ప్లాన్‌ను భూమిరాశి అనే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. అన్ని వివరాలను పరిశీలించిన తర్వాత, కేంద్రం తుది నోటిఫికేషన్ (3డి నోటిఫికేషన్) జారీ చేస్తుంది. కేంద్ర మంత్రివర్గం ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడు ఈ నోటిఫికేషన్ వస్తుంది. ఆ తర్వాత, భూమి యజమానులు తమ భూమికి సంబంధించిన పత్రాలు, ఆధారాలు చూపించి, ఆ భూమి తమదేనని నిరూపించుకోవాలి. చివరగా, ఏ సర్వే నంబరులో ఎంత భూమి తీసుకుంటున్నారో, దానికి ఎంత డబ్బు చెల్లిస్తారో నిర్ణయించి, అధికారికంగా అవార్డు (పాస్) చేస్తారు.



## రాయలసీమ రైతు బతుకు 'నాగేటి తడి'

తిరుపతి విద్య, డిసెంబరు 25 ప్రభాతవార్త: యస్వీయూ విశ్రాంత ఆచార్యుడు నాగోలు కృష్ణారెడ్డి రాసిన దీర్ఘకవితా సంపుటి నాగేటి తడి" దీర్ఘకవిత పుస్తకాన్ని యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆవిష్కరించారు. ఉపన్యాసకులుగా ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి, భూమన్ పాల్గొన్నారు. పుస్తక సమీక్షను తెలుగు విభాగం విశ్రాంత ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ చేశారు. ఈ కార్యక్రమాన్ని యస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ సంచాలకులు ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య అప్పారావు మాట్లాడుతూ, సాహిత్యంతో సంబంధం లేకపోయినా ఒక్కసారి ఈ కవిత్వం చదివితే రైతు రూపం, కష్టాలు పూర్తిగా తెలుస్తాయని, తాను పుట్టి పెరిగిన ఉత్తరాంధ్ర రైతుల జీవితం లాగానే రాయలసీమ రైతుల దయనీయంగా కనిపిస్తోందని అన్నారు. రైతులు వర్షం కోసం, గిట్టుబాటు ధర కోసం పడుతున్న బాధలను రచయిత చక్కగా వివరించారు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ తాను కూడా రైతు బిడ్డగా జీవించానని, ఇప్పటికీ చిత్తూరు దగ్గర తమ ఊరికి వెళితే కొంత సమయమైనా పొలంలో వుంటానని అన్నారు. సూర్యుడి కంటే ముందు లేసే రైతు జీవితం తాను గ్రామంలో చూసిన విధంగా కృష్ణారెడ్డి కవిత్వం ఉందని అన్నారు. ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి మాట్లాడుతూ రైతు గురించి చెప్పాలంటే రైతు జీవితం అనుభవించి ఉండాలని, పుస్తక కర్త తన తండ్రి రైతుగా పడిన బాధలను అక్షరబద్ధం చేసినా, అది అందరికీ చెందిందని అన్నారు. ఆ సభలో ఆహ్వానం డా రాజశేఖర్, వందన సమర్పణ సంతోష్ కుమార్ చేశారు. రచయితలు రాసాని, కొత్వాలు అమరేంద్ర, కృష్ణస్వామి రాజు, మల్లీశ్వర రావు, మన్నవ గంగాధర ప్రసాద్, పూర్వ రిజిస్ట్రార్లు సత్యవేలు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆచార్య గోవిందరాజు, నూనె అంకమ నాయుడు పలువురు సాహితీ ప్రముఖులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.



## వ్యవసాయ పనుల్లో మంత్రి నిమ్మల

పాలకొల్లు, డిసెంబరు 25 ప్రభాతవార్త: రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు రైతుగా మారారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ, శాఖాపరమైన పనులు, పార్టీ బాధ్యతలతో రోజుకు 18 గంటల పాటు అహర్నిశలు కష్టపడే మంత్రి రామానాయుడు.. కొద్దిపాటి తీరిక లభించినప్పుడల్లా తనకు అత్యంత ఇష్టమైన వ్యవసాయ పనుల్లో నిమగ్నం అవుతున్నారు. క్రిస్మస్ సందర్భంగా లభించిన స్వల్ప సెలవును సద్వినియోగం చేసుకుని ఆయన తన సొంతూరు ఆగర్తిపాలెంలో ఉన్న పొలానికి వెళ్లారు. ట్రాక్టర్‌తో దుక్కు దున్ని, గట్టు లంకలు వేస్తూ స్వయంగా వ్యవసాయ పనులు చేశారు. ఈ అనుభవం తనకు ఎంతో తృప్తిని, ఆనందాన్ని కలిగించిందని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే అయినా, మంత్రి అయినా.. తీరిక దొరికినప్పుడు ఒక గంటైనా, ఒక పూటైనా వ్యవసాయ పనులు చేస్తే రైతు కష్టం, వ్యవసాయ విలువ నిజంగా అర్థమవుతుంది" అని మంత్రి అభిప్రాయపడ్డారు. చిన్నప్పటి నుంచీ తండ్రి వద్ద నేర్చుకున్న వ్యవసాయ పనులను, అవకాశం దొరికిన ప్రతిసారి చేస్తూ.. అన్నం పెట్టే అన్నదాత కృషిలో తానూ భాగస్వామిగా ఉండడం వ్యక్తిగతంగా ఎంతో సంతృప్తినిస్తుందని డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## ఐదేళ్లు దాటిన పిల్లలకు ఆధార్ కార్డ్ అప్డేట్ తప్పనిసరి




విజయవాడ, డిసెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పథకాలు, ధ్రువపత్రాలు, స్కాలర్‌షిప్‌లు వంటి వాటికి ఆధార్ కార్డు చాలా ముఖ్యం. చిన్నతనంలో ఆధార్ కార్డు తీసుకున్నా, ఐదేళ్లు దాటిన పిల్లలు, అలాగే 15 ఏళ్లలోపు ఒకసారి తప్పనిసరిగా అప్‌డేట్ చేయించుకోవాలి. ఈ విషయంలో నిరక్ష్యం చేస్తే ప్రభుత్వ సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా, ఐదేళ్లు దాటిన చిన్నారులకు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలి. అలాగే 15 సంవత్సరాలలోపు పిల్లలు, ఎప్పటి నుంచో అప్‌డేట్ చేయని ఆధార్‌లను ఈకేవైసీ ద్వారా అప్డేట్ చేసుకోవాలని యుఐడిఎఐ సూచించింది. పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు ఇచ్చే బాల ఆధార్‌లో వేలిముద్రలు, ఐరిస్ వంటివి ఉండవు. కేవలం పేరు, ఫోటో, పుట్టిన తేదీ మాత్రమే ఉంటాయి. తల్లిదండ్రుల వివరాలతో ఈ బాల ఆధార్ జారీ చేస్తారు. అయితే, పిల్లలకు ఐదేళ్లు నిండిన తర్వాత, వారి వేలిముద్రలు, ఐరిస్‌తో బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇది ఆధార్‌ను ఎప్పటికప్పుడు సరిగ్గా ఉంచుకోవడానికి సహాయపడుతుంది. పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు ఇచ్చే బాల ఆధార్‌లో వేలిముద్రలు, ఐరిస్ వంటివి ఉండవు. కేవలం పేరు, ఫోటో, పుట్టిన తేదీ మాత్రమే ఉంటాయి. తల్లిదండ్రుల వివరాలతో ఈ బాల ఆధార్ జారీ చేస్తారు. పిల్లలకు ఐదేళ్లు నిండిన తర్వాత, వారి వేలిముద్రలు, ఐరిస్‌తో బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇది ఆధార్‌ను ఎప్పటికప్పుడు సరిగ్గా ఉంచుకోవడానికి సహాయపడుతుంది. ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయించినట్లయితే, వారు ఐదేళ్లు దాటిన తర్వాత తప్పనిసరిగా బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలి. దీనిని మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబీయూ) అని పిలుస్తారు. ఇది పిల్లలకు సంబంధించిన మొదటి బయోమెట్రిక్ అప్‌డేట్. ఈ ప్రక్రియలో, పిల్లల పూర్తి డేటాను మళ్లీ సమర్పించాల్సి ఉంటుంది. అయితే, ఈ అప్‌డేట్ వల్ల పిల్లల ఆధార్ నంబర్‌లో ఎలాంటి మార్పు ఉండదు. ఒకవేళ పిల్లల ఆధార్‌ను అప్‌డేట్ చేయించకపోతే, వారి ఆధార్ నంబర్ పనిచేయడం ఆగిపోతుంది (డీయాక్టివేట్ అవుతుంది). ఐదేళ్లు దాటిన పిల్లల ఆధార్ అప్‌డేట్‌ను, వారి ఏడేళ్లు నిండేలోపు, అంటే రెండేళ్ల వ్యవధిలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలి. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోని చిన్నారుల సమాచారాన్ని సేకరించింది. ఈ సమాచారాన్ని గ్రామ, వార్డు సచివాలయాల వారీగా పంపించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేయించుకోవడానికి సచివాలయ ఉద్యోగులను నేరుగా కలవాలి. ఈ అప్‌డేట్ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేక ఆధార్ శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ శిబిరాల ద్వారా కూడా పిల్లల బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చు.



లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి

## శ్రీకాళహస్తిలో క్రిస్‌మస్ వేడుకలు

శ్రీకాళహస్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త: ఏసు ప్రభు ప్రేమా నురాగాలు, అందరికి పంచారని, ఆయన ఆచరించిన మార్గాన్ని ఆచరిస్తూ అందరి అభివృద్ధికి పాటుపడదామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతేకాక ఫాదర్ ఆశీర్వచనాలను అందుకున్నారు. పలువురు చిన్నారులు ఆయనతో సెల్ఫీలు దిగటానికి ఉత్సాహం చూపారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్‌మస్ పండుగను పురస్కరించుకుని గురువారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించారు. లూథరన్‌చర్చి, కేథలిక్ చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలుఅంశాలతో నాటకాలను ప్రదర్శించారు.



## ప్రధాని మోడీతోనే బిసిలకు న్యాయం

**- బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య**

విజయవాడ, డిసెంబరు 25 ప్రభాతవార్త: చట్టసభలలో బిసిల రిజర్వేషన్ల సాధనకు ప్రతి ఒక్క బిసి తమ ఆత్మ గౌరవ పోరాటంగా బిసి బిల్లు సాధనకు కృషి చేయాలని దేశవ్యాప్తంగా ఉధృతంగా ఉద్యమించాలని బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ సభ అధ్యక్షతన నిర్వహించిన బిసి కుల సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆర్ కృష్ణయ్య పాల్గొని ప్రసంగించారు. బిసిల పక్షపాతి అయిన దేశ ప్రధాని నరేంద్ర మోడీతోనే బిసిలకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామని, ఉక్కు సంకల్పంతో బిసిలందరూ బిసి బిల్లు కోసం పోరాడాలన్నారు. త్వరలో మారేష్ అధ్యక్షతన విశాఖపట్నం, తిరుపతి విజయవాడల్లో బిసి కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేస్తామని, తదుపరి అన్ని బిసి కుల సంఘాలను కలుపుకొని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటిస్తామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడుపై బిసి కుల సంఘాలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కులగణన ప్రారంభించి బిసిల జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని, పూర్తిస్థాయిలో బిసి కార్పొరేషన్లు ప్రకటించడంతో పాటు జనాభా ప్రకారం బడ్జెట్ కేటాయించాలన్నారు. మారేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉన్న బిసి ప్రజాప్రతినిధులందరూ బిసిల రిజర్వేషన్లు సాధనకు ముఖ్యమంత్రితో చర్చలు జరపాలన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో బిసిలకు న్యాయం జరగాలంటే కులగనున్న ప్రక్రియ సక్రమంగా జరగాలి కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 139 పైగా కుల సంఘాలు కులగరన కోసం ఎదురుచూస్తున్నాయని. కుల గణన తేదీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో జక్క శ్రీనివాస్ యాదవ్, యార్లగడ్డ సందీప్, ఎల్ల బాబు, తోకల రవి, ఆకునూరు సుబ్బారావు, నాగేంద్ర, వీరన్న, 50పైగా బిసి కుల సంఘాలు, కుల సంఘాల ముఖ్య నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలోనే రాపూరును ఉంచాలి

రాపూరు (నెల్లూరు), డిసెంబరు 25 ప్రభాతవార్త: రాపూరు మండలాన్ని ఇప్పుడు వున్న విధంగానే నెల్లూరు జిల్లాలోనే కోనసాగించాలంటూ రాపూరు జాయింట్ యాక్షన్ కమిటీ గత వారం రోజులుగా చేస్తున్న దీక్షలు గురువారం నాడు తీవ్రతరం దాల్చాయి. రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కోనసాగించాలంటూ చేస్తున్న దీక్షలకు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిలు మద్దతు ప్రకటించారు. గురువారం రాపూరును నెలూరు జిల్లాలోనే కోనసాగించాలంటూ చేస్తున్న దీక్షలకు రాపూరులోని వర్తక, వ్యాపారులు, పలువురు ప్రవేటు వైద్యులు, ఆర్‌యంపీ వైద్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘాలు, ఎలక్ట్రిషియన్ వర్కర్స్ అసోషియేషన్, మోటర్ యూనియన్ అసోసియేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలైన యూటిఎఫ్, ఎపిటిఎఫ్ సంఘాలు, హామాలి వర్కర్స్, ఆటో డ్రైవర్‌ల యూనియన్ సభ్యులు, రిటైర్డ్ ఏంప్లాయిస్ యూనియన్‌లు వారి పూర్తి మద్దతు తెలుపుతూ తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు అంటూ నినాదాలు చేశారు.




## కలువాయిని మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలి

కలువాయి (నెల్లూరు), డిసెంబరు 25 ప్రభాతవార్త: ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ పరిధిలోకి మార్చేందుకు ప్రభుత్వం నుండి విడుదలైన గెజెట్‌ను తెలుసుకొని వ్యతిరేకిస్తూ కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే,ఆత్మకూరు డివిజన్ పరిధిలోనే కొనసాగేలా ప్రభుత్వం నుండి సానుకూల మైన స్పందన రావాలని అన్ని వర్గాల ప్రజలు కలువాయి మండలంలో గత 25 రోజుల నుండి చేస్తున్న నిరసనలు, నిరాహారదీక్షలు రోజురోజుకి ఉదృతమౌతున్నాయి. స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్ష, గురువారానికి 17 వ రోజుకు చేరింది. అదే విధంగ గ్రామంలోని యువకులు పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహించి సేవ్ కలువాయి అంటు నినాదాలతో తిరుపతి మాకొద్దు నెల్లూరు జిల్లానే ముద్దు అంటు గ్రామంలో హోరెత్తించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మాప్రాంత వాసులకు న్యాయం చేయాలని నిరసన కారులు ఆవేదన వ్యక్త చేస్తున్నారు.



## అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ఆటా లిటరరీ ఎక్స్‌లెన్స్ అవార్డు

అనంతపురం, డిసెంబరు 25 ప్రభాతవార్తబ్యూరో: సాహితీ సాంస్కృతిక రంగాలలో రెండు దశాబ్దాలుగా డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న విశేష కృషిని గుర్తించి అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) వారు ఆటా ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రకటించారు. హైదరాబాదులో జరుగుతున్న ఆటా వేడుకలు సందర్భంగా డిసెంబరు 27న రవీంద్ర భారతిలో జరగనున్న ముగింపు ఉత్సవసభలో అవార్డును హరినాథరెడ్డి అందుకోనున్నారు. డా అప్పిరెడ్డి హరినాథరెడ్డి రాయలసీమ ప్రాంతంలో వెలుగులోకి రాని అనేక సాహితీ సాంస్కృతిక అంశాలను, పత్రికలను వెలుగులోకి తెచ్చారు. సాధన పత్రికపై వీరు వెలువరించన పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కారం కూడా 2014లో అందుకున్నారు. సాహిత్య పరిశోధనతో పాటు నిరంతరం రాయల సామాజిక సమకాలిన విషయాలపై వందలాది వ్యాసాలు రాసారు. కేవలం సాహిత్య పరిశోధనలకే పరిమితం కాకుండా వేమన అధ్యయన అభివృద్ధి కేంద్రం, రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన ఫౌండేషన్ తదితర సంస్థలు స్థాపించి విస్తృతంగా సాహితీ కార్యక్రమాలు, రాయలసీమ సాంస్కృతికోద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత దశాబ్దకాలంగా రాయలసీమ మహాకవిసమ్మేళనాలు, సీమ సాహితీ పోటీలు, తెలుగు భాషా సాహిత్య కార్యక్రమాలు, ఉపన్యాసాలు, సదస్సులు, ప్రదర్శనలు నిర్వహిస్తూ కొత్తతరం సాహిత్యరంగంలోకి రావడానికి కృషి చేసారు. వేమన భావాజాలం విద్యార్థులలోకి తీసుకెళ్ళడానికి ప్రతి ఏడాది వంద విద్యాసంస్థలలో పద్యపోటీలు నిర్వహిస్తున్నారు. ఆటా ఆహ్వానంపై చికాగో, నాటా ఆహ్వానంపై డల్లాస్ వెళ్లి సాహితీసభలలో పాల్గొన్నారు. అక్కడ అనేక సంస్థల నుండి ఇదివరకే పురస్కారాలు కూడా అందుకున్నారు.

# నెల్లూరులో నడిరోడ్డుపై ఒకరి ఆత్మహత్యాయత్నం



నెల్లూరు క్రైమ్, డిసెంబరు 25 ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని కనకమహాల్ సెంటర్ వద్ద గల ఓ షాపింగ్ మాల్ ఎదుట పట్టపగలు అందరూ చూస్తుండగా ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం వడ్డేశ్వరం గ్రామానికి చెందిన అమీర్‌వలి వృత్తిరీత్యా బేల్దారి మేస్త్రి. ఆయన బేల్దారి పనుల నిమిత్తం నెల్లూరుకు వచ్చారు. ఇక్కడ పని దొరకకపోవడంతో మానసిక ఆందోళనలో ఉదయం 10.30 గంటల సమయంలో నగరంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్ ముందు మెయిన్ రోడ్ ఒక చిన్న కత్తితో తన మెడ, కడుపు భాగాల్లో తానే కోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈ ఘటనపై 112 కాల్ అందగానే సంతపేట పోలీస్ స్టేషన్ సిఐ వైవి సోమయ్య తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, అమీర్ వలిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా లేదని వైద్యులు తెలిపారు. సంఘటన విషయం బాధితుని కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. నడిరోడ్డుపై పట్టపగలు జనసమ్మర్ధం ఉన్న ప్రాంతంలో వ్యక్తి కత్తితో తనకు తానే ఆత్మహత్యకు పాల్పడుతూ ఉండడాన్ని పాదచారులు, బైక్‌లపై వెళ్లేవారు గమనిస్తున్నప్పటికీ ఎవరు అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం విచారకరం.



# రాజంపేటలో గంజాయి ముఠా అరెస్ట్

రాజంపేట, డిసెంబరు 25 ప్రభాతవార్త: ఓ డాబా కేంద్రంగా గంజాయి విక్రయించే ముఠాను మల్లూరు పోలీసులు గుట్టురట్టు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి స్థానికంగానూ, లారీల డ్రైవర్ల ద్వారాను సరఫరా చేసేవారు. మన్నూరు సిఐ జే.ప్రసాద్ బాబు వివరాల మేరకు సమాచారం ఇలాఉంది. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా గంజాయి పై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. అందులో భాగంగా మన్నూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. గంజాయి తాగే వారిపై, విక్రయించే వారిపై నిఘా పెట్టారు.

రాజంపేట, పుల్లంపేట మండలాల్లో గంజాయి సరఫరా అవుతుందని తెలిసింది. బోయినపల్లిలో ఓచోట గుంపులు గుంపులుగా యువకులు ఉన్నారని సీఐకి సమాచారం అందింది. సిబ్బందితో కలిసి దాడి చేశారు. అక్కడ గంజాయి విక్రయించే వారు దొరికారు. 10 కేజీల గంజాయి దొరికింది. తిరుపతి జిల్లా వడమాల పేట కు సమీపంలో డాబాలో గంజాయి కేంద్రంగా సరఫరా అవుతుందని బయటపడింది. బీహార్ కు చెందిన రంజిత్ కుమార్ మహదేవ చౌదరి డాబాలో పనిచేస్తూ గంజాయి ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించి సరఫరా చేసేవారు. స్థానికంగానూ, డాబాకు వచ్చే డ్రైవర్లకు విక్రయించేవారు.

పోలీసుల దాడిలో వీరిద్దరితో పాటు వడమాల పేట మండలం లక్ష్మీపురం కు చెందిన రావెళ్ల కృష్ణమోహన్ ,రైల్వే కోడూరు మండలం సమతా నగర్ కు చెందిన మాడగడపాల దియా, పుల్లంపేట చెందిన దాసరి అరుణ్, దలవాయిపల్లి చెందిన కట్టే ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజంపేట మండలం ఇసుకపల్లి రోడ్‌లో లక్ష్మీపురంలో నివాసం ఉంటున్న పిడుగు అజయ్ లను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ఆరు సెల్‌ఫోన్‌లు, మూడువేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.

26-12P g7exHMNWJQE 11_26-12P g7exHMNWJQE.qxd 25/Dec/25 11:02 PM Page 1





భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న కాణిపాకం ఆలయం

## కాణిపాకంలో పెరిగిన భక్తుల రద్దీ

కాణిపాకం, డిసెంబరు 25 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయం గురువారం పోటెత్తిన భక్తుల రద్ధీతో జనసంద్రంగా తయారైంది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు, వరుస సెలవు రోజుల్లో భక్తుల రద్దీ వుంటుంది. అయితే గత కొద్ది రోజులుగా శబరిమల ఆలయంలో దర్శనాలు ప్రారంభం కావడంతో అయ్యప్ప దర్శనం కోసం వెళ్ళిన భక్తులు మరో వైపు ఓంశక్తి మాలధారణ చేసిన భక్తులు కాణిపాకం ఆలయ దర్శనార్థం భారీగా తరలివచ్చారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు కాణిపాకం స్వామి దర్శనం కోసం పెద్దఎత్తున తరలివచ్చారు. సాధారణ భక్తులతో పాటు తిరుమల వెళ్ళే తీర్థజనం, అయ్యప్ప, ఓంశక్తి భక్తులు తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. భక్తులు వేకువజామున నుండి స్వామి దర్శనంకోసం క్యూలైన్లలో బారులు తీరి నిలబడడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ క్యూకాంప్లెక్స్, క్యూలైన్లు పూర్తిగా నిండిపోవడంతో ఆలయం వెలుపల భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం బారులు తీరి వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో గంటల తరబడి వేచివుండడం గమనార్హం. సర్వదర్శనం భక్తులు సమారు నాలుగు గంటలకు పైగా కూలైన్లలో స్వామివారి దర్శనం కోసం వేచివుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని జనసంద్రంగా మారింది. దీనితో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.


## దుర్గమ్మవారి సేవలో హైకోర్టు జడ్జి



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 25 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్ దంపతులు, వారి కుటుంబసభ్యులతో కలిసి గురువారం దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఇఓ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారిని దర్శించుకోటానికి గురువారం పెద్ద ఎత్తున భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఇఓ వికె శీనా నాయక్ సిసి కెమేరాల ద్వారా సమీక్షిస్తూ అధికారులకు, సిబ్బందికి ఆదేశాలిస్తూ భక్తులకు సులభంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు.

### ఆన్‌లైన్ లావాదేవీల్లో దుర్గమ్మవారి ఆలయం మొదటిస్థానం

శ్రీ దుర్గమ్మవారి ఆలయం ఆన్‌లైన్ లావాదేవీల్లో మొదటిస్థానాన్ని పొందింది. గురువారం 4218 ఆన్‌లైన్ ద్వారా అందించి ఈ ఘనతను సాధించిందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.




## కంబోడియాలో విష్ణుమూర్తి విగ్రహం కూల్చివేత

ఫ్నోమ్‌ఫెన్, డిసెంబరు 25: థాయిలాండ్, కంబోడియా మధ్య సరిహద్దు వివాదం కొనసాగుతుండగానే మరో కొత్త వివాదం రగిలింది. తమ భూభాగంలోని విష్ణుమూర్తి విగ్రహాన్ని థాయిలాండ్ ధ్వంసం చేసిందని కంబోడియా తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ అంశం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. వివాదాస్పద అన్‌సెస్ ప్రాంతంలో ఉన్న విష్ణుమూర్తి విగ్రహాన్ని థాయిలాండ్ కూల్చివేసిందని కంబోడియా లోని ప్రీ విహార్ ప్రతినిధి లిమ్ చన్‌పన్హా ఆరోపించారు. 2014లో నిర్మించిన ఈ విగ్రహం కంబోడియా భూభాగంలోనే ఉందని, థాయిలాండ్ సరిహద్దుకు కేవలం 100 మీటర్ల దూరంలో సోమవారం ఈ ధ్వంసం జరిగిందని ఆయన వివరించారు. హిందువులు, బౌద్ధులు పూజించే పురాతన ఆలయాలు, విగ్రహాలను కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. విగ్రహాన్ని బుల్డోజర్ (బ్యాక్‌హో లోడర్)తో కూల్చివేస్తున్న దృశ్యాలున్న వీడియో ఒకటి వైరల్ అయింది. ఈ వీడియోను కృత్రిమ మేధస్సు (ఎఐ) తో ఎడిట్ చేయలేదని ఏఎఫ్‌పీ తన నివేదికలో పేర్కొంది. ఈ ఆరోపణలపై థాయిలాండ్ అధికారులు ఇంకా స్పందించలేదు. ఘటనపై భారత్ కూడా ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదని బ్యాంకాక్‌లోని భారత రాయబార కార్యాలయ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించడంపై సైనిక అధికారులు చర్చలు ప్రారంభించారు. గత 16 రోజులుగా జరిగిన భీకర ఘర్షణల్లో 86 మంది మరణించడంతో ఈ చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి

# ఆర్టికల్ 370 రద్దు గర్వకారణం

## ప్రేరణ స్థల్‌ను ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోడీ

లక్నో, డిసెంబరు 25: ఆర్టికల్ 370 గోడను కూల్చివేసే అవకాశం తమ ప్రభుత్వానికి లభించినందుకు బిజెపి గర్విస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా లక్నోలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రేరణ స్థల్‌ను ప్రారంభించిన అనంతరం మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. శ్యామ్ ప్రసాద్, దీన్‌దయాళ్, వాజ్‌పేయి విగ్రహాలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం సృష్టించిన సుపరిపాలన వారసత్వాన్ని ఇప్పుడు, కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో కొత్త శిఖరాలకు తీసుకువెళ్తున్నామని అన్నారు. దేశ మహనీయులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని విమర్శలు గుప్పించారు. "స్వాతంత్ర్యం తర్వాత జరిగిన మంచి పనులన్నీ ఒకే కుటుంబానికి ఆపాదించారు. అంతటా ఒకే కుటుంబానికి చెందిన విగ్రహాలను ఏర్పాటు చేశారు. దేశంలో ఇద్దరు దేశాధినేతల వ్యవస్థను శ్యామ్ ప్రసాద్ తిరస్కరించారు" అని ప్రధాని అన్నారు. ప్రభుత్వ పథకాలు వివక్ష లేకుండా పేదలందరికీ చేరేలా చూడటానికి తమ ప్రభుత్వం పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ స్ఫూర్తిని తన లక్ష్యంగా చేసుకుందని మోడీ వివరించారు. 2014కు ముందు సుమారు 25 కోట్ల మంది ప్రజలు సామాజిక భద్రతా పథకాల పరిధిలో ఉండేవారు, అయితే నేడు ఈ సంఖ్య 95 కోట్లకు పెరిగిందన్నారు. అటల్‌జీ హయాంలోనే గ్రామగ్రామాన రోడ్ల నిర్మాణానికి బీజం పడిందన్నారు. 2000 ఏడాది నుంచి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో 8 లక్షల కి.మీ మేర రోడ్ల నిర్మాణం జరిగాయని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలోనే దాదాపు 4 లక్షల కి.మీ మేర గ్రామాల్లో రోడ్ల నిర్మాణం జరిగిందని తెలిపారు. దేశంలో ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణం మరింత పుంజుకుందని, అటల్ జీ హయాంలోనే ఢిల్లీలో మెట్రో ప్రారంభమైందని చెప్పారు. ఉత్తరప్రదేశ్ డిఫెన్స్ కారిడార్ రక్షణ ఉత్పాదనలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందే రోజు ఎంతో దూరంలో లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత 12ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## వాజ్‌పేయికి ప్రధాని మోడీ నివాళి

న్యూఢిల్లీ, డిసెంబరు 25: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా వాజ్‌పేయి స్మృతివనం 'సదైవ్ అటల్' వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోడీతోపాటు పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు జెపి నడ్డా, నిర్మలా సీతారామన్, రాజీవ్ రంజన్ సింగ్, ఇతర మంత్రులు, ఎంపిలు, ఢిల్లీ సిఎం రేఖా గుప్తా, బిజెపి కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు వాజ్‌పేయికి నివాళి అర్పించారు. "వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఢిల్లీలోని ఆయన స్మారక చిహ్నం సదైవ్ అటల్‌ను సందర్శించి నివాళి అర్పించే అవకాశం లభించడం తన అదృష్టం. ప్రజాసేవకు, దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం దేశ ప్రజలను ఎల్లప్పుడూ ప్రేరేపిస్తూనే ఉంటుంది" అని ప్రధాని మోడీ అన్నారు. అలాగే సోషల్ మీడియా ఎక్స్‌లో "వాజ్‌పేయి తన జీవితాన్నంతా సుపరిపాలన, దేశ నిర్మాణానికి అంకితం చేశారు" అని ట్వీట్ చేశారు.

## క్రిస్మస్ ప్రార్థనల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ

న్యూఢిల్లీ, డిసెంబరు 25: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని దేశ ప్రజలకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ట్వీట్ చేశారు. అందరూ శాంతి, కరుణ, ఆశలతో జీవితాల్లో పురోగమించాలని ఆకాంక్షించారు. ఆనందోత్సాహాలతో క్రిస్మస్ను జరుపుకోవాలన్నారు. యేసు క్రీస్తు బోధనలు సేవాభావాన్ని, సామాజిక సామరస్యాన్ని, సోదర భావాన్ని, పరస్పర గౌరవాన్ని బలోపేతం చేయడానికి దోహదపడతాయని ప్రధాని తెలిపారు. అలాగే గురువారం ఉదయం ఢిల్లీలోని ప్రఖ్యాత క్యాథడ్రల్ చర్చ్ ఆఫ్ రిడెంపక్షన్‌లో నిర్వహించిన క్రిస్మస్ ప్రార్థనల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ శ్రేయస్సు కోసం ఢిల్లీ బిషప్ పాల్ స్వరూప్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈవివరాలను తెలుపుతూ ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ ఒక ట్వీట్ చేశారు.



## ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతి

### సంసద్ ఖేల్ మహోత్సవ్ ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, డిసెంబరు 25: యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ లక్ష్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో 'సంసద్ ఖేల్ మహోత్సవ్' నిర్వహిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. సంసద్ ఖేల్ మహోత్సవాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతి 2014లోనే అంతమైందని, ఇప్పుడు కష్టపడేతత్వం, నైపుణ్యం ఉన్న పేద పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని అన్నారు. ఈ సంసద్ ఖేల్ మహోత్సవ్ ద్వారా వేలాది ప్రతిభావంతులైన క్రీడాకారులను దేశం గుర్తిస్తున్నదని ప్రధాని చెప్పారు. 2014కు ముందు క్రీడాకారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు ఉండేవని, ఆ విధానానికి ముగింపు పలికి దశాబ్దమైందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మెరుగయ్యాయని తెలిపారు. ప్రస్తుతం పేద పిల్లలు కూడా ప్రతిభ, కష్టపడే తత్వంతో క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు. 2014కు ముందు క్రీడల కోసం దేశ బడ్జెట్లో రూ.1200 కోట్లు కేటాయిస్తే.. ఆ తర్వాతి కాలంలో రూ.3 వేల కోట్ల కంటే ఎక్కువ కేటాయిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ప్రత్యేక పథకాల ద్వారా అథ్లెట్లకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు.

# సబ్సిడీ రుణాలేమయ్యాయి?

● ఇంటర్వ్యూలు నిర్వహించారు... లబ్ధిదారులను ఎంపిక చేశారు... చెక్‌లు ఇచ్చారు ● రుణాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బిసి లబ్ధిదారులు ● చిత్తూరు జిల్లాలో నేటికీ బిసిలకు రుణాలు మంజూరుకాని వైనం

చిత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు పేరిట మరోసారి వెనుకబడిన తరగతుల వారిని బకరాలను చేసింది. రాష్ట్రంలో గతంలో ఐదేళ్ళ పాటు అధికారంలో వున్న వైకాపా ప్రభుత్వం బిసీలను విస్మరించిందని, తాము అధికారంలోకి వస్తే బిసీలకు స్వర్ణయుగమేనని ఎన్నికల ముందు కల్లిబొల్లి మాటలు చెప్పి ఊదరగొట్టిన ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తన అసలు రూపం మరోసారి బహిర్గతపరచింది. రాష్ట్రంలో గతంలో అధికారంలో వున్న వైకాపా ప్రభుత్వం బిసీలకు బిసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేసి బిసీలకు ఇతర సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బిసీ కార్పొరేషన్ ద్వారా బిసీలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని ప్రకటించి వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించి, రుణం కోసం దరఖాస్తు చేసుకున్న బిసీల దరఖాస్తులు వడపోసి ఇంటర్వ్యూలు నిర్వహించి, బ్యాంకర్లతో కలిసి లబ్దిదారుల జాబితాను సిద్ధం చేసి, జిల్లా స్థాయి బహిరంగ వేదికలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు లబ్దిదారులకు మెగా చెక్కును సైతం అందజేసి, ఆపై బ్యాంకులో రుణం మంజూరు సమయానికి బ్రేక్ వేసి కూటమి ప్రభుత్వం బిసీలను మరింత నమ్మకద్రోహానికి పాల్పడింది. బిసీ సబ్సిడీ రుణాల కోసం ఎంపికైన లబ్దిదారులు ఇటు అధికారులు, బ్యాంకుల చుట్టూ ఏడు నెలలుగా ప్రదిక్షిణలు చేస్తున్నప్పటికీ వారికి ఇటు అధికారులు, అటు బ్యాంకర్లు ఎలాంటి సమాధానం చెప్పక పోవడంతో లబ్దిదారులు మరింత కృంగి కృశించిపోతున్నారు. సాధారణంగా సబ్సిడీ రుణాల మంజూరుకు సంబంధించి అధికారులు, బ్యాంకర్లు కలిసి లబ్దిదారులను ఎంపిక చేస్తారు. వారికి బ్యాంకులు సబ్సిడీ రుణం మంజూరు చేస్తాయి. ఆపై ప్రభుత్వం బ్యాంకులకు సబ్సిడీ మొత్తంను జమ చేస్తోంది. మరోవైపు లబ్దిదారులు బ్యాంకు నుండి తాను పొందిన రుణంకు సంబంధించి నెలవారీ కంతులు కట్టడం అనవాయితీ. అయితే ఈ సారి బ్యాంకులు బిసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల గ్రౌండింగ్‌కు మోకాలడ్డుతున్నాయి. ప్రభుత్వం తన మార్గదర్శకాల్లో బిసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల మంజూరుకు సంబంధించి బ్యాంకులకు అడ్వాన్స్ సబ్సిడీ జమ చేస్తామని, ఆపై లబ్దిదారుడికి సబ్సిడీ రుణంను బ్యాంకులు అందించాలని పేర్కొంది. ఈ మేరకు బ్యాంకర్లు ప్రభుత్వం నుండి అడ్వాన్స్‌డ్ సబ్సిడీ బ్యాంకులకు జమ అయితే ఆపై రుణం గ్రౌండింగ్‌ను పరిశీలిస్తామని పేర్కొంటుండటంతో జిల్లాలోని బ్యాంకులు ఇప్పటి వరకు ఒక్క బిసీ సబ్సిడీ రుణ యూనిట్‌ను గ్రౌండింగ్ చేయని పరిస్థితి ఎదుర్కొంటోంది. ఈ ఏడాది మార్చి నెలలో బిసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ మేరకు మార్చి నెలలోనే నగరం, పట్టణ ప్రాంతాల్లో అయితే మున్సిపల్ కార్యాలయాలు, మండలాల పరిధిలో ఎంపిడిఓ కార్యాలయాల్లో అధికారులు, బ్యాంకర్లు కలిసి దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేసింది. ఆపై జిల్లా కేంద్రం చిత్తూరులో ఏప్రిల్ 11వ తేదీ జరిగిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకుని జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు 535 మంది లబ్దిదారులందరికీ కలిపి రూ.11.58 కోట్ల మెగా చెక్కును పంపిణీ చేశారు. బిసీ సబ్సిడీ రుణాలకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మెగా చెక్కును అందజేయడంతో లబ్దిదారులు అప్పుడే సబ్సిడీ రుణం మంజూరు అయ్యిందని సంబరపడ్డారు. లబ్దిదారులకు మెగా చెక్కులు పంపిణీ చేయడంతో ఇక వారం రోజుల్లో బ్యాంకులు బిసీ సబ్సిడీ రుణాలను మంజూరు ప్రక్రియకు శ్రీకారం చుడుతుందని ఆశలు పెట్టుకున్నారు. బ్యాంకుల నుండి నెలల తరబడి బిసీ సబ్సిడీ రుణం మంజూరుకు సంబంధించి పిలుపు రాకపోవడంతో లబ్దిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదిక్షిణలు చేయడం ప్రారంభించారు. బ్యాంకులు ప్రభుత్వం నుండి సబ్సిడీ రుణాలకు సంబం ధించి తమకు ఎలాంటి సమాచారం లేదని, ప్రభుత్వం నుండి ఏదైనా సమాచారం వస్తే అప్పుడు చూస్తామని చెప్పి పంపుతున్నారు. ఈ మేరకు లబ్దిదా రులు ఎంపిడిఓ కార్యాలయాల చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్న ప్పటికీ తమకు ఈ వ్యవహారంలో సంబంధం లేదని బిసీ కార్పొరేషన్ అధికారులను వెళ్ళి కలవాలని సమస్యను వారిపై నెట్టివేస్తున్నారు. అయితే ఈ విషయంపై బిసీ కార్పొరేషన్ అధికారులు స్పందించ డం లేదు. ప్రభుత్వం ఈ విషయంను పరిశీ లించి ఇప్పటికైనా బిసీ సబ్సిడీ రుణాల మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరుతున్నారు.



## శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లాలి

### పోప్ లియో క్రిస్మస్ సందేశం

**డెస్‌మొనిస్, డిసెంబరు 25:** ప్రపంచ ప్రజలంతా శాంతిసౌఖ్యాలతోసుభిక్షంగా కొనసాగాలని ప్రముఖ క్రైస్తవ మతపెద్ద పోప్ లియో ఆకాంక్షించారు. క్రిస్మస్ అంటేనే ఒక నమ్మకం, ధాతృత్వం, భవిష్యత్తు ఆశలకు వేదిక అని క్రీస్తుజన్మించిన రోజును ప్రపంచ ప్రజలంతా అత్యంత భక్తిప్రపత్తులతో కొనసాగుతారని ఆయన వ్యాఖ్యలు చేసారు. అంతర్జాతీయప్రస్తుత వ్యవహారాలు, దోరణుల జోలికి వెళ్లకుండా క్రైస్తవ మతగురువు కేవలంక్రిస్మస్ ప్రాశస్త్యాన్ని వివరించేందుకు మాత్రమే తన సందేశంలోప్రాధాన్యతనిచ్చారు. క్రిస్మస్ సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వర్షం వస్తుండటంతో సెయింట్ బాసిలికానుంచి ఇచ్చే సందేశానికి కొద్దిమంది మాత్రమే హాజరయ్యారు. దేశప్రజలకు ఆయన డిజిటల్‌ప్రత్యక్షప్రసారాలద్వారా సందేశం ఇచ్చారు. అత్యు న్నతస్థాయి చర్చిల ప్రముఖులు, దౌత్య వేత్తలు సుమారు ఆరువేలమందికిపైగా మతపరమైన నమ్మ కస్తులు ఈకార్య క్రమంలో పాల్గొ న్నారు. ఏసుక్రీస్తు జన్మదినం అయిన డిసెంబరు 25ను ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఆధ్యాత్మిక పండుగగా జరుపు కోవడంతోపాటు ఏసుక్రీస్తు బోధనలను స్మరించుకునేందుకు వేదిక అవుతుందని పోప్ అభిప్రాయపడ్డారు.




## సురక్షిత ప్రయాణానికి ఆంధ్రాటాక్సీ యాప్

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 25 ప్రభాతవార్త: సురక్షిత ప్రయాణానికి ఆంధ్రాటాక్సి యాప్ ఉపకరిస్తుందని జిల్లాకలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా భరోసా ఇచ్చారు. విజయవాడ కలెక్టరెట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం ఉదయం ఆంధ్రాటాక్సీ యాప్‌ను టాక్సీ, ఆటో డ్రైవర్‌లు, రవాణా, టూరిజం అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వేదికగా ఏర్పాటు చేసిన ఈఆంధ్రాటాక్సి యాప్ ద్వారా పర్యాటకులకు అందుబాటు ధరల్లో సుఖవంతమైన, సురక్షిత ప్రయాణం అందుబాటులో ఉంటుందన్నారు. ఈయాప్‌లో టూరిజం ప్యాకేజ్‌లు వివరాలు, రవాణాసేవలు, సమీపపోలీస్‌స్టేషన్‌కు అనుసంధానమైన ఎస్‌ఓఎస్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈయాప్‌తోపాటు, క్యూఆర్‌కోడ్, వాట్సప్, వెబ్‌సైట్ ద్వారా టాక్సీలు, ఆటోలను బుక్‌చేసుకోవచ్చని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఏ.శిల్ప, ఇన్‌చార్జ్ ఆర్టీఓ కె.వెంకటేశ్వరావు, విజయవాడ టాక్సీ ఓనర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యం.సాయిప్రసాద్, కోర్‌కమిటీ సభ్యులు వి.బాబూరావు, యం.ఆదిబాబు, పలవురు టాక్సీ, ఆటోడ్రైవర్‌లు పాల్గొన్నారు.



## జలాంతర్గాముల నుంచి ప్రయోగించే

# కె-క్షిపణి పరీక్షలు సక్సెస్

న్యూఢిల్లీ, డిసెంబరు 25: జలాంతర్గామి నుంచి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షలు చేసింది. అణ్వాయుధాలను మోసుకెళ్లగల కె-4 క్షిపణిని ప్రయోగించారు. ఈ క్షిపణిని అరిహాంత్‌శ్రేణి జలాం తర్గామినుంచి ప్రయోగించారు. గోప్యతకోసం ముందస్తుప్రకటనలు కూడా చేయకుండా నోటమ్ కూడా రద్దుచేసారు. ఈ ప్రాంతంలో చైనా నిఘా నౌకలు ఉన్నందున గోప్యతకు ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు. ఈ పరీక్ష భారత సముద్ర ఆధారిత అణుత్రయాన్ని మరింత బలోపేతంచేస్తుంది. దాడుల సామర్థ్యం కూడా మరింతగా నిర్ధారణచేస్తుంది. ఈ క్షిపణి శత్రువు మొదటి దాడి తర్వాత ప్రతీకార చర్యకు కూడా పనిచేస్తుందని డిఆర్‌డిఓ ప్రకటించింది. ఈ కె-4 క్షిపణి అత్యంత ముఖ్యమైన లక్షణం స్వదేశీ కె సిరీస్ క్షిపణి కావడం. అరిహాంత్ శ్రేణి అణు జలాంతర్గాములకోసం ఈ క్షిపణిని రూపొందించారు. సుమారు 3500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను కూడా ఛేదిస్తుంది. పొడవు సుమారు 12 మీటర్లు, దాని వ్యాసం 1.3 మీటర్లు. ఈ క్షిపణి బరువు 17-20 టన్నులవరకూ ఉంటుంది. రెండు టన్నులవరకూ పేలోడ్ సామర్థ్యంతో ఉంటుంది. నీటి అడుగున ప్రయోగించగలిగే సామర్థ్యం 3డి టెక్నాలజీ, బాలిస్టిక్‌క్షిసణి రక్షణ వ్యవస్థలనుంచి తప్పించుకునే సామర్థ్యంతో ఈకె4 క్షిపణి ఉంటుందని అధికారులు తెలిపారు.

# హసీనా పార్టీ అవామీ లీగ్‌పై నిషేధం

### మరో హిందూ యువకిడిపై దాడి.. మృతి

### హసీనా స్థానం నుంచి హిందూ నేత పోటీ

ఢాకా, డిసెంబరు 25: నెల రోజుల్లో ఎన్నికలు జరగనున్న వేళ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్‌ప్రభుత్వంపై నిషేధం ప్రకటించింది. ప్రజాగ్రహానికి తలొగ్గి దేశం విడిచి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ పై నిషేధం నిర్ణయంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం అవామీ లీగ్‌పార్టీ కోల్పోయింది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత స్వదేశానికి తిరిగొచ్చిన వేళ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ ఎట్టకేలకు స్వదేశంలో అడుగుపెట్టారు. దాదాపు 17 ఏండ్ల తర్వాత ఇవాళ ఢాకా చేరుకున్నారు. రెహమాన్, అతని కుటుంబ సభ్యులకు ఢాకా విమానాశ్రయంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మద్దతుదారులు ఘనంగా స్వాగతం పలికారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రధాని రేసులో తారిక్ ముందు వరుసలో ఉన్నారు.

#### మరో హిందూ యువకుడిపై దాడి, మృతి

అల్లర్లతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్‌లో మరో హిందూ యువకుడిని కొట్టి చంపారు. దోపిడీలకు పాల్పడుతున్నట్లు దేశ పోలీసులు ఆరోపించారు. దేశంలోని రాజ్‌బరి జిల్లాలో పంగ్షా గ్రామస్తుడు 29 ఏళ్ల అమృత్ మండల్ అలియాస్‌సామ్రాట్‌క్రిమినల్ ముఠా నడుపుతున్నాడని, దోపిడీలకు పాల్పడుతున్నట్లు బంగ్లా పోలీసులు ఆరోపించారు. ముందురోజు రాత్రి 11 గంటలకు షాహిదుల్ ఇస్లాం ఇంటికి వెళ్లాని, కుటుంబం దొంగలని అరవడంతో స్థానికులు సామ్రాట్‌పై దాడిచేసారని, తీవ్రంగా గాయపడిన సామ్రాట్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు ప్రకటించారు. భారత్‌లో అజ్ఞాతంలో ఉన్న సామ్రాట్ ఇటీవలే గ్రామానికి వచ్చాడని పోలీసులు చెపుతున్నారు. దీనితో అల్లరిమూకల దాడుల్లో మృతిచెందిన వారి సంఖ్య మూడుకు పెరిగింది. మెమెన్‌సింగ్‌లోని భలూకాలో 27 ఏళ్ల హిందూ వస్త్రకార్మికుడు దీపు చంద్రదాస్‌ను కొట్టి చంపిన సంగతి తెలిసిందే.

#### హసీనా స్థానంలో హిందూ నేత పోటీ

ఇదిలా ఉంటే ఎన్నికలు జరగనున్న క్రమంలో మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రాతినిధ్యం వహించిన గోపాల్‌గంజ్-3 స్థానంనుంచి ఒక హిందూ నాయకుడు పోటీకి దిగుతున్నారు. న్యాయవాది అయిన గోవింద చంద్ర ప్రమాణిక్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. అక్కడమ ఐనార్టీలపై దాడులు జరుగుతున్న వేళ కీలక స్థానం నుంచి హిందూ వ్యక్తి



పోటీలోకి రావడం విశేషం. బంగ్లాదేశ్ జాతీయ హిందూ మెహజోతే కీలక సభ్యుడయిన ప్రామాణిక్ తాను సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తానని ప్రకటించారు. దేశంలో ప్రస్తుతం హిందూ జనాభా 10శాతం ఉందని, మతమార్పిడిలు, విదేశాలకు వలసలు పోతుండటంతో తగ్గిందని ప్రామాణిక్ చెపుతున్నారు. మైనార్టీలే లక్ష్యంగా జరుగుతున్న దాడులను ప్రతిఘటించి సుస్థిర శాంతిస్థాపన నెలకొల్పే లక్ష్యంతోనే తాను ఎన్నికల బరిలోకి వస్తున్నట్లు ప్రమానిక్‌తెలిపారు.

26-12pg10exB 12 ONG_26-12pg10exB.qxd 25/Dec/25 10:34 PM Page 1



## ఐజిపిఎల్ టూర్..
# మిల్కా సింగ్‌కు టైటిల్



**న్యూఢిల్లీ:** భారత గోల్ఫ్ లెజెండ్ జీవ్ మిల్కా సింగ్ ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ ప్రారంభ సీజన్‌ను కలల ముగింపుగా టైటిల్‌ను అందించాడు. గురువారం జరిగిన ఈ టోర్నీలో జీవ్ యువ, అనుభవజ్ఞులైన స్టార్‌లను ఓడించి సీజన్ యొక్క చివరి ఈవెంట్ అయిన ఐజీపీఎల్ ఇన్విటేషనల్ శ్రీలంకను గెలుచుకున్నాడు. 2012 నుండి ఒక్క ప్రో ఈవెంట్ కూడా గెలవని జీవ్, ప్రారంభ సీజన్ చివరి ఈవెంట్‌లో తన యువ ప్రత్యర్థులకు రాయల్ కొలంబో గోల్ఫ్ కోర్స్ గ్రీన్స్ గురించి సరైన పాఠం నేర్పించాడు. రెండవ రోజు జీవ్ అద్భుతమైన ఆటకు 5-10 అడుగుల లోపలికి తన అప్రోచ్‌లను కొట్టే అవకాశం లభించింది. ఒక దశలో, అతను వరుసగా ఐదు బర్డీలు, ఆరవ, 14వ మధ్య తొమ్మిది హోల్స్ వ్యవధిలో ఏడు బర్డీలు చేశాడు. ఆర్యన్ రూప ఆనంద్ కంటే రెండు షాట్లు వెనుకబడిన జీవ్, ముగింపు 6అండర్ 65తో మొత్తం 15అండర్‌కు తిప్పికొట్టాడు. అతను ఆర్యన్‌ను ఒక షాట్‌తో ఓడించాడు. ప్లేఆఫ్‌కు అర్హత సాధించడానికి పార్-4 18వ స్థానంలో ఈగిల్ అవసరమైన ఆర్యన్ (68), కేవలం ఒక బర్డీని మాత్రమే చేయగలిగాడు మరియు 14అండర్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. జీవ్ చివరిసారిగా 2012 స్కాటిష్ ఓపెన్‌లో ప్రో విజయం సాధించాడు.

# నేడు శ్రీలంకతో మహిళల టి20
## ఐదు మ్యాచ్‌ల సిరీస్ కైవసం దిశగా టీమిండియా



**న్యూఢిల్లీ:** మహిళల టీ20లో భాగంగా శ్రీలంకపై సిరీస్ విజయం సాధించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఈ నెల 26న తిరువనంతపురం వేదికగా మూడో టీ20 మ్యాచ్ జరగనున్న దృష్ట్యా ఇప్పటికే టీమిండియా ప్లేయర్లు అక్కడకు చేరుకున్నారు. విశాఖపట్నంలో జరిగిన మొదటి, రెండవ టీ20 లలో భారత్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అద్భుతంగా ఉంది. వరుసగా ఎనిమిది వికెట్ల మరియు ఏడు వికెట్ల తేడాతో సమగ్ర విజయాలను నమోదు చేయడంతో శ్రీలంకపై ఆధిపత్యాన్ని సంపాదించింది. రెండు మ్యాచ్‌లలో వేర్వేరు ఆటగాళ్ల రాణించడంతో భారత్ అద్భుతమైన బ్యాటింగ్ లైనప్‌ను కలిగి ఉంది. కొత్తగా నియమితులైన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ తొలి టీ20లో రాణించగా, ఓపెనర్ షఫాలి వర్మ రెండో టీ20లో ఆ పనిని పూర్తి చేసింది. బౌలింగ్ విభాగం కూడా అంతే పదునుగా ఉంది. స్పిన్నర్లు శ్రీలంకను రెండు మ్యాచ్‌ల్లో 6 వికెట్లకు 121 మరియు 9 వికెట్లకు 128 పరుగులకే పరిమితం చేయడం ద్వారా షాట్‌లు ఇచ్చారు. యువ ఆటగాళ్ల ఎన్ శ్రీ చరణి, వైష్ణవి శర్మ, క్రాంతి గౌడ్ నియంత్రణతో బౌలింగ్ చేస్తూ, పనిభారాన్ని సమర్థవంతంగా పంచుకున్నారు. అనుభవజ్ఞురాలైన ఆల్ రౌండర్ దీప్తి శర్మ స్వల్ప జ్వరంతో రెండో టీ20కి దూరమవగా, స్నేహ్ రాణా నాలుగు ఓవర్లలో 11 పరుగులకు 1 వికెట్ మాత్రమే ఇచ్చి పొదుపుగా బౌలింగ్ చేయడంతో భారత బౌలింగ్ లోతు బయటపడింది. తొలి మ్యాచ్‌లో భారత్ ఐదు క్యాచ్‌లు కోల్పోయినా, రెండో మ్యాచ్‌లో మూడు రనౌట్‌లతో గణనీయమైన మెరుగుదలను చూపించింది. మరోవైపు వరుసగా భారీ పరాజయాలతో సతమతమవుతున్న శ్రీలంక వేదిక మార్పుతో తమ అదృష్టంలో మార్పు వస్తుందని ఆశిస్తోంది. బ్యాటింగ్ వైఫల్యాలు శ్రీలంకను ప్రత్యేకంగా నిరాశపరుస్తాయి. రెండు మ్యాచ్‌ల్లోనూ ముందుగా బ్యాటింగ్ చేయమని అడిగినా, శ్రీలంక స్కోరును నమోదు చేయడంలో విఫలమైంది. ప్రారంభంలో కొంత ఆశాజనకంగా కనిపించినా ఇన్నింగ్స్ చివరి భాగంలో వికెట్లు పడిపోవడంతో వేగం కోల్పోయింది.

# టీమిండియాకు చేదు జ్ఞాపకాలు



రోహిత్, కోహ్లీ గుడ్ బై

పాక్ చేతిలో ఘోర ఓటమి

ఐపిఎల్ విజయోత్సవంలో విషాదం

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది భారత క్రికెట్‌కు బాగా కలిసొచ్చింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయంతో మొదలైన భారత క్రికెట్ విజయాల జోరు సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ వరకు కొనసాగింది. భారత మహిళా క్రికెటర్లు కూడా ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ తొలి వన్డే ప్రపంచకప్‌ను ముద్దాడారు. ఈ మరుపురాని విజయాల మధ్య నో బాల్స్ వంటి చేదు జ్ఞాపకాలు కూడా ఉన్నాయి. వీటిలో టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అనూహ్యంగా టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో అభిమానులు షాక్‌కు గురయ్యారు. సరిగ్గా ఇంగ్లండ్ పర్యటనకు ముందే వారం రోజుల వ్యవధిలోనే ఈ ఇద్దరు దిగ్గజాలు సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పారు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తీసుకున్నా తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ ఫార్మాట్‌లో కోహ్లీ కొనసాగుతాడని అంతా అనుకున్నారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ రోహిత్ శర్మను అనుసరిస్తూనే కోహ్లీ రెడ్ బాల్ క్రికెట్‌కు అల్విదా ప్రకటించాడు. ఇక వైట్‌బాల్ ఫార్మాట్‌లో దుమ్మురేపుతున్న టీమిండియా టెస్ట్ క్రికెట్‌లో మాత్రం తడబడుతుంది, గతేడాది న్యూజిలాండ్ చేతిలో సొంతగడ్డపై 3 టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన భారత్, ఈ ఏడాది ఆ పేలవ ప్రదర్శనను పునరావృతం చేసింది. సొంతగడ్డపై సౌతాఫ్రికా చేతిలో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో వైట్‌వాష్ అయ్యింది. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 30 పరుగులతో ఓడిన భారత్ గౌహతి వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో 408 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ పరాజయం భారత డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలపై ప్రభావం చూపనుంది. అలాగే అండర్ 19 ఆసియా కప్ ఫైనల్లో భారత్‌కు ఘోర పరాజయం ఎదురైంది. ఈ నెల 21 పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో భారత్ 191 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత అండర్ 19 జట్టు ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరింది.

కానీ తుదిపోరులో చేతులెత్తేసింది. కాగా 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజేతగా నిలిచింది.దాంతో ఈ విజయాన్ని అభిమానులు ఘనంగా సెలెబ్రేట్ చేసుకున్నారు. కానీఆర్‌సీబీ ఫ్రాంచైజీ నిర్వహించిన విజయోత్స వేడుక విషాదంగా ముగిసింది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది అభిమానులు మృతి చెందారు. భారత క్రికెట్ చరిత్రలోనే ఈ ఘటన విషాదంగా ముగిసింది.



## ఫుట్‌బాల్ ఛాంపియన్స్ లీగ్‌లో ..
# ఓటమితో ముగిసిన గోవా

**న్యూఢిల్లీ:** ఇస్టిక్లో చేతిలో ఓటమితో నీది గోవా ఫుట్‌బాల్ క్లబ్ ఛాంపియన్స్ లీగ్ ప్రచారాన్ని ముగించింది. తజికిస్తాన్‌కు చెందిన ఎఫ్‌సి ఇస్టిక్‌లోల్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుసగా ఆరో ఓటమితో ఛాంపియన్స్ లీగ్ 2లో 16వ రౌండ్‌కు ఇప్పటికే పోటీలో లేనప్పటికీ, గోవా ఎఫ్‌సి తమ ప్రచారాన్ని ముగించింది. ఫుట్‌బాల్‌లో ఎఫ్‌సి గోవా 2025-26 ఎఎఫ్‌సి ఛాంపియన్స్ లీగ్ టూలో తన ప్రచారాన్ని గ్రూప్ డి మ్యాచ్‌లో 2-1 తేడాతో ఇస్టిక్‌లోల్‌తో జరిగిన టోర్నమెంట్‌లో ఘోర పరాజయం చెందింది. ఆట తొలి అర్ధభాగంలో డెజాన్ డ్రాజిక్ గోల్ చేయడంతో నీది గోవా తమ చివరి లీగ్ ఆటకు మంచి ఆరంభాన్ని ఇచ్చింది, కానీ 53వ నిమిషంలో పాల్ కొమోలాఫ్ ఈక్వలైజర్‌తో 2వ అర్ధభాగంలో ఇస్టిక్‌లోల్ గోల్ చేశాడు, ఆ తర్వాత అమిర్‌బెక్ జురాబోవ్ పెనాల్టీ ద్వారా మరో గోల్ చేశాడు. సోడిక్‌జోన్ కుర్బోనోవ్‌కు రెడ్ కార్డ్ ఇచ్చినప్పటికీ రెండవ భాగంలో నాటకీయ మలుపు తిరిగి, ఒక గోల్ ఆధిక్యంతో మ్యాచ్‌ను గెలుచుకోగలిగారు. ఫలితంగా లీగ్‌లో తొలిసారిగా ఆడిన ఎఫ్‌సి గోవా ఆరు మ్యాచ్‌లలో సున్నా పాయింట్లతో గ్రూప్‌లో అట్టడుగున నిలిచింది. ఇంకా పాయింట్ నమోదు చేయని హోమ్ జట్టు ఎనిమిదో నిమిషంలో ఆధిక్యంలోకి వెళ్లింది. డెజాన్ డ్రాజిక్ బాక్స్ లోపల స్థలం కనుగొని, కుడి ఎగువ మూలలో కర్లింగ్ ప్రయత్నంతో అద్భుతంగా ముగించాడు. తజికిస్తాన్ జట్టు తరువాత ఆధిక్యంలోకి వెళ్లి మ్యాచ్‌ను అనుకూలంగా ముగించింది.

## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో..
# భారత్ ప్లేయర్ల అద్భుత విజయాలు

**న్యూఢిల్లీ:** సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో అనుభవజ్ఞులైన శ్రుతి ముందాడ, పరుల్ చౌదరి మరియు రైజింగ్ స్టార్ తన్వి పాత్రి ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థులను ఓడించి మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. శ్రుతి 21-14, 21-9 తేడాతో ఏడో సీడ్ జియా రావత్‌ను ఓడించగా, పారుల్ 18-21, 21-18, 21-12 తేడాతో 9వ సీడ్‌ను ఓడించి తదుపరి రౌండ్‌కు చేరుకుంది. తన్వి పాత్రి కూడా ఎనిమిదో సీడ్ ఇషారాణి బారువా ప్రచా రాన్ని 22-20, 21-19 తేడాతో ముగించింది. టాప్ సీడ్ ఉన్నతి హుడా, రెం డవ సీడ్ అనుపమ ఉపాధ్యాయ, మూడవ సీడ్ అన్మోల్ ఖర్బ్ మరియు ప్రపంచ జూనియర్ రజత పతక విజేత తన్వి శర్మ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకున్నారు. మహిళల టాప్ సీడ్ ఉన్నతి హుడా, ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో రజత పతక విజేతలు తన్వి శర్మ, అనుభవజ్ఞురాలు ఆకర్షి కశ్యప్, జూనియర్ రౌనక్ చౌహాన్ అద్భుతమైన విజయాలు నమోదు చేశారు. తొలి రౌండ్‌లో బై పొందిన ఉన్నతి, వైల్డ్‌కార్డ్ ఎంట్రెంట్ ఆకాంక్ష



మట్టేను 21-8, 21-18 తేడాతో ఓడించగా, తన్వి తన ప్రచారాన్ని ఆసియా అండర్ 15 బాలికల సింగిల్స్ స్వర్ణ పతక విజేత షైనా మణిముత్తుపై 21-10, 21-14 తేడాతో ఓడించింది. ఆసియా అండర్ 17 ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత లక్ష్య రాజేష్‌ను 21-7, 21-9 తేడాతో ఓడించిన సీనియర్ కాశ్యప్ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకున్నాడు. ఇక అష్మిత చలిహా 21-7, 21-11 తేడాతో కావ్య మార్వానియాపై విజయం సాధించింది. అలాగే 16వ సీడ్ పూర్వా బార్వే రౌండ్ ఆఫ్ 64లో ఎం మేఘనా రెడ్డి చేతిలో 21-19, 17-21, 18-21 తేడాతో ఓడిపోయింది.

# రూ.80వేల కోట్ల డీల్స్ పూర్తిచేసిన 'అదానీ'




**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** అమెరికా షార్ట్‌సెల్లింగ్ కంపెనీ నివేదికలతో భారీస్థాయిలో ఒడిదొడుకులు చవిచూసినప్పటికీ అదాని గ్రూప్ మొత్తం రూ.80వేల కోట్ల విలువైన కొనుగోళ్లు చేసింది. మొత్తం 33 సంస్థల్లో వాటాలు తీసుకోవడం లేదా మొత్తం స్వాధీనంచేసుకోవడం వంటివి నిర్వహించడం కంపెనీ విశ్వసనీయతకు నిదర్శనమని అదాని చెపుతోంది. కంపెనీ కీలక రంగాలపై దృష్టిసారించింది. పోర్టులపరంగా రూ28,145 కోట్లవిలువైన కొనుగోళ్లు జరిపింది. అలాగే సిమెంట్ రంగంలో రూ.24,710 కోట్లు, విద్యుత్‌రంగంలో రూ.12,251 కోట్లు కొనుగోళ్లు లేదా విలీనాలు, సేకరణలు వంటివిచేసింది. కొత్త వాణిజ్య సంస్థల్లోనూ రూ.3927 కోట్ల విలువైన కొనుగోళ్లుజరిపింది. ఇక విద్యుత్‌పరంగా ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ పరంగా రూ.2544 కోట్లు మేర డీల్స్ పూర్తిచేసినట్లు వెల్లడించింది. జేపీ గ్రూప్ దివాలా ప్రక్రియలో కొనుగోలుచేసిన సంస్థగా ఈ రూ.13,500 కోట్లను వీటిలోచూపలేదు. ఈ లావాదేవీ ఇంకా పూర్తి కావాల్సి ఉన్నందున ఈ రూ.80వేల కోట్లలో కలపలేదు. ఈకొనుగోళ్లతో అదానిగ్రూప్ ఇన్వెస్టర్లలో మరింత నమ్మకాన్ని పెంచుకోగలిగింది. అమెరికా కేంద్రంగా ఉన్న షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చి చేసిన ఆరోపణలతో కంపెనీలో అవకతవకలు భారీగా కొనసాగాయని, స్టాక్ విలువల్లో అవకతవకలకు పాల్పడినదని, 2023లో ఆరోపణలు చేసింది. దీనితో ఆదాని షేర్లు ఒక్కసారిగా కుదుపునకు లోనయ్యాయి. ఆ తర్వాతనుంచి కూడా అదాని వ్యూహాత్మకంగా వ్యవహరించి తన గ్రూప్‌సంస్థలపై ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచే కార్యాచరణను పెంచింది. ఇందులో భాగంగానే మెర్జర్స్, అక్విజిషన్స్‌పై దృష్టిపెట్టింది.

# మార్కెట్లకు క్రిస్మస్ హాలిడే
## కొత్త యేడాది సెలవులు ప్రకటించిన ఎక్స్ఛేంజిలు




**ముంబయి, డిసెంబరు 25:** క్రిస్మస్‌సందర్భంగా దేశీయ బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలకే కాకుండా పలు అంతర్జాతీయ మార్కెట్లు కూడా గురువారం మూతపడ్డాయి. అలాగే అనేక సంస్థాగత ఇన్వెస్టర్ల సంస్థలు కూడా తమ వార్షిక ముగింపుకోసం లెక్కలు సరిచూసుకుంటున్నాయి. ఎఫ్ఐఐలుకూడా సంవత్సరాంతపు సెలవులను పంచుకుంటున్నాయి. దేశీయంగా బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి, నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజిలు క్రిస్మస్ సందర్భంగా మూతపడ్డాయి. అయితే జపాన్ నిక్కీ, చైనా షాంఘై కాంపోజిట్‌లు మాత్రం గురువారం ట్రేడింగ్ నిర్వహించాయి. నిక్కీ సూచీ 0.19శాతం పెరిగింది. షాంఘై కాంపోజిట్ 0.095శాతం పెరిగిందని తేలింది. దక్షిణ కొరియా కోస్పి, ఆస్ట్రేలియా ఎఎస్‌ఎక్స్ 200, హాంకాంగ్ హ్యాంగ్‌సెంగ్‌లు ట్రేడింగ్ నిర్వహించలేదు. క్రిస్మస్ సెలవులు ప్రకటించాయి. ఇక డౌజోన్స్, నాస్‌డాక్, వాల్ స్ట్రీట్ ఇతర మార్కెట్లు, న్యూయార్క్ ఎస్టాక్ ఎక్స్ఛేంజిలు క్రిస్మస్ సందర్భంగా ముందురోజే మూతప డ్డాయి. ఇక వచ్చేయేడాది తొలి సెలవు రిపబ్లిక్‌డేకు ఉంటుంది. అంటే జనవరి 26వ తేదీ సెలవుతో ప్రారంభం అవుతుంది. జనవరి ఒకటో తేదీ మాత్రం మార్కెట్లు యధావిధిగా పనిచేస్తాయి. మార్చి3వ తేదీ హోలి, అదేనెల 26వ తేదీ శ్రీరామనవమి, మార్చి 31వ తేదీ శ్రీమహావీర్ జయంతి, ఏప్రిల్3న గుడ్‌ఫ్రైడే, అదేనెల 14న డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి, మే ఒకటో తేదీ మేడే, మహారాష్ట్రడే, మే 28వ తేదీ బక్రీద్, జూన్ 26వ తేదీ మొహర్రం, సెప్టెంబరు 4వ తేదీ గణేశ్ చతుర్థి, అక్టోబరు 2న గాంధీ జయంతి, నవంబరు 10వ తేదీ దీవాలి బలిప్రతిపాద, నవంబరు 24 ప్రకాష్ గురుపూ రబ్, డిసెంబరు 25న క్రిస్మస్‌ల సందర్భంగా వచ్చే ఏడాది సెలవులుంటాయి.




# నవీముంబయి ఎయిర్‌పోర్టునుంచి ఎయిరిండియా సర్వీసులు

**నవీముంబయి, డిసెంబరు 25:** నవీ ముంబైలో కొత్తగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయం క్రిస్మస్ పర్వదినం రోజున ప్రారంభమైంది. ఈ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలు ప్రారంభించిన తొలి సంస్థల్లో ఒకటిగా నిలిచిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బెంగళూరు, ఢిల్లీ నగరాలకు నేరుగా విమాన సర్వీసులను మొదలుపెట్టింది. నవీ ముంబై విమానాశ్రయం నుంచి ఎగిరిన తొలి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం బెంగళూరుకు చేరుకుంది. ఢిల్లీకి వెళ్లే విమానం మధ్యాహ్నం 2:05 గంటలకు నవీ ముంబై నుంచి బయలుదేరి, సాయంత్రం 4:20 గంటలకు దేశ రాజధానికి చేరుకుంటుందని సంస్థ ఒక తెలిపింది. ఈ సందర్భంగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలోక్ సింగ్ మాట్లాడుతూ నవీ ముంబై నుంచి విమానసేవలు ప్రారంభించడం ఒకమైలురాయి. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌కు కనెక్టివిటీని పెంచడంలో మేం భాగస్వాములం కావడం సంతోషంగా ఉంది. భవిష్యత్తులో తమ కార్యకలాపా లను మరింత విస్తరిస్తామని ఆయనతెలిపారు. తొలి నెలలో ఈ విమానాశ్రయం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు (12 గంటలు) మాత్రమే పనిచేస్తుంది. ఈ సమయంలో రోజుకు 23 విమానాలు రాకపోకలు సాగిస్తాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, 2026 ఫిబ్రవరి నుంచి విమానాశ్రయాన్ని 24 గంటల పాటు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నారు. అదానీ ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు చెందిన ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (74 శాతం వాటా), మహారాష్ట్ర ప్రభుత్వ సిడ్కో (26 శాతం వాటా) పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు.

# రెండేళ్లలో ఐపిఒలతో రూ.3.8 లక్షలకోట్లు సమీకరణ
## చరిత్రాత్మక గరిష్టాలను తాకిన ఐపిఒ ఇష్యూలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** భారత ఐపిఒ మార్కెట్ చరిత్రాత్మక గరిష్టాలను నమోదుచేసింది. గడచిన రెండేళ్లలో రికార్డుస్థాయిలో అంటే 701 ఐపిఒలతో 3.8 లక్షలకోట్లు సమీకరణలు జరిగాయి. ఇన్వెస్టర్లలో భారత్ ఆర్థికవృద్ధిపై విశ్వాసం పెరగడం, ఎన్‌బిఎఫ్‌సిలు, క్యాపిటల్‌గూడ్స్, టెక్నాలజీ రంగాల్లో ఇన్వెస్టర్ల భాగస్వామ్యం భారీగా ఉండటంతో గణనీయంగా ఐపిఒలు వచ్చాయి. చిన్నస్థాయి కంపెనీలు మెయిన్‌బోర్డు కంపెనీలతో పాటు ఎస్ఎంఇ కంపెనీలుకూడా భారీగానే ఐపిఒలకు వచ్చాయి. 2024-25లో రూ.3.8 లక్షలకోట్లు నిధులు సమీకరించాయి. అంతకుముందు 2019 నుంచి 2023 వరకూ చూస్తే 3.2 లక్షలకోట్లు సమీకరిస్తే ఒక్క ఏడాదిలోనే 3.8 లక్షలకోట్లు సమీకరించింది. ఇప్పటికే 2025లో 365 ఐపిఒలు 1.95 లక్షల కోట్లు సమీకరించాయి. గత ఏడాది రూ.1.90 లక్షలకోట్లను అధిగమించాయి. ఇక మెయిన్‌బోర్డు ఆఫరింగ్స్‌మొత్తం నిధుల్లో 94శాతం వాటాతో ఉన్నాయి. భారీస్థాయిలో ఐపిఒలు జారీకి పటిష్టమైన డిమాండ్ కనిపించింది. 2024లో ఆటోమొబైల్, టెలికామ్‌లనుంచి ఎన్‌బిఎఫ్‌సిలు, క్యాపిటల్‌గూడ్స్, టెక్నాలజీ, హెల్త్‌కేర్, కన్స్యూమర్ డ్యూరబుల్స్‌రంగాలకు కూడా ఇన్వెస్టర్లు మారారు. ఇక చిన్నస్థాయి సంస్థలు 20 ఏళ్లలోపు స్థాపించిన సంస్థలు, స్మాల్‌క్యాప్ సంస్థలు కూడా ఎక్కువ నిధులు సమీకరించాయి. ఇక ఎస్ఎంఇ విభాగంలో లిస్టింగ్స్ ఈ




ఏడాది భారీగా పెరిగాయి. భారత్ ఈక్విటీలపై దేశీయంగాను, విదేశీ ఇన్వెస్టర్లలోను నమ్మకం పెరిగింది. మ్యూచువల్ ఫండ్స్, రిటైల్ రంగాల్లో భారీగా దేశీయ ఇన్వెస్టర్‌బేస్ పెరిగింది. అంతేకాకుండా స్థానిక యూనిట్ల లిస్టింగ్ వైపు భారీ బహుళజాతి సంస్థలు కూడా దృష్టిసారించాయి. ప్రైమరీ మార్కెట్లలో ట్రేడింగ్ పైనా, కంపెనీల ఆర్థికపరిపుష్టి పైనా, ప్రభుత్వ విధానాలుపైనా ఇన్వెస్టర్లలో నమ్మకం పెరుగుతున్నందువల్లనే భారీ మొత్తంలో నిధుల సమీకరణ సాధ్యం అయిందని ఫండ్స్‌సంస్థలు, రేటింగ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. 2025లో అయితే ఎన్‌బిఎఫ్‌సిలు అతిపెద్ద సంఖ్యలో ఐపిఒల్లో నిలిచాయి. అంతకుముందు ఏడాది అయితే ఆటోమొబైల్స్, టెలికామ్, రిటైల్, ఈకామర్స్ రంగాలే ఐపిఒల్లో గుత్తాదిపత్యంగా నిలిచాయి. ప్రైవేటు బ్యాంకింగ్, యుటిలిటీ సంస్థలు, టెలికాం వంటివి ఈ ఏడాది ఇప్పటివరకూ ఒక్క ఐపిఒకూడా రాలేదు.

# తారోఫార్మా యాంటీ ఫంగల్ షాంపూ యూనిట్లు రీకాల్

SUN PHARMA

TARO

**న్యూఢిల్లీ,డిసెంబరు 25:** సన్‌ఫార్మా అమెరికా సంస్థ తారో ఫార్మా ఇండస్ట్రీస్ యాంటి ఫంగల్ షాంపూ 17 వేల యూనిట్లను రీకాల్ చేసింది. ఉత్పత్తిలో సమస్యలు ఎదురుకావడంతో యుఎస్ ఎఫ్‌డిఎ వీటిపై ఆంక్షలు ప్రకటిం చడంతో కంపెనీ వాటిని రీకాల్‌చేసింది. సిక్లోపిరాక్స్ షాంపూను యాంటీ ఫంగల్ షాంపూగా వినియోగిస్తారు. ఈ షాంపూ వినియోగంతో చర్మంపై దురదలు, తలలో దురద, చర్మం మరింతగా పొడిబారిపోవడం వంటి సమస్యలు వచ్చాయన్న ఫిర్యాదులు అందాయి. దీనితో 17,664 యూనిట్లను కంపెనీ రీకాల్‌చేసింది. క్లాస్‌టూ రీకాల్ అంటే నిబంధనలకు అనుగుణంగా లేదని భావిస్తారు. తారో ఫార్మా సన్‌ఫార్మాకు అనుబంధంగా పనిచేస్తోంది. ఇజ్రాయెల్ కేంద్రంగా ఉన్న కంపెనీని సన్‌ఫార్మా 347.73 మిలియన్ డాలర్లకు గత ఏడాదే కొనుగోలుచేసింది. సన్‌ఫార్మాకు తారోలో 2010నుంచి మెజార్టీ వాటా ఉంది. డెర్మటాలజీపైనే ఎక్కువ దృష్టిపెట్టిన తారో ఈ యాంటీఫంగల్ షాంపూకు మంచి మార్కెట్ కూడా ఉంది. కౌంటర్‌లలో విక్రయించే డెర్మటాలజీ ఉత్పత్తులు అనేకం తారో తయారుచేస్తోంది. భారత్ ఫార్మా రంగంలోనే అతిపెద్ద కంపెనీగా సన్‌ఫార్మా ఉంది. కంపెనీ నికరలాభం వార్షికపద్ధతిలో 2.56శాతం వృద్ధి నమోదు చేసి 3118 కోట్లుగా ప్రకటించింది. అయితే అమెరికాలో ఫార్ములేషన్ విక్రయాలు మాత్రం 4.1శాతం క్షీణించి 496 మిలియన్ డాలర్లకు చేరాయి.

## ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు
# సిఐఐ 4సూత్రాలు!

**న్యూఢిల్లీ,డిసెంబరు 25:** భారత్‌స్థూల ఆర్థికవ్యవస్థ మరింత పటిష్టతకోసం భారత పారిశ్రామిక సంఘాల సమాఖ్య (సిఐఐ)నాలుగు కీలకసూచనలు చేసింది. రుణ సుస్థిరత తోపాటు ఆర్థికపారదర్శకత, రాబడులసమీకరణ, వ్యయసామర్థ్యం క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుందని, దీర్ఘకాలిక ఆర్థిక పరిపుష్టివైపు ప్రణాళికలు వేయాలని సూచించింది. జిడిపిపన్నుల నిష్పత్తిని మరింతగా పెంచుకోవాల్సి ఉంటుందని, ఆరోగ్యం, విద్యరంగాల్లో ప్రభుత్వ వ్యయం మరింత సమర్థవంతంగా ఉండాలని సూచించింది. 2031 నాటికి జిడిపిలో 50శాతానికి రుణభారం పెరిగే ప్రమాదం ఉంది. 2027నాటికి ఆర్థికలోటు, రుణభారంస్థాయి వంటివి కొంత ఆందోళనకరమేనని అయితే రాష్ట్రాల ఆర్థిక క్రమశిక్షణ, పట్టణ స్థానిక సంస్థలు కొంతమేర ఆర్థికంగా పటిష్టం కావాల్సిన అవసరంఉంటుందని సూచించింది. మధ్యంతర ఆర్థిక నిర్మాణ క్రమాన్ని పునరుద్ధరించాలని, మూడునుంచి ఐదేళ్లకాలానికి రాబడులు, వ్యయంపైనా, రుణాలపైనా ఈ మధ్యంతర ఆర్థిక పరిపుష్టిని పెంచుకో వాలనిసూచించింది. ప్రస్తుతం జిడిపితో పన్నుల నిష్పత్తి తక్కువగా ఉందని రానున్న కాలంలో ఇతర వర్ధమాన దేశాలతో పోల్చి పెంచుకోవాలిసన అవసరం ఉందని సిఐఐ వెల్లడించింది. అలాగే విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ప్రభుత్వ వ్యయసామర్థ్యం పెరగాలిస ఉంటుందని కేంద్ర ప్రాయోజిత పథకాలను సమీక్షించుకుంటూ డిజిటల్ పర్యవేక్షణ పెరగాలని కోరింది. రాష్ట్రాల్లో కూడా ఆర్థికపరంగా సంస్కరణలు అవసరమని, క్రమశిక్షణ మరింతగా ఉండాలని సిఐఐ అభిప్రాయపడింది. విభిన్న రేటింగ్ ఏజెన్సీల రేటింగ్స్ తీసుకుని వాటిని కేంద్ర సహాయం కోసం వీటిని లింక్‌చేయాలని తెలిపింది. అంతేకాకుండా అర్బన్ ఫైనాన్స్‌కోసం నేషనల్ డిజిటల్ అర్బన్ ప్లాట్‌ఫామ్, ఫిస్కల్ హెల్త్ సూచీలను పట్టణ స్థానిక సంస్థలకోసం ఏర్పాటుచేయాలని ప్రభుత్వ వ్యయం పటిష్టంచేసి ప్రైవేటు పెట్టుబడులను మరింతగా ప్రోత్సహించాలని సిఐఐ అభిప్రాయపడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps